అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వారి తామరమందునే వాడుడు
అమృతాంజన్ లిమిటెడ్ బొంబాయి మద్రాసు కలకత్తా

14.4.55

ఆంధ్రపత్రిక

300518

అన్ని నొప్పులకు అమృతాంజనము 60 సంవత్సరముల సేవచే పేరొందినది!
అమృతాంజన్ లిమిటెడ్ బొంబాయి మద్రాసు కలకత్తా

THE ANDHRA PATRIKA MADRAS సంపుటం 42. సంచిక 14 FOUNDER DESOLHARAKA K. NAGESWARA RAO గురువారం 14-4-1955 Reg. No. M. 1118 8 పేజీలు వెల 1 అణా

ప్రభుత్వ జరుగుబాటుస్థితిని బాగుచేయడానికి చర్యలు

ఆదాయం పెంచడానికి, ఖర్చులు తగ్గించడానికి మార్గాల అన్వేషణ

త్వరలో ప్రవీణుల సంఘం ఏర్పడే సూచన

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

కర్నూలు, ఏప్రిల్ 13: బడ్జెట్ లోటును సాధ్యమైనంతవరకు తగ్గించి, పొదుపు కార్యక్రమాన్ని ఆదాయాభివృద్ధికి ఉపాయాలను సూచించడానికిగాను ఒక ప్రవీణుల సంఘాన్ని నియమించే విషయమై ఆంధ్రప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నది.

ఆంధ్ర ప్రభుత్వ బడ్జెట్ లో మామూలుగా 8 కోట్ల రూ. లోటు ఉంటుంది. దానికి తోడు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలుకు 8 వందల కోట్లు చూసుకోవాల్సి ఉన్నది. అసదివయూ అభివృద్ధి కార్యక్రమాలకు వ్యయము పెరుగుతుంది. దీనికి విద్యుచ్ఛక్తికాళ తగు ఉదాహరణఅవుతుంది పోయిన యేడు 5 కోట్ల రూ. కి ప్రణాళికలుఉంటే 7 కోట్ల రూ. దాకా ఖర్చు చేశారు. రెండో పంచవర్షప్రణాళికలో ముసాయిదా ప్రకారం 82 కోట్ల రూ ఆవుతి య్యేసుకుంటే విద్యుత్తులు తయారు చేసేసరికి అది 45 కోట్ల దాకా పెరిగింది.

భూమి శిస్తుగాని, వాణిజ్య పన్నుల ఆదాయంగాని, పెరిగేట్టు కనిపించడం లేదు. ఏయే పన్నులు వెయ్యాలి, ఎ[illegible]లు తగ్గించాలి అని ప్రభు[illegible]కొ ఆలో చిం చేదు. [illegible]పు ప్రథమ సమావేశమే ఇం[illegible]రగలేదు. ఎస్టేట్ డ్యూటీ బిల్లు[illegible]ను ఆయా శాఖల వారు నిత్య కృత్యంగా పరిశీలిస్తూ ఉండవచ్చుగాని మంత్రివర్గంవారి దృష్టికి ఈవిషయము యింకా రాలేదు. అమ్మకాల పన్ను వసూళ్లకన్న దొంగతేలు హెచ్చు అనే అభిప్రాయ ముకూడా ఉన్నది. ప్రభుత్వము అంత రాష్ట్రీయంగా వసూలు చేయవలసిన అమ్మకాల పన్ను లవసూళ్ళకు బొంబాయి ముప్పాసు రాష్ట్రాలకు మన అధికారులు లేకుండా పంపి తగు కట్టుదిట్టాలు చేసుకోవాలని కొందరు ఆర్థికవేత్తలు సూచిస్తున్నారు

పన్నుల హెచ్చింపుకు పిముఖత

ఇది ఇల్లా వుండగా పన్నులే మాత్రం హెచ్చివా కొందరు కొందరు పెద్ద ఆందోళన చేస్తున్నారు. అది సహజమే. అయితే, ఆ హెచ్చింపు ఉత్పత్తికి వ్యాఘాతముగా పరిణమించకుండా ప్రభుత్వం వారు తగు రక్షణలు కలిగించి జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమలు హెచ్చుగా వ్యాప్తి చెందలేదు. రాష్ట్రము కూడా శైశవావస్థలో వున్నది. ఈపరిస్థితులలో విద్యుచ్ఛక్తి రేట్లు పెంచితే పరిశ్రమలు దెబ్బ తింటవని పరిశ్రమల ప్రతినిధులు వాదిస్తున్నారు. పన్ను పెంచకపోతే విద్యుచ్ఛక్తివ్యాప్తి అభ్యుదయ కార్యక్రమాలు నడుపబడతవని అధికారులు చెబుతున్నారు.

నిన్న మూడుగంటలసేపు ముఖ్యమంత్రి గదిలో అధికారులు పరిశ్రమల ప్రతినిధులు సమావేశమై విద్యుచ్ఛక్తి రేట్ల పెంపక విషయాన్ని గూర్చి చర్చించారు.

అధికారుల వాదన

అధికారుల వాదము ఈవిధముగా కనిపిస్తోంది: 1939 నుంచి ఎన్నిరేట్లు పెరిగినా విద్యుచ్ఛక్తి రేట్ల పెంపకం జరుగలేదు. మొదటిపారిగా రేట్లు పెంచారు. అదికూడా గ్రామాలకు అధికంగా వ్యాప్తిచెయ్యాలనే ఉద్దేశంతోనే చేశారు. గత రెండేండ్లుగా ఇరవైకోట్ల రూపాయలు అభ్యుదయ కార్యక్రమాలకు వెచ్చింపబడినవి. తీరా పడీకూడా గిట్టుబాటు కావడం లేదు. విద్యుచ్ఛక్తి శాఖవల్ల పాలీనూటఇరవై లక్షల రూపాయల ఆదాయము వస్తోంది. ఇప్పుడు రేట్లునూటికి పదెనిమిది వంతుల చొప్పున పెంచబడినవి. ఇందువల్ల పరిశ్రమ దెబ్బ తింటున్నదంటే ప్రభుత్వము నమ్మడం లేదు. ఈ పెంపకము జరగకపోతే పరిశ్రమకు ప్రాణాధారమైన విద్యుచ్ఛక్తి శాఖే మూలబడి పోతుంది. పరిశ్రమలూ వచ్చే ఉత్పత్తిలో నూటికి ఒక భాగాన్ని మాత్రమే యజమానులు ఇచ్చుకోవాల్సి వుంటుంది.

ఇక వ్యవసాయరేట్ల పెంపకము విషయము: నెలకు ఇరవైరోజుల చొప్పున రోజూ నాలుగుగంటలు అయిదు హార్సుపవర్ పంపుసెట్టు వాడుకుకునే రైతు, నాలుగు నెలలు అయ్యే పరికి నూటడెభ్భయిఅయిదు రూపాయలు చెల్లించాలి.

ఏటి మీద తీరిపై డబ్బుసంపాదనచేయవలెనో, పైలెక్కల ఆధారంగా కనీసమొత్తిము నిర్ణయించి "గ్యారంటీ ఫీజు" ప్రభుత్వం నిర్ణయించవలెనో ఆలోచించవలసిందే.

పైగా ఇంతవరకూ ఎవడుదిసుడుగా వున్న రేట్లు సమము చేయబడుతున్నవి. బీహారు, ఒరిస్సా, తూర్పు పంజాబు మున్నగు రాష్ట్రాల రేట్లమీదిరిగానే ఈ రేట్లూ ఉన్నవిగాని అధికంగా లేవు. మరికొన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఈ రేట్లకు సుముఖంగా ఉన్నవి. ఈ పెంపకములో అన్యాయం లేదు అని తేలింది.

పారిశ్రామిక ప్రతినిధులు ఈ రేట్లు శైశవావస్థలోవున్న పరిశ్రమలకు దండుగ వెళ్ళుతు

(4 వ పేజీ చూడుడు)

పి.యస్.పి. లో క్రమశిక్షణ

డా॥ లోహియాకు హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నందుకుగాను డా॥ రామమనోహర్ లోహియానూ, పార్టీ సభ్యులు మరికొందరికీ హెచ్చరిక చేసేందుకు అఖిల భారత ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

పార్టీ మాజీ కార్యదర్శి సుధూలి మాయేని ఇటీ కారణంగా ఒకఏడాది పాటు పార్టీనుంచి బహిష్కరిస్తూ బొంబాయి రాష్ట్రశాఖం చేసిన నిర్ణయాన్ని అఖిల భారత కార్యవర్గం సమర్థించింది. అయితే, లియోనేమనూహణ కోరుకుంటే, తిరిగి ఈలో పార్టీ సభ్యత్వం ఇవ్వవచ్చునని సూచించి[illegible]

[illegible] 66.04

'ఫారోజా విషయంలో బలప్రయోగం కూడదు'

సమితి ఈవిదంగా తీర్మానం చేయాలని స్టీవెన్‌సన్ సూచన

జెనీవా, ఏప్రిల్ 12: ఫారోజా సమస్యలో బలప్రయోగాన్ని విరమించి వివిధరాజ్యాలవారు ఒకప్రకటన చేయాలని అమెరికా డెమాక్రాట్ పక్ష నాయకుడు అడ్లాయ్ స్టీవెన్‌సన్ ఒక సూచన చేశారు.

క్విమోయ్, కుయోమింటాంగులు ఫారోజా రక్షణకు అంతి అవసరమైనవి కొనని కనుక బాటిశోపం అమెరికా యుద్ధానికి పిలుపుగా తమకిష్టంలేదని కూడా ఆయన అన్నారు.

వివిధ రాజ్యాలు చేసే ప్రకటనపై సంతకాలు చేయవలసిందిగా రష్యాను కూడా కోరాలనీ, తీర్మానదీపుల పంపర్పంలోకూడా రష్యాతనఅభిప్రాయం వెల్లడించాలనీ స్టీవెన్‌సన్ అన్నారు.

బెజింగ్ ప్రభుత్వం దూరప్రాచ్యం పంచ్చంలో బాధాత్యం ప్రదర్శిస్తోందనీ, తానునిలబడి సమర్థం కలేని చెదరింపులు బుకాయింపులతో అమెరికాలో ఆప్రాంతీయుల ఉత్సాహాన్ని మంటగలపుతోందనీ, పైగా మిత్రులను దూరం చేసుకొంటోందనీ స్టీవెన్‌సన్ విమర్శించారు.

వివిధరాజ్యాల ప్రకటన అంటే స్టీవెన్‌సన్ ఉద్దేశం సమితే అటువంటి తీర్మానం చేయాలని, అమెరికా, దాని మిత్రరాజ్యాలూ అటువంటి తీర్మానాన్ని సమితిలో ప్రవేశపెట్టాలని ఫారోజాప్రాంతాన్ని బలప్రయోగం ద్వారా మార్చటానికి జరిగే ప్రయత్నాన్ని ఖండించాలని సమితినికోరాలి. ఫారోజా భవిష్యత్తును అక్కడి ప్రజల అభీష్టమేనికి, అంతర్జాతీయ న్యాయానికీ, ప్రపంచ భద్రతకూ అనుగుణమయిన రీతిని నిర్ణయించేందుకు ఒక మార్గాన్ని చూడవలసిందిగా కూడా సమితిని కోరాలి అని స్టీవెన్‌సన్ అన్నారు.

స్టీవెన్‌సన్ ఇప్పుడు సూచించిన మార్గంలోనే ఫారోజా పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడో ఉపక్రమించిందని విదేశాంగమంత్రి డల్లెస్ ఇవ్వాళ అన్నారు.

"పంచశీల"కు అఫ్ఘన్ ఆమోదం

ఢిల్లీలో ఉపప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: ప్రపంచంలో శాంతి ప్రాంతాన్ని విస్తరింపజేసేందుకు ఏర్పాటయినవి కొట్టి పంచశీల సూత్రాలను అఫ్ఘనిస్థాన్ కూడా కూర్చిస్తున్నదని అఫ్ఘన్ ఉపప్రధానీ, విదేశాంగమంత్రి అయిన సర్దార్ మహమ్మద్ నయీంఖాన్ నేడిక్కడి విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. ప్రపంచశాంతికి దోహదం చేసే ప్రతి ప్రయత్నాన్ని అఫ్ఘనిస్థాన్ బలపరుస్తుందనిఆయన అన్నారు.

సర్దార్ నయీంఖాన్ నేడిక్కడికి వచ్చినప్పుడు విదేశాంగశాఖ ఉపమంత్రి డా॥ సయ్యద్ మహమ్మద్, అఫ్ఘన్ రాయబారి తదితర ప్రముఖులు స్వాగతం ఇచ్చారు. కాండుంగ్ సమావేశానికి జయలు దీరిన బయాంఖాన్‌నంట ఢిల్లీలో వనుక అఫ్ఘన్ రాయబారిగా పనిచేసిన డా॥ నజీబుల్లాఖాన్, ప్రచారమంత్రి మహమ్మద్ హాషిం ఉన్నారు.

జండాలు లాగివేయటం సందర్భంలో కాబూల్, పాకిస్థాన్‌లకు వచ్చిన తిగాదా పరిష్కారం చేసుకోవచ్చునని ఆయనసూచించారు. కాబూల్‌లో సంఘటన తలవని తలంపుగా, ప్రజల ఉద్రేకంవల్ల జరిగ్గా, పెషావర్ పంపుటన కావాలని ప్రతిక్రియగా జరిగిందని ఆయన అన్నారు.

మద్రాసు, ఏప్రిల్ 13: హిందీ సంస్థ ఈ తింగర్లు రాష్ట్ర పరీక్షా ఫలితాలు యీనెల 16,17 తేదీలలో ప్రకటింపబడుతవి.

ఈజిప్టు ప్రధానమంత్రి కెప్టెన్ గమాల్ నజీర్ ఈనెల 12 వ తేదీన ఢిల్లీకి రాగా పాలం విమానాశ్రయంవద్ద భారత ప్రధాని పండిత నెహ్రూ ఆయనకు స్వాగతమిచ్చారు. ఉల్లాసంగా వారిద్దరూ మాడడానికి వచ్చినవారి అభివందనలు స్వీకరించారు.

కాంగ్రెసువారు భాషారాష్ట్ర ఆందోళనలో పాల్గొనరాదు

బెంగాల్ అస్సాం సంఘటనల ఫలితంగా ధేబర్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సమస్యపై జరిగిన ఆందోళనలో పాల్గొనరూడదని కాంగ్రెసు మహాసభాధ్యక్షుడు శ్రీ ధేబర్ కాంగ్రెసు వాదులను హెచ్చరిస్తున్నారు.

బెంగాల్-అసామ్ సరిహద్దు సమస్యపై గోల్‌పారా, కుచ్ బీహార్ జిల్లాలలో జరిగిన అల్లరుల విషయమై ఒక ప్రకటన చేస్తూ ఈ విషయమై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ స్వచ్ఛందగా యిచ్చిన ఆదేశమును జ్ఞప్తికితెచ్చి ఆయన ఇలా అంటున్నారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ విషయమై కాంగ్రెసువాదులు వ్యక్తిగా గాని, సమష్టిగా గాని తమ అభిప్రాయాలను వెలిబుచ్చవచ్చునని, బహిరంగ ఆందోళనలో పాల్గొనరూడదని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆదేశించింది. వక్తులకూ వ్యక్తులకూ, రాష్ట్రాలకూ రాష్ట్రాలకూ మధ్య తగాదాలు పెట్టేపదతి కాంగ్రెసుకు యెంత మాత్రమూ యిష్టంలేదు. భాషారాష్ట్ర సమస్యనంతటినీ నిష్పాక్షికంగా విచారించాలి. దౌర్జన్యయుతమైన ఈ అల్లరులలో పడ్డపడినవారికి విశ్వాసం కలిగించడంలో ఆసామ్ కాంగ్రెసువాదులు తమ పలుకుబడి సంతతినీ వినియోగించాలి. ముందు యిటి ఉపద్రవము తగ్గేటట్టు కలుగకుండా చేయాలి. వర్కింగ్ కమిటీ ఆదేశాలను అతిక్రమించిన వారిపై ఆసామ్ కాంగ్రెసుకమిటీ తీవ్ర చర్య తీసుకుంటుందనడానికి యెట్టి సందేహమూ లేదు. కాంగ్రెసు ఆదేశాలను కాపలపాలు చేసి, ప్రజలపై దౌర్జన్యం చేసేవారికి కాంగ్రెస్‌లో స్థానం లేదు. కాంగ్రెసు తనబాధ్యతనుసంపూర్ణంగా గుర్తెరింగివున్నదనీ, సంపూర్ణమైన రక్షణనియిస్తుందనీ, న్యాయంజరిగేటట్లు చూస్తుందనీ ఈ అల్లరులలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని నష్టపడినవారికి హామీయిస్తున్నాను."

మద్రాసు, ఏప్రిల్ 13: ఆంధ్ర వ్యవసాయమంత్రి శ్రీ యస్. వి. రామారావుగారికి ఆరోగ్యం గా లేకపోవుటవల్ల యీరోజు కూడా వారు ఎట్టి కార్యక్రమాన్ని నిర్వహించ లేదు. వారు యీ రాత్రి కర్నూలుకు వెళ్ళుతు.

పాఠ్యగ్రంథ ప్రచురణ

ప్రభుత్వ నిర్వహణ సక్రమమే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: పాఠ్యపుస్తకాల ప్రచురణను ప్రభుత్వమే కొనాలని ప్రయోజనం వ్యాపారస్థులకు ఆ అవకాశం లేకుండా చేయటం వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించినట్లు కాదనీ, నిజానికి విషయంలో వ్యాపారస్థులకు ప్రాథమిక హక్కు అనేదే ఏమీలేదనీ సుప్రీం కోర్టు రాజ్యాంగ పీఠంవారు ఇవ్వాళ నిర్ణయించారు.

పంజాబు ప్రభుత్వ విద్యాశాఖ పాఠ్యపుస్తకాల ప్రచురణను జాతీయం చేయ నిశ్చయించి 1950 నుంచీ చేసిన వివిధ ఉత్తర్వులు తమను తొలి వారినీ ఈవ్యాపారంలోనుంచే వదలగొట్టినవనీ, అవిభంగా తమ వ్యాపార హక్కులకు భంగం కలిగించనీ ఆరాష్ట్రంలోని పుస్తక ముద్రాపకులు, ప్రకాశకులు, విక్రేతలు కొందరు పిటిషన్లు పెట్టుకొన్నారు. వాటిపై ఈనిర్ణయంవచ్చింది.

అభివృద్ధిశాఖ కవిహాపనరు

మదరాసు, ఏప్రిల్ 18: ఆంధ్రప్రభుత్వ అభివృద్ధిశాఖ కమిషనరు శ్రీ యస్. దక్షవర్తి యీవాళ ఉదయం ఆంధ్ర రిసెర్చ్ బోర్డు కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నతోద్యోగులతో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చిన అభివృద్ధి పథకాలను చర్చించారు. ఈ అభివృద్ధి పథకాలు ముఖ్యంగా పనాజికోసం పథకాలు, జాతీయ విస్తరణ కార్యాలు వివిధ శాఖలమధ్య సమన్వయింపచేసి వాటిని అమలు పరచడం గురించి [illegible]

నజీర్ - నెహ్రూ సంప్రతింపులు

బుధవారంనాడు మరి రెండుగంటల సేపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: ఈజిప్టు ప్రధాని నజీర్ ఈరోజు మళ్ళీ ప్రధాని నెహ్రూతో కలుసుకొని రెండుగంటల సేపు మాటలాడారు. ప్రత్యేకించి మధ్యప్రాచ్యం గురించీ, ప్రధాన ప్రపంచ సమస్యల గురించీ వారు మాటలాడుకొన్నట్లు తెలిసింది. కాండుంగ సమావేశంలో చర్చకువచ్చే కొన్ని సమస్యలు గురించికూడా వారు మాటలాడుకొని వుంటారని తెలుస్తున్నారు.

నజీర్ యివ్వాళ రాజఘాట్‌లో గాంధీజీ సమాధివద్ద పుష్పగుచ్ఛముంచి జోహారు అర్పించారు. ఆపైన ఎర్రకోట, జామా మసీదు వీక్షించారు.

ఉదయం రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌తో కలుసుకొని ఒక అరగంట సేపు ఆయనతో గడిపారు. సూలాసా అబుల్ కలాం ఆజాద్‌తో కలిసి భోజనం చేశారు.

శాసనసభ కాంగ్రెసు పార్టీ

ఈనెల 21 వ తేదీన ప్రథమ సమావేశం

కర్నూలు, ఏప్రిల్ 13: శాసనసభ కార్యకాంగ్రెసుపార్టీ ప్రథమ సమావేశం ఈనెల 21 వ తేదీ సాయంకాలం అయిదున్నర గంటలకు అసెంబ్లీ భవనాలలోని పార్టీ గదిలో జరగాలని ఆ పార్టీ నాయకుడు నిర్ణయించారు. వీరికు పదవికి పార్టీతరఫున నిలబెట్టదగు అభ్యర్థిని ఆ సమావేశంలో నిర్ణయిస్తారు. పరిశీలనకు రాగల ఇతర అంశాలను గురించి కూడా చర్చిస్తారు.

ఈనెల 28 వ తేదీన ఆ పార్టీ స్పీకరు ఎన్నిక జరిగిన తరువాత డిప్యూటీస్పీకరు పదవికి పార్టీ తరఫున నిలబెట్టదగు అభ్యర్థిని నిర్ణయానికిగాను ఈనెల 24 వ తేదీన తిరిగి కార్యకాంగ్రెసుపార్టీ సమావేశమవుతుంది.

(స్వ. వి.)

బెంగాలులో జమీందారీ విధానానికి స్వస్తి

కలకత్తా, ఏప్రిల్ 12: 165 సంవత్సరాల క్రిందట లార్డు కార్నవాలిస్ యేర్పరిచిన జమీందారీ విధానము బెంగాలి సంవత్సరాది అయిన ఏప్రిల్ 15 వ అంతమవుతుంది. ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ రాష్ట్రమంతటా జరిగే ఉత్సవంలో పాల్గొని ఈ విధానానికి స్వస్తి చెప్పతారు. ఇందుకు ఉపక్రమణికలు గత సంవత్సరమే ప్రారంభమైనవి.

విద్యుచ్ఛక్తి ధరల మార్పుపైప్రభుత్వ పరిశీలన

నిర్ణీత కార్యక్రమం అమలు చేయడానికి ప్రయత్నం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

కర్నూలు, ఏప్రిల్ 13: విద్యుచ్ఛక్తి ధరల మార్పుపై జరుగుతున్న ఆందోళనను గురించి నిన్న విద్యుచ్ఛక్తి శాఖ సమావేశంలో దీర్ఘ చర్చలు జరిపారు.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక నిర్ణయించిన రూ 25 కోట్ల కార్యక్రమంలో ఇంతవరకూ రూ 19 కోట్లు మాత్రమే ఖర్చు అయింది. మిగతా కార్యక్రమాన్ని కొనసాగించటానికి, ద్వితీయ ప్రణాళికలో రూ 82 కోట్ల విద్యుచ్ఛక్తి వృద్ధి పథకాన్ని తయారు చేయటానికి వీలుగా ఈ సమావేశంలో చర్చలు జరిపారు. సమావేశానికి మంత్రి శ్రీ లక్ష్మన్న, కార్యదర్శి శ్రీ అనంతరామయ్య, చీఫ్ ఇంజనీర్ శ్రీ బి. ఆర్. సోమయాజులు హాజరయ్యారు.

వీరు తమ నిర్ణయాలనుముఖ్యమంత్రి పరిశీలనకు పంపించారు.

1955 ఫిబ్రవరి మాసంలోపే ఎంతెంత విద్యుచ్ఛక్తి వినియోగమైనదీ తెల్పుతూ కట్టే బాటినుంచి విద్యుచ్ఛక్తి సప్లయి కొత్తధరలు అమలులోకి వచ్చినవి. ఈ ధరల కారణంగా రాష్ట్రంలోని పరిశ్రమలకు ముఖ్యంగా చిన్న పరిశ్రమలకూ కుటీర పరిశ్రమలకూ చాలా యిబ్బందికలుగుతుంది. అంచెలవారీగా ఇంత విద్యుచ్ఛక్తి వినియోగించుకున్నవారు ఇంత రేటు చెల్లించాలి-ఇక్కడినుంచి ఇంతవరకూ ఇంత రేటు చెల్లించాలని కొత్తధరల పట్టికలో నిర్ణయించబడిన ధరలతల్లో విద్యుచ్ఛక్తి వినియోగించుకునే వారికి చాలా యిబ్బందికలుగుతుంది. ఈ కొత్తధరల పట్టిక అమలులోకి రాక పూర్వం ఆంధ్రలో అమలులోవున్న విద్యుచ్ఛక్తి సప్లయి ధరలే మద్రాసు రాష్ట్రంలోని ధరలకంటే చాలా ఎక్కువగా వున్నవని మంత్రి లక్ష్మన్నగారికి చేరిన విజ్ఞప్తులలో వివరించబడింది.

విద్యుచ్ఛక్తికి సంబంధించినంతవరకూ తుంగభద్ర ప్రాజెక్టు విషయంలో ఇంతవరకూ జరిగిన పని, సూచ్‌ఖండ్ రిజర్వాయరులో పూడిక తియించే విషయం దృష్టిలో పెట్టుకొని సూచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు అరకు లోయలో నిర్వాసులయ్యేవారికి పునరావాస సౌకర్యాలుకలిగించే విషయమూ, నందికొండ ప్రాజెక్టు లో విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు సంబంధించిన విషయమూ ఈ సమావేశంలో పరిశీలింపబడినవని సమావేశానంతరం మంత్రి గొతులచ్ఛన్నగారు మీడియాకు చెప్పారు.

నందికొండ ప్రాజెక్టుకు సంబంధించినంతవరకూ, విద్యుచ్ఛక్తి ఉత్పాదన విభాగ కార్యక్రమం రెండవ పంచవర్షప్రణాళికలో మాత్రమే అమలుపరచబడుతుంది. అయితే నందికొండ నిర్మాణ స్థలానికి విద్యుచ్ఛక్తి సప్లయిచేయించే విషయం ఈ సమావేశంలో పరిశీలనకు వచ్చింది. విజయవాడనుంచి రెండు కిలోవోల్ట్ ఇంజన్లను మూడర్ల సమీపాన తరలించి విద్యుచ్ఛక్తి సప్లయిచేయించడానికి అక్కడ సెబ్‌స్టేషన్లు ఏర్పాటుచేయవలసిందిగా ఉత్తరువులు ఇవ్వబడినవని మంత్రి చెప్పారు.

మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన విద్యుచ్ఛక్తి ఉత్పాదక ప్రణాళికలలో ఇంకా పరిశీలనకు వచ్చిన స్కీములను గురించి సమావేశంలో ముఖ్యంగా చర్చించబడినవి. వీటిని మూడు విభాగాలుగా విభజించవచ్చు. ఒకటి ఇప్పుడున్న పవర్‌హౌస్‌ల విస్తరణ. వీటికి కొటాయించబడిన డబ్బు సరిపోతుందా! చాలక పోయేటట్లయితే కావలసిన డబ్బు ఎట్లా సేకరించాలనే విషయాలను గురించి చర్చలు జరిగినవి. మొదటి పంచవర్ష ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పాదక ప్రణాళికలకు 25 కోట్ల రూపాయల ఖర్చు కేటాయించబడింది. అందులో యింతవరకూ దాదాపు 19 కోట్ల రూపాయల స్కీములకు వెచ్చించారు. 2 పెద్ద ప్రాజెక్టులకు కోట్ల రూపాయలు వెచ్చించాలి. మిగతా సొమ్ము సమకూర్చుకోవలసి ఉన్నదని ప్రణాళిక అమలు జరిగే కాలంలో ఖర్చు చెయ్యాలి. నిర్ణయించబడిన సొమ్ము సమకూర్చుకోలేకపోవడం అనేది లేదని మంత్రి అన్నారు. సూచ్‌ఖండ్ ప్రాజెక్టు పూర్తి కావస్తున్నది. సంవత్సరం జూలై నెలనుంచి విద్యుచ్ఛక్తి సప్లయి అవుతుంది ప్రారంభంలో 17 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని మాత్రమే తయారుచేస్తారు.

రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన వాటిలో పేరు ప్రాజెక్టు ఒకటి తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు రెండవదశను పూర్తి చేయవలసి ఉన్నది. గ్రామీణ విద్యుచ్ఛక్తి సప్లయి ప్రణాళికలను కూడా అమలు జరుపుతారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన స్కీముకు 32 కోట్ల రూపాయలవుతుంది.

భారత ప్రభుత్వం వద్దనుంచి రావలసిన ఆర్థిక సహాయం గురించి కూడా ఈ సమావేశంలో పరిశీలించారు.

ఈసమావేశంలో జరిగిన నిర్ణయాలను ముఖ్యమంత్రి శ్రీ కోటా గోపాలరెడ్డిగారి పరిశీలనకు పంపారు. పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి విద్యుచ్ఛక్తిశాఖ చీఫ్ ఇంజనీరు మంత్రిని కలుసుకొని మాట్లాడారు.

శిశు పక్షవాత నిరోధానికి టీకాలు

అమెరికన్ జర్మన్ శాస్త్రజ్ఞుల కృషిసఫలం

వాషింగ్టన్, ఏప్రిల్ 12: ప్రతి సం॥ లక్షలాది శిశువులకు యావజ్జీవ అంగవైకల్యం కలిగిస్తున్న శిశువాతం జబ్బును (పోలియోమైలిటిస్) రాకుండా నిరోధించేందుకు అమెరికన్ శాస్త్రజ్ఞుడు డా॥ జోనాస్ సాల్క్ కనిపెట్టిన టీకాలమందు జయప్రదంగా పని చేస్తున్నట్లు నేడు అధికారరీత్యా ప్రకటించబడ్డది. దీనిని 20 లక్షల మంది పిల్లలమీద పరీక్షించిన మీదట వచ్చిన నిర్ణయం ఇది అని పరీక్షలు నిర్వహించిన డా॥ థామస్ ఫ్రాన్సిస్ మిచిగాన్ యూనివర్సిటీలో ప్రముఖ శాస్త్రజ్ఞుల సమావేశంలో వెల్లడించారు.

ఈమందు నూటికి నూరువిధాలా పని చేసుందనే తేలిన సమ్మక్షమనిమందును కనిపెట్టిన పిట్స్‌బర్గు యూనివర్సిటీ శాస్త్రజ్ఞుడు డా॥ సాల్క్ ఉద్ఘాటించారు.

శిశు పక్షవాత వ్యాధికి గురియయిన వాళ్లలో చాలా ఘనతకెక్కిన ప్రెసిడెంట్ ఫ్రాక్లిన్ రూజ్‌వెల్ట్ వర్ధంతి నేడేకనుక ఈవిషయం నేడు సవిస్తరంగా వెల్లడింపబడ్డది.

ఇంక 18 నెలల్లో ఈమందు విదేశాలకు కూడా పంపబడుతుందని భావించబడుతున్నది.

ఈటీకాల మందులో పోలియోమైలెటిస్ సూక్ష్మక్రిమి సంయుతమయిన విషద్రవమూ, కోతి మూత్రపిండంలో నుంచి తీసిన మాంసకృత్తు పదార్థమూ ఉంటవి. టీకాలు వేసిన పిల్లల్లో వెయ్యిమందిలో పలు మందికి మాత్రమే స్వల్పంగా వ్యాధిలక్షణాలు కనిపించినవనీ, తీవ్రలక్షణాలు ఎవ్వరికీ కనిపించలేదనీ పరీక్షకులు చెపుతున్నారు.

ఈ సందర్భంలో పైరన్యూస్ (న్యూయార్క్ రాష్ట్రం)లో నివిషమం చేసు చర్చిగంటలు పైరెసిలు మోగించబడ్డవి.

జర్మనీలో

జర్మనీలో ప్రఖ్యాత మందుల కంపెనీలలో ఒకటయిన బేరింగ్ వెర్క్ ప్రా॥ హాస్ తయారుచేసిన పోలియోమైలెటిస్ టీకాలమందును పరీక్షించి, చాలా ప్రోత్సాహకరంగా ఉన్నట్లు నిశ్చయించింది ఈఅంశాన్ని కంపెనీ ప్రతినిధి ఒకరు నేడు మార్బుర్గ్‌లో వెల్లడించారు. హాస్ తయారు చేసిన మందుకూ, సాల్క్ తయారుచేసిన మందుకూ చాలా పోలికలు ఉన్నట్లు వివరించారు.

జైలులో మరణదండన

కర్నూలు, ఏప్రిల్ 18: పామర్రు కోటదక్కన్ సుగర్ అండ్ ఆల్కాలీ కంపెనీలో పనిచేసే కార్మికుడు కిరి వెంకన్న అనే ఆయనను ఈనెల 11 వ తేదీన రాజమండ్రి సెంట్రల్ జెయిలులో ఉరితీశారు.

ఈ కిరి వెంకన్న పామర్రు కోటలోని దక్కన్ సుగర్ అండ్ ఆల్కాలీ కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ టి. పబ్లు. కోల్నగారిని 1954 మార్చి 8వ తేదీన హత్యచేశాడు. దానిమీదట వెంకన్న కేసును తూర్పు గోదావరి జిల్లా సెషన్సుజడ్జి విచారించి ఉరిశిక్ష విధించారు. ఆతీర్పుప్రకారం ఈనెల 11 వ తేదీన రాజమండ్రి సెంట్రల్ జెయిలులో వెంకన్నను ఉరితీశారు.

తాంపేరు బంజర్ల పంపిణీ

గుంటూరు, ఏప్రిల్ 13: తాంపేరు బంజరుభూముల పంపిణీ విధానాన్ని శీఘ్రంగా అమలుపరచటానికి తోడ్పడం చేసే ఒకబిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టబడగలదని రెవిన్యూమంత్రి కిల్లారి చంద్రమౌళిగారు నిన్న యిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ భూములకు సంబంధించిన అన్ని విషయాలు శ్రద్ధగా పరిశీలించబడి, శీఘ్రంగా పంపిణీ విధానం అమలు జరగటానికి కావలసిన చర్యలుతీసుకోగలరని తెలిపారు.

ఈ తాంపేరు భూముల పంపిణీకి సంబంధించిన అన్ని విషయాలను గురించి రెవిన్యూబోర్డు సభ్యులు పాయ్, ఉన్నికృష్ణ గారలతోనూ, జిల్లా కలెక్టరు భీమసేనరావుగారితోనూ, తదితర అధికారులతోనూ సంప్రదింపులు జరిపారు.

మద్రాస్ జింఖానా
రేసులు — 1955
లేక కోర్సు, గిండీ.
శనివారము...14 ఏప్రిల్ 1955
"కస్తూరి" కప్పు
"ఆర్. జి. ఎన్. ప్రైస్" కప్పు

తెలుగు పార్టీ హాండ్
[illegible] ముక్కలి నులకం. స్వయం [illegible] తన్ని గ్రేడ్ పరీక్షలకు [illegible] శివరామయ్య, టీచరు, అడవి.

కావలెను

ఆంధ్ర మహిళా సభ
[illegible] టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ [illegible] టీచర్స్ ఎడ్యుకేషన్, ఇ. ఎస్. ఎల్. సి., టైపింగ్, [illegible] ప్రభుత్వరేటు, [illegible] 1-వ [illegible] ప్రారంభించబడును. వివరాలకు [illegible] కార్యదర్శిని, మేనేజరు, [illegible]

తెలుగు ప్రకటన

[illegible] తెలుపు ప్రకటన [illegible] ఆయిల్ డీపులు [illegible] పర్మిట్లు, కాస్టు, [illegible] ప్రతినిధులు [illegible] పెట్రోమాక్సు లైట్లకు [illegible] 1955 సంవత్సరము ఏప్రిల్ నెల 20-వ తేదీ సాయం 5 గంటలకు కావలి పంచాయతీ ఆఫీసు ఆవరణమునందు వేలము చేయబడును. వేలములో పాట పాట పలుకుతో నివసిస్తారు రు. 25/-లు డిపాజిటు చెల్లించి వేలమునందు పాల్గొనవచ్చును. ఇందుమూలకముగా తెలుపడమైనది. వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(Sd) మహమ్మద్ గౌసు మెహిదీన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కావలి పంచాయతీ ఆఫీసు.
కావలి 24-5-55

టెండరు నోటీసు

కావలి పంచాయతీ ఆవరణమునందు జరుగబోవు కలుగోళ్లు కాంక్రీటు తమ్మయ్యగారి తిరునాళ్ళకుగాను అవసరమగు, ఈ దిగువ వివరించబడిన వస్తువులకు తేదీలు 18-4-1955 తేది సాయంత్రం 5 గంటలలోగా కావలి పంచాయతీ యాక్టింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి పంపుకోవలెనని తెలుపడమయినది.

నెంబరు	వస్తువుల వివరము.	ఎస్టిమేటు మొత్తం
1	1-5-55 తేదినుండి 8-5-55 తేదీవరకు అనగా 8 దినములకు 50 స్వీపర్లను పన్నులు చేయుట.	దినము 1-8 స్వీపరు 1-8 రేటు రు. 1-8-0 అ.
2.	1-5-55 తేదినుండి 8-5-55 తేదివరకు అనగా 8 దినములకు 60 స్టాటెంజరు పన్నులు చేయుట.	దినము 1-8 స్టాటెంజరు 1-8 రేటు రు. 1-12-0.
3	12' × 10' × 6' అడుగుల కొలతకలిగి, మూడు అడుగులకు ఒకటి వంతున అరలుగా నిర్మింపబడిన, పెదురుతడికల కక్కసుదొడ్లు 20 నెంబర్లను నిర్మించి వదలు కక్కసుల లోపల ఒక అడుగుయెత్తు యిసుక పోయుచుట.	రు. 1,500-0-0 అ.
4.	500 గ్యాలన్లు పీరిమాణము కలిగి, సిమెంటు, కాంక్రీటుతో తయారుచేయబడి, పెద్దగాడు వరకు తీయుటకు వీలైన మూతలతో కూడ 6 తొట్లను పన్నులు చేయుట. ...	రు. 400-0-0 అ.
5	4' × 4' × 3' కొలతలు కలిగి, లీచింగు పెర్నూల్ టైపు ఉచ్చదొడ్లు 20 నెంబర్లు పెదురు తడికలతో నిర్మించుట	రు. 800-0-0 అ.

కావలి 11-4-55. (Sd) మహమ్మద్ గౌసు మెహిదీన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కావలి పంచాయతీ, (నెల్లూరు జిల్లా)

విజయవాడలో నీటిఎద్దడి

తక్షణ చర్యలకోసం పురపాలక సభ్యుల విఫల ప్రయత్నం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఏప్రిల్ 12: పట్టణంలో నుంచినీటి ఎద్దడికి సంబంధించిన విషయంలో చర్య తీసుకొనుటకు గాను 16 మంది సభ్యుల రిక్విజిషను పెట్టి ఏర్పాటు చేయబడిన పురపాలక సంఘ సమావేశం కోరం లేక సాటి సాయంత్రం వాయిదా వేయబడింది.

ఇటీవల కవున్సిలరులు అనేకదీనిచిన ఒక తీర్మానాన్ని [నీటిగొట్టాలు వేయడానికి రు. 90,000, అందుకు సిబ్బందికి రు. 10,000 లు మంజూరు చేసారు] రద్దుపరచి, తక్షణం ఒకలక్ష రూపాయలు విజయవాడ పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివు ఇంజనీరుకు నీటి సప్లయి పైపులు వేయుటకు ప్రారంభించుటకు ఇవ్వవలసిందిగా తీర్మానించుటకు కవున్సిలు ప్రత్యేక సమావేశం పిలువవలసిందిగా జనాబ్ ఖుదూస్ మరి 15 మందికవున్సిలర్లు ఒకరిక్విజిషన్ నోటీసు ఇచ్చారు. దాని ఫలితమే నేటి ప్రత్యేక సమావేశం.

ఈ ప్రత్యేక సమావేశానికి 15 మంది కోరం. కాని 6 గం. 15 నిమిషాలకు ఏర్పాటు చేయబడిన ఈ సమావేశానికి ఏడుగురు మరియు మూర్తుపాన్, కార్పొరేషన్ కొందరు సభ్యులను తీసుకువచ్చినా, కోరం కాలేదు. మొత్తం 16 మంది మాత్రమే హాజరయ్యారు.

అధ్యక్షులు చలపతిరావుగారు కాంగ్రెసు పార్టీ నాయకులు శ్రీ గణపతిరావుగారు నుంచికొందరు ఈ సమావేశానికి హాజరుకాలేదు.

పట్టణంలో నీటి ఎద్దడి జటాటికి తీవ్రమగుతున్న ఈ సమయంలో కవున్సిలర్లు ఇటువంటి ఉదాసీన భావం వహించడం పౌరులలో అసంతృప్తిని కలుగజేసింది.

రు. లక్షలు ఖర్చుతో కృష్ణలంక నల్లటుమ్మెలను ప్రభుత్వం మంజూరు చేసి, అందుకు రు. 3 లక్షలు ఋణం మంజూరు చేసిన విషయం పాఠకులకు విదితమే.

ప్రభుత్వ ఋణం పొందుటకు చేతికి వచ్చి పని ప్రారంభించుటకు జాంతి కాలం పడుతుంది. గనుక, తక్షణం రూపాయలు పురపాలక సంఘంవారు మంజూరు చేసే పని ప్రారంభించగల పని పట్టికొనుటకు ఎగ్జిక్యూటివు ఇంజనీరు శ్రీ తంబు మల్లారెడ్డిగారు కవున్సిలర్లకు హామీ ఇచ్చారని తెలుస్తున్నది. ఈ హామీని పురస్కరించుకొని ఈ 16 మంది కవున్సిలర్లు ఈ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయించారు.

రిజర్వుబ్యాంకు అజ్మాయిషీ

స్టేట్ బ్యాంక్ మీద అజ్మాయిషీ, కంట్రోలు చాలా వరకు రిజర్వుబ్యాంకు ద్వారా నే జరగటానికి ఏర్పాట్లు చేయబడుతున్నవి. ఇందులో ప్రభుత్వ వైఖరం ఉండగలదులకై బ్యాంకు డైరెక్టర్ల సంఘంలో ప్రభుత్వ ప్రతినిధులే ఎక్కువగా ఉండేటు చేయటం జరుగుతుంది. మొదటి ఘటాలో డైరెక్టర్ల సంఘ అధ్యక్షు, ఉపాధ్యక్షులను ప్రభుత్వమే నియమించటం జరుగుతుంది.

నెహ్రూ నజీర్ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: ఈ జిల్లా ప్రధాని నజీర్ నేడు భారత ప్రధాని నెహ్రూతో ప్రథమ సూలూలో చర్చ జరిపారు. ప్రధాని నెహ్రూ నివాసగృహంలో జరిగిన విందులో వీరుభయులూ కలుసుకున్నారు.

రేపు పాద్దున పుల్లీ వీరు కలుసుకుంటారు. వీళ్ళ సమావేశములకు నిర్దిష్ట ఆంశాలు అంటూ నిర్దయం కాలేదు. అయితే ఇందులో 35 వేల చొప్పున పాకిస్థాన్ రివుల్వర్లు కొనే ఎక్కువుతో చేయబడుతుంది.

స్టేట్ బ్యాంక్ స్థాపన బిల్లు

వచ్చేవారంలో పార్లమెంటుకు ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: ఇండియా స్టేట్ బ్యాంకును నెలకొల్పే బిల్లు వచ్చేవారం ముందట్లో పార్లమెంటుకు ప్రతిపాదించబడుతుందని లాబీ వర్గాలవల్ల తెలుస్తున్నది. ఈ బిల్లు సవరించి ఇంపీరియల్ బ్యాంకు జాతీయం చేయబడుతుంది. దానికిగాను ఇంపీరియల్ బ్యాంకు తనంతే తాను రద్దు (వలంటరీ లిక్విడేషన్) చేసుకుంటుంది. దాని స్థానంలో స్టేట్ బ్యాంక్ ఏర్పాటవుతుంది.

'బి' తరగతి రాష్ట్రాలలో ప్రభుత్వ సహాయంతో నడిచే పదిబ్యాంకులూ, బి, సి, తరగతి రాష్ట్రాలలో నడిచేవి 4 చిన్న బ్యాంకులూ ఈ కొత్త స్టేట్ బ్యాంకులో కలిపివేయబడతవి. స్టేట్ బ్యాంకు జూలై 1-వ తేదీనుంచి పని చేయటం ప్రారంభిస్తుంది.

స్టేట్ బ్యాంకు షేర్లలో సుమారు 55 వంతులు రిజర్వుబ్యాంకు చేతిలో ఉంటవి. మిగిలినవి ప్రజలకు అమ్మబడతవి. స్టేట్ బ్యాంకు ప్రస్తుతపు ఇంపీరియల్ బ్యాంకుకు ఇవ్వడం నడిచేస్తున్నట్లే పనిపరుచుకుని, గ్రామాల్లో ఋణ సౌకర్యాలను పెంపొందించే నిమిత్తం కొత్తగా 350 శాఖలను యేర్పాటు చేస్తుంది.

ఇంపీరియల్ బ్యాంకు వాటాదార్లకు ప్రతిఫలం ఇచ్చే ఏర్పాటు చేయబడుతున్నది. కొన్ని నియమనిబంధనలు కలిగి ఉన్న వాళ్లకు రాష్ట్రాలలో పరిహారం చెల్లించే ఏర్పాటు ఉంటుంది.

నెహ్రూ నజీర్ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: ఈ జిల్లా ప్రధాని నజీర్ నేడు భారత ప్రధాని నెహ్రూతో ప్రథమ సూలూలో చర్చ జరిపారు. ప్రధాని నెహ్రూ నివాసగృహంలో జరిగిన విందులో వీరుభయులూ కలుసుకున్నారు.

రేపు పొద్దున పుల్లీ వీరు కలుసుకుంటారు. వీళ్ళ సమావేశములకు నిర్దిష్ట ఆంశాలు అంటూ నిర్దయం కాలేదు. అయితే ఇందులో 35 వేల చొప్పున పాకిస్థాన్ రివుల్వర్లు కొనే ఎక్కువుతో చేయబడుతుంది.

రాష్ట్రవార్తలు

ఆపందాలపలస

శ్రీ పంగ మేర్వేస్వామి వారి ఆలయంలో సుమారు 200 మంది హరిజనులకు శ్రీ యస్. పెన్నయ్యగారి అధ్యక్షతన ప్రవేశం కలిగించబడినది. పాయంత్రం జిల్లా కలెక్టరు శ్రీ పి. సి. జేమ్సుగారి అధ్యక్షతన సభ జరిగింది. రాత్రి శ్రీ దీనబంధు ఆశ్రమంలో పక్షం రోజుల సమావేశము లేర్పాటు చేయబడినవి.

చిలకలూరిపేట

విద్యా సంఘ సాధారణ సమావేశం మార్చి 26 న జరిగింది. శ్రీ గ్రంథి పూర్ణచంద్రయ్యగారిని అధ్యక్షులుగా, కొనెట్టి వాగభూషణంగారిని సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

సత్తెనపల్లి

నాదిలాల రామశిర్మగారి అధ్యక్షతన సత్తెనపల్లి గాంధీచౌక్‌లో మార్చి 28 న తేదీన జరిగినసభలో శిరధియ్యగారి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు చిమ్మకుల వెంకటేశ్వర్లుగారు కాంగ్రెసు విధానాలను వివరించారు. అధ్యక్షులు కమ్యూనిస్టు విధానాలను విశదీకరించారు. సమావేశం విర్యడిందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు.

పొలకొల్లు

కృష్ణా గోదావరిజిల్లా నుంచి ఎన్నికైన శాసనసభ్యుల గౌరవార్థం పొలకొలు వాణిజ్యమండలివారు తుమ్మలపల్లి వీరభద్రరావుగారి అధ్యక్షతన మార్చి 27 న తేదీన జనునిహోటలులో సభ జరిపారు. జిల్లా అభివృద్ధిని దృష్టిలో నిడుకొని ప్రజాశ్రేయస్సు తియారు చేయాలని పని చేయాలని పలువురు సూచించారు. సభానంతరం అల్పాహార విందు యిచ్చారు.

కాకరపర్రు

ఈ గాదివాటి సాయంకాలం పాఠశాల పదవంలో లలితకళా సమితి యాజమాన్యాన, శంకరప్రసాద్ గారి అధ్యక్షతన వసంతోత్సవం జరిగింది. యల్లాజోశ్యుల వెంకటశాస్త్రి, అధ్యక్షులు సంస్కృతి కావ్యాలలో, తెలుగు కావ్యాలలో వసంతఋతువు వర్ణనలను వివరించారు.

పొలంగి

గ్రామస్థులు ఈ నెల 6 వ శ్రీ బలిచేటి వెంకన్న గారి అధ్యక్షతన సమావేశమై గ్రామ కాంగ్రెసు సంఘం ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ నెక్కిడి వెంకటనారాయణ. ఉపాధ్యక్షులు భమిడి సూర్యనారాయణగారు, కార్యదర్శి పచ్చిపులుసు వెంకట్రామయ్యగారు.

బావపల్లి

బావపల్లి బోర్డు హైస్కూలు వార్షికోత్సవం ఏప్రిల్ 9, 10 తేదీలలో జరిగింది. శ్రీ పి. హాక్. శేషగిరిరావుగారు అధ్యక్షతవహించారు. శ్రీ బొడ్డుపల్లి పురుషోత్తంగారు ప్రసంగించారు. శ్రీ ఎస్. వి. వెంకటసుబ్బయ్యశాస్త్రిగారు బహుమతులు పంచారు. సుబహ్మద్ కాశిం అలీగారు ఆంగ్ల సభకార్యక్రమం గావించారు. నాటక ప్రదర్శనలు జరిగినవి. శ్రీ జి. ఎస్. వి. సోమయాజులు గారు వందనాలర్పించారు.

రావుంభైరవపురం

మారిజన దినోత్సవం మార్చి 30 న సాలూరు డిప్యూటీ తహశీలుదారు శ్రీ ఎస్. వి. రమణయ్యగారి అధ్యక్షతన జరుపబడినది. అల్పాహారవిందు జరిగినది. హరిజనులకు వస్త్రదానం గావించబడినది.

రాజంపేట

రాజంపేట నియోజకవర్గ కాంగ్రెస సభ్యుడు పి. వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన రాజంపేటలోని శివాలయములో మార్చి 28 న తేదీ సాయంత్రం హరిజన ప్రవేశం జరిగింది. సత్యనారాయణ, గురవయ్యగారలు పాల్గొన్నారు. సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగిన సభలో పి. వెంకటసుబ్బయ్యగారు మాట్లాడారు. గురవయ్యగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

తిరుపతి

తిరుచానూరు సేవాసమాజం కార్యదర్శి, శ్రీ యస్. వి. కృష్ణస్వామిగారు ఈ నెల 11 వ శ్రీమతి కుసుం శ్రీవేదిగారిని కలుసుకొని సమాజానికి ప్రభుత్వ ఆర్థిక సహాయం కోరారు. ప్రసిద్ధ చికిత్స పరికరాలుగల పెట్టెను సమాజాని కిప్పిస్తామనీ, స్థానిక డాక్టరును తమ శక్తిమేర యిచ్చుటలో సహాయ పడమని చెప్పగలమనీ శ్రీమతి శ్రీవేది తెలియజేశారు. ప్రభుత్వంపై ఎక్కువ ఆధారపడబోదని చెప్పారు.

పైడివాడ

అవకాపలితలు కాకినాడలో జరిగిన సంఘంలో మక్కువ రంగారావుగారి అధ్యక్షతన మార్చి 25 తేదీ పెద్దిరాజుగారి చావడిలో సమావేశమై గ్రామాభివృద్ధికోసం "అభ్యుదయ సమితి" నిర్మాణం చేశారు. గారపాటి పెద్దిరాజు (అధ్యక్షు) ఇందుకూరి నారాయణరావు (ఉపాధ్యక్షు) సూర్యప్రకాశరావు (కార్యదర్శి) చేకూరి నారాయణరాజు, (సహాయ కార్యదర్శి) గార్లతో కూడిన సంఘాన్ని ఎన్నుకున్నారు. తేనీటి విందుతో సభ ముగిసింది.

బ్రాహ్మణ కోడూరు

శ్రీ వేణుగోపాలస్వామివారి కల్యాణోత్సవ సందర్భంగా శ్రీ రామినేని వీరయ్యచౌదరిగారి పాటల చెరి జరుపబడింది. ఇటీవల వీరికి గానారత్న బిరుదు ప్రదానం చేయబడింది. కచేరీ అనంతరం శ్రీ దాసరి లక్ష్మీనారాయణ దాసరిగారు వారిని సన్మానించారు.

కాకినాడ

"మన జీవం" సంస్థ తృతీయ వార్షికోత్సవం ఈ నెల 10 వ శ్రీ పొరుగూడి సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగినది. సంపాదకులు శ్రీ డి. యస్. ఆర్. సోమయాజులుగారు అతిథులకు సేవితి విందు చేశారు. శ్రీయుతులు గొల్లపుడి కృష్ణ సుబ్రహ్మణ్యశాస్త్రి, సహీధర కామేశ్వరరావు, బి. వి. యస్., పాత్రుడు, పుంజర్ల సూర్యాదేవి, చింతా సుబ్బారావుగార్లు ప్రసంగించారు.

ప్రొద్దుటూరు

మున్సిపల్ హైస్కూలులో 36 సోపానాలుగా మారిన విద్యార్థుల ఆటల పోటీలు మార్చి 29 తో ముగిసినవి. శ్రీ జాటూరు వెంకటసుబ్బయ్య శ్రేష్ఠిగారు బహుమతులు పంచారు. పోటీలు నిర్వహించి శ్రీ జ. రామశేషయ్యగారు వివరించారు. శ్రీ కె. సుందరరామయ్యగారు వందనము అర్పించారు.

కొడికొండ

గుంటూరుజిల్లా సహకార పంపుల డిప్యూటీ రిజిస్ట్రారు కె. వారాయణాచారిగారు మార్చి 25 వ తేదీన కొడికొండకు వచ్చి ఇక్కడి సహకార బ్యాంకు నెలకొల్పే విషయంగురించి హైస్కూలు కార్యదర్శి శ్రీ గోగినేని వాళ్ళేశ్వరరావు, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు మొదలయిన వారితో సమావేశములు జరిపారు. ప్రస్తుతం యాభయి వేల రూపాయల మూల ధనంతో యేర్పాటు చేయబడే యీ బ్యాంకు ప్రయోజనాలను డిప్యూటీ రిజిస్ట్రారు వివరించారు. ఉగాదిరోజు ఈ బ్యాంకు వాటాదారులను చేర్చించడం మొదలు పెడుతారు.

గుంటూరులో ఇండ్ల పన్ను హెచ్చింపు

గుంటూరు, ఏప్రిల్ 8: పట్టణంలో ఇండ్లపన్నును స్పెషల్ ఆఫీసరు విధరీతంగా పెంచివందుకు ప్రజలు ఆందోళన చెందుతున్నారనీ, కనుక ప్రభుత్వం జోక్యం కల్పించుకొని యీ విషయం పునః పరిశీలించాలనీ కోరుతూ పట్టణ కాంగ్రెసు సంఘంవారు మొన్న శ్రీ కపర్దికొండల అంకమ్మగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానించారు.

గుంటూరు రెండు నియోజకవర్గాలలోను కాంగ్రెసువారినే గెలిపించినందుకు అభినందించారు.

హైస్కూలు వ్యాయామ సంఘ వార్షికోత్సవం

కందుకూరు, ఏప్రిల్ 6: శ్రీ కళా వెంకట్రావు హైస్కూలు పూర్వవిద్యార్థి వ్యాయామసంఘాల పంచమ వార్షికోత్సవం యీ నెల 8 వ జరిగినది. శ్రీ ఆకోళం చిన సుబ్బారెడ్డిగారు పతాకోత్సవం గావించారు. సారస్వతి పత్రికలకు శ్రీ అల్లాడి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. శ్రీ కందుకూరి రామభద్రరావు, పెంపర్ల సూర్యనారాయణశాస్త్రి గుమ్మడిదల సుబ్బారావుగారు ప్రసంగించారు. రాత్రి విద్యార్థులు, నాటకాలు ప్రదర్శించారు. శ్రీ బోయిను నున్నయ్యగారు వందనము అర్పించారు.

వెనవి గలవుల్లో హిందీ శిక్షణ కేంద్రం

నెల్లూరు, ఏప్రిల్ 11: దక్షిణ భారత హిందీ ప్రచారసభవారి రాష్ట్రభాషా ప్రవీణలో ఉత్తీర్ణులైన పెండ్రీ గ్రేడు ఉపాధ్యాయులకు పౌరాణికి మే నెలలో తరగతులు జరుపు 15వ నేడే పరీక్షా విద్యార్థులకు (పరీక్షా పాఠ్యక్రమం) లో హిందీ ప్రచారకు శిక్షణా శిక్షణం నిర్వహించబడుతుందనీ ప్రతిపాదించి, పెంపర్ల గ్రేడ్ (కెయిలింగ్ పరీక్షకు) పరీక్షకు వారు ప్రస్తుతం దరఖాస్తులు పంపించాలనీ విద్యాధికారి ప్రిన్సిపాలు యలమంచిలి వెంకటేశ్వరరావుగారు ప్రార్థించారు.

రేడియో

శుక్రవారం, ఏప్రిల్ 15

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగువా. 7-15 ముద్రాసు బి బలె 7-30 ముద్రాసువలె 8 ఆంగ్ల వా. మ॥ 1 బి బలె 1-30 ఎ బలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 2 బి బలె 2-15 హిందీపాటలు 4 గాన సుధ (8).

సా॥ 5-30 ఎ. కృష్ణయ్య - నాదస్వరం 6 సంగీత శిక్షణ 6-15 ప్రాంతీయ వా. 6 25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 రంగుల రాట్నం 7-30 తిర్క మొగుని తిపప(నాటిక) హీత్రీ 7-45 ముద్రాసువలె 9 ఆంగ్లవా. 9-15 రామాయణములోని ఉత్తర కాండ సంగీత కృతిత్వము (ప్రసంగం) 9-30 గీతమంజరి - నీలయ లలిత సంగీతశాఖ 9 10 వాద్య సంగీతము (8) డి. ఆమేల్, వీణవు 10 ప్రసారం సమాప్తి.

ముద్రాసు (ఎ)

6-15 స్వాగతం 7 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా. 7-30 టి. ఎస్. రాజలక్ష్మి 8 ఆంగ్ల వా.

మ॥ 12-30 పి. యస్. కోకిల 1-30 (8) 1-40 హిందీ వా. 1-50 (8) 2 తమిళ వా॥ 2 10 బి బలె 2-15 సమాజ్ చెర్ సాహిత్య, సమాజ్ కేవారి కాఫీ (హిందీ ప్రసంగం) ఇందిరా రామదొరై 4 బి బలె 4-30 పాశ్చాత్య సంగీతం (8).

సా॥ 5-30 జేకే రామచంద్రన్ 6 ఆంగ్ల వా. 6-15 ప్రాంతీయ వా. 6-25 యం. వెంకటరామన్, యం. శ్రీనివాసన్-వీణ 7 భక్తి గీతాలు 7-15 తమిళ వా. 7-30 (ప్రసంగం(8) 7.45 కె. యస్. వెంకటరామయ్య - వయోలిన్, వి. శ్యామరాజన్ - వయోలిన్. వి. నాగరాజన్ - మృదంగం 9 ఆంగ్ల వా. 9-15 రవజా శిల్పము తలపచిత్రములకు కథా సంభాషణల రచన (ఆంగ్లము ప్రసంగం) ఆర్. కె. నారాయణన్ 9.30 బి బలె 10-30 ప్రసార సమాప్తి.

ముద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగు వా. 7-15 విష్ణుల్లా వృందం కొపాలాలు (8) 7-30 ఎ బలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ బలె 1 (8) 1-30 ఆంగ్లవా. 1-40 (8) 1-50 తెలుగు వా. 2 వయోలిన్ 2-15 ఎ బలె 4 పి. ఆర్. లక్ష్మీపతి నాయుడు: కోరిబెట్ 4-30 ఎ బలె.

సా॥ 5-30 ఎ బలె 6-15 ప్రాంతీయ వా. 6 25 లలితగీతము 6-30 (గాన॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 రంగులరాట్నం 7-30 (ప్రసంగం (8) 7-45 ఎ బలె 9-30 ఎం. ఎం. దండపాణిదేశికర్ ఎ. బి. ఆర్. వాద్య గోష్ఠి 9-50 శాస్త్రీయ సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6 55 మంగళ ప్రభాత్ 6-55 కార్యక్రమ సమీక్ష 7 తెలుగు వా. 7-15 నాట్య సంగీతం 7-45 భజన 8 ఆంగ్ల వా. 8-15 హిందీ వా. 8-30 ఖయాల్ 8-45 చిత్రలు వా.

మ॥ 12-30 వాక్ కవాలీ (8) 12-50 మరాఠీ వా. 1 మహిళా సమాజం 1-45 వేణువు (8) 1-50 తెలుగు వార్తలు.

సా॥ 5.30 ఖయాల్ 5-45 గీత్, భజన్ 6 మరాఠీలో కార్యక్రమము 6-30 వయోలిన్ (8) 6.40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ జనాపద్ధతి పరిపాటి 7 తెలుగు వా. 7-15 గ్రామ సీమ 7-45 కన్నడ వా. 8 మద్రాసు వలె 9 ఆంగ్ల వా. 9-15 ఉర్దూ వా. 9-30 పరిళ సంగీత్ 9.45 ఖయాల్ 10 చిత్రలు 10-15 ఖయాల్ 10-30 ప్రసార సమాప్తి.

* * *

శనివారం ఏప్రిల్ 16

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగు వా. 7-15 ముద్రాసు బి బలె 8 ఆంగ్ల వా.

మ॥ 1 బి బలె 1 30 ఎ బలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 4 పని శాలాజీ.

సా॥ 5-30 కె. రాజమణి 6 ఉదయ కుశలోపరి 6-10 విరాసు సంగీతం(8) 6-15 ప్రాంతీయ వార్తలు 7-25 స్థానిక ప్రకటనలు 6 30 గ్రామస్థుల కార్యక్రమం. 7-0 తెలుగు వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. పంచ్‌రంగం. వీరేశలింగం పంతులు. (రూపకం) జలసూత్రం శక్తిగీతాధికారి శాస్త్రి. 7-30 కల్పలతి (8) 8.0 మెట్టారి కవకదుర్గాంబ 8-30 కె. రాజమణి 9-0 ఆంగ్ల వా. 9-15 రాగ ప్రభాతము (వయోలిన్) వాద్యబృందముపాటా 9-30 అ. భా. సంగీత కార్యక్రమం ఉస్తాద్ ముస్తాక్ హుసేన్ ఖాన్ (ఢిల్లీనుండి కే) 11-0 ప్రసార సమాప్తి.

ముద్రాసు (ఎ)

ఉ॥ 6.55 మంగళ 7 0 వాద్య సమ్మేళనం. 7-15 తమిళ వా. 7 30 ఎస్. రామచంద్రన్ దీక్షితర్ కృతులు 8-0 ఆంగ్ల వార్తలు.

మ॥ 1 0 మహిళామండలి 1-30 (8) 1-40 హిందీ వా. 1 50 (8) 2-0 తమిళ వార్తలు. 2-10 బి బలె. 2-15 పరిపక్షతీ రామమూర్తి. 2.45 (8) 4-0 బి బలె.

సా॥ 5-30 కుమార్ గాంధర్వ వయోలిన్ 6 ఆంగ్ల వా. 6-15 ప్రాంతీయ వా 6-25 కె. జానకి 7 భక్తిపాడావళి 7-15 తమిళ వా. 7-30 (ప్రసంగం (8) 7-45 ఆంధ్ర కవి సమ్మేళనము 8 సంధ్యాగానం (8) 8.15 జి. ఎ. వెంకటరామయ్యర్ 9 ఆంగ్ల వా. 9-15 నీలా రామమూర్తి-పాపనాశనం శివన్ కృతులు 10 పాశ్చాత్య సంగీతం (8) 10-30 ప్రసార సమాప్తి.

ముద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగు వా. 7-15 ఉదయ గానము 7-30 బాలానందం 8 ఎ బలె.

మ॥ 1 గీతమాలిక 1-30 ఆంగ్ల వా. 1-40 (8) 1 50 తెలుగు వా. 2 వీణ 4-15 పిల్లలకు (8) 4 పిల్లలకు (ఆం) 3-30 పాశ్చాత్యసంగీతం (8).

సా॥ 5-30 ఎ బలె 6-15 ప్రాంతీయ వా. 6-25 లలితగీతము 6-30 (గాన॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 వీరేశలింగంపంతులు (రూపకం) 7-30 (గ్రామీణ బుణవిధానం (ప్రసంగం) 7-45 ఎ బలె 8 తమిళ నాటిక 8 30 ఎ బలె 9-15 మద్రాసు రాష్ట్రాభివృద్ధి ప్రణాళిక (అంగ్ల ప్రసంగం) 9-30 ఢిల్లీ బలె 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 7 0 తెలుగు వా. 7.15 వీణ 8-0 ఆంగ్ల వా. 8-15 హిందీ వా. 8-30 గీత్ ఘజల్ 8 45 ఖయాల్.

మ॥ 12.30 రాగిణి (8) 12.50 మరాఠీ వా. 1.0 మ. కె. కమలమ్మ 1-30 ఎం. కళి-తెలుగు (8) 1-50 తెలుగు వార్తలు.

సా॥ 5-30 గీతావళి 8-0 కె. కమలాంతిల 5-45 అష్టపది కె. రాజ్యలక్ష్మి 6-0 కన్నడము కార్యక్రమము 6-30 వద్ద వాద్యమృతం (8) 6-40 స్థానిక ప్రకటనలు 6 45 గ్రామసీమ జానపదుల కె. రాజ్యలక్ష్మి 7-0 తెలుగు వా. 7-15 గ్రామసీమ 7 45 కన్నడ వా. 8 0 (ప్రసంగం (ఆం) 8.15 ఘజల్ గీత్ 8-30 కె ఎ ఘజల్ 9 0 ఉ. కె. వా. 9-15 ఉర్దూ వా. 9-30 ఢిల్లీ బలె 11-0 ప్రసార సమాప్తి.

క్రీడారంగం

ట్రైడాడ్ టెస్ట్

పోర్టుఆఫ్ స్పెయిన్, (ట్రినిడాడ్) ఏప్రిలు 12 ఆస్ట్రేలియా, వెస్టిండీస్ మధ్య నిన్న ఇక్కడ ప్రారంభమయిన రెండవ టెస్ట్ క్రికెట్ మాచీలో ఈ వారి ఆట ముగింపు వేళకు వెస్టిండీస్ 6 వికెట్లకు 375 పరుగులు చేసింది ఈ వేళకూడా ఆటను గెంపు వాసవల్ల ఆరగంట త్వరగా నే జరిగింది.

వెస్టిండీస్ ఇంతోస్కోరు సాధించటానికి ముఖ్యకారకులు వాలకాట్, పిక్స్, కిల్లిదరా కలిసి 242 పరుగులు చేశారు. వెస్ట్ ఇండీస్ ఇదివరకంగా పరుగులు చేసుకుంటూ పోతుందన్న నమ్మకము కలిగిన సమయంలో ఆస్ట్రేలియా స్పిన్ బౌలర్ బెనోడీ వచ్చి పిక్స్ ని (189), స్మిత్ ని (0). బౌల్ చేశాడు. మొదట ఇన్నింగ్స్ వెస్టిండీస్ — హోర్డ్ (జాన్‌స్టన్ లిండ్వాల్) 25. సార్ మెయర్ (లిండ్వాల్) 14, వాలకాట్ (లాంగ్, బెనోడ్) 126. పిక్స్ (జాన్సన్, బెనోడ్) 189. స్మిత్ (బెనోడ్) 0, జి. సార్కర్స్ (బాటింగ్) 48, సుర్వెట్ (బాటింగ్) 4, ఎక్స్‌ట్రాలు 4, మొత్తం 5 వికెట్లకు 855.

(బాలింగ్ — బెనోడ్ 448 6 లింక్వాల్ 79 3 2, మిల్లర్ 90 3 0).

ఆంధ్రరాష్ట్ర చతురంగ పోటీ

మచిలీపట్నం, ఏప్రిల్ 12: ఆంధ్రరాష్ట్ర ద్వితీయ చతురంగ చాంపియన్ షిప్ పోటీలు మే నెల 2వ తేదీనుంచి కృష్ణాక్లబ్ (మచిలీపట్నంలో) జరుగనున్నవి. ఇవి. 20 వ తేదీ వరకు జరగవచ్చును.

మే నెలలోనే విజయవాడలో ప్ర

సికింద్రాబాదు నగరాభివృద్ధికి జరిగిన కృషి

మేయర్ శ్రీ వెంకటేశం వివరణ

సికింద్రాబాదు, ఏప్రిల్ 10: స్థానిక స్వపరిపాలనా సంస్థ హైదరాబాదు రాష్ట్రంలో అలక్ష్యంగా ప్రవేశపెట్టబడినా అనతికాలంలోనే అది ప్రజాస్వామ్యంగా ప్రజల్లో పాతుకు రాష్ట్రాల భాయిని అందుకున్నది. ఈ విషయంలో సికింద్రాబాదు కార్పొరేషను అన్ని విధాలా ముందంజ వేసిందని చెప్పాలి. సికింద్రాబాదు అదినుంచి సైనిక శిబిరంగా (లష్కర్) ఉండేది. నగర పరిపాలన కూడ స్థానిక సైనికాధికారుల ఆధ్వర్యాన జరుగుతూ వుండేది. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత మనగరం రాష్ట్రప్రభుత్వానికి బదిలీ చేయబడింది. అటుపైన 1950 సం. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం సికింద్రాబాదులో కూడ 1951 ఏప్రిల్ 16 న

కమీషనరు శ్రీ ధర్మరాజ్ మధూర్.

ప్రత్యక్షంగా జనులు చేయుట నీటి పన్ను వెయుటకు అదాయ పెరుగుదలకు ముఖ్య కారణములు.

ఈ నెల 18 న జేడీన కార్పొరేషను మేయరుకు ఎన్నిక జరుగుతుంది. వెంకటేశంగారు ఎన్నికకు పోటీచేయనని తెలియజేశారు. ఉప మేయరు శ్రీ రంగనాయకులు మేయరుగా ఎన్నికకాగలరు.

తమ మేయరు పాలనలో జరిగిన నిర్మాణకార్యక్రమాన్ని చూపటానికి శ్రీ వెంకటేశం పత్రికాప్రతినిధులను నగరవిధిత పాత్రాలకు తీసుకొనిపోయారు. అయా కార్యక్రమాల ప్రయోజనాలను, నిర్వహణలో అంతరాయాలను వివరించారు.

ఒక్క విషయము నిష్పక్షపాతముగా గోచరమవుతున్నది. రోడ్డులేనిచోట్ల తక్కువరోడ్లు, నీళ్లులభించని చోట నుంచినీటి వసతులు ఎలక్ట్రిక్ దీపాలు ఏర్పాటుచేశారు.

నగరంలో మురుగు ప్రాంతాలను పరిశుభ్రం చేయడానికి కార్పొరేషన్ ఒక పథకాన్ని తయారుచేసి ప్రభుత్వానికి పంపింది. ఆ పథకం ఆమోదం పొందితే, ధనము లభ్యమైతే నగరంలో పూరియిల్లన్నీ మాయమై పోగలవు. ప్రభుత్వ ఆమోదానికి, సహాయానికి ఎదురుచూస్తూ కార్పొరేషన్, కార్పొరేషను చిన్నప్రణాళికలను తయారుచేసి, ప్రభుత్వ ఆమోదంలోను సహాయంలోను వాటిని నిర్వహిస్తున్నది. కార్మికజనాభాకు, స్వల్ప ఆదాయ జనాభాకు అనుకూలమైన గృహాల నిర్మాణాన్ని ప్రారంభించారు. సాధ్యమైనంతవరకు ఇళ్లను ప్రజలకు విక్రయించుటే కార్పొరేషను లక్ష్యము. అద్దెల కిచ్చుటవల్ల అపరిశుభ్రాలకు ఆస్కారమండుటవల్ల విక్రయించుటే శ్రేయస్సని కార్పొరేషను నిశ్చయించుకున్నదు యీ గృహాలనిర్మాణానికి పోయిన ఏడాది రూ. 25,000 లు ఖర్చుచేశారు.

రోడ్లు మరమ్మతుకు, సిమెంటు రోడు వేయుటకు రూ. 2,75,000లు వ్యయం చేయబడింది. అందులో రాష్ట్రప్రభుత్వం రూ. 1,00,000 లు సహాయంగా యిచ్చింది. మురుగు పారుదలకు, రోడ్లు మీద దీపాలకు, మురుగుదొడ్లకు మొత్తం రూ. 2,26,000 లు వ్యయం చేయబడెను. నీటి వసతులు అభివృద్ధిచేయుటకు గాను రూ. 1,29,000 లు వ్యయం అయింది.

బీద కుటుంబాలకు సరసమైన ధరలకు వైద్యచికిత్స లభించజేయడానికి ఒక చికిత్సాలయం ప్రారంభమయింది. సగటున రోజుకు 120 మంది రోగులు అక్కడ చికిత్స పొందుతున్నారు. వచ్చేఏడాది ఆలాంటి మరి మూడుచికిత్సాలయాలు తెరచుటకు కార్పొరేషను సంకల్పించింది. బీద కుటుంబాలకు నివాసాలు నిర్మించుటకు రూ. 16,00,000 లు ప్రణాళిక తయారు చేశారు.

కార్పొరేషనుకు వివిధ పన్నుల ద్వారాను, భవనాలు, దుకాణాల అద్దె ద్వారాను తదితర మార్గాలద్వారాను లభించే రూ. 17,18,650 లనుంచి రూ. 1,71,865 లు రిజర్వుఫండుకు చెల్లించబడుతుంది. యీ సంవత్సరం వివిధ పద్దులక్రింద రూ. 21,94,906 లు ఖర్చు కేటాయించడమైంది. లోటుధనమును ప్రభుత్వం వద్దనుంచి అప్పు గ్రాంటు ద్వారా తీసుకోబడును.

హైదరాబాదు, సికింద్రాబాదు కార్పొరేషన్ బిలీనానికి సికింద్రాబాదు కార్పొరేషను యిటీవలలోనే వ్యతిరేకించిందని వెంకటేశంగారు తెలియజేశారు. సికింద్రాబాదు నగర పాలన హైదరాబాదులోకన్న సమర్థనీయంగా వున్నది. వచ్చే సంవత్సరాలలో కొన్ని దుమ్ము లేకుండా చేయుటకు, మంచినీరు లభింపజేయుటకు, పార్కులు వేయుటకు, మురుగు ప్రాంతాలు పరిశుభ్రపరచుటకు ప్రణాళికలు నిర్వహించుటకు పూనుకున్నది. హైదరాబాదుకన్నా సికింద్రాబాదు సిద్ధములోను, జనాభాలోను ఆదాయంలోను ఎంతో మెరుగున్నా సికింద్రాబాదు కార్పొరేషను హైదరాబాదులోకన్న పద్ధతిగా అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా పాటిస్తున్నది. ఈ ప్రయోజనాలను పొందే కొలదీ సికింద్రాబాదు ప్రజలు హైదరాబాదులో చేరుటకు సమ్మతించరు అని అన్నారు వెంకటేశంగారు. (స్వ. వి.)

విద్యుచ్ఛక్తి సప్లయి రేట్లు

మంత్రి లచ్చన్నగారికి విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 12: 1955 జూలైలో నూజీవీడు కేంద్రంనుంచి విద్యుచ్ఛక్తి విడుదలయ్యే జరూ సరిందబడిన విద్యుచ్ఛక్తి సప్లయి రేట్లను అమలు జరపవదని ఆంధ్రప్రభుత్వానికి ఒక రాయబారి వర్గంవారు నేడు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు గుంటూరు బరిపింపోరావు, పి. సుబ్బారావుగారలు విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి గౌరు లచ్చన్నగారిని ఆంధ్ర వాణిజ్యమండలి తరఫున నేడు కలుసుకొని సవరించబడిన విద్యుచ్ఛక్తి సప్లయి రేట్లను అమలుపరచి నట్లయితే ఆంధ్రలో పరిశ్రమలకు పెద్ద దెబ్బ తగులుతుందని వివరించారు.

సవరించబడిన విద్యుచ్ఛక్తి సప్లయి ధరలలో, నూజీవీడు ప్రాంతానికీ, రాయలసీమ ప్రాంతానికీ ఒకే సమాన ప్రాతిపదిక లేమీ రూపొందించబడలేదు. ఈ సవరించబడిన విద్యుచ్ఛక్తి సప్లయి ధరలు అమలులోకి రాకపూర్వం ఆంధ్రలో పనులు చేయబడుతున్న రేట్లు మద్రాసు రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి సప్లయి రేటుకంటే చాలా ఎక్కువ. క్రొత్తధరల పట్టికలో చేర్చబడిన జరిమానాలు భరించరానివిగా ఉన్నవని కూడా ఈ రాయబారవర్గం వారు మంత్రికి వివరించారు.

ఈ సందర్భంలో ఈ రాయబార వర్గంవారు ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, ప్లానింగు, పరిశ్రమల మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారలను కూడా కలుసుకొన్నారు.

రాష్ట్రంలో చిన్న పరిశ్రమలను నడిపేవారి పదనుంచి కూడా యిదే విధంగా విజ్ఞప్తులు వచ్చినవనీ, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించుదనీ లచ్చన్నగారు ఈ రాయబార వర్గానికి చెప్పినట్లు తెలిసింది.

విద్యుచ్ఛక్తితో రైళ్లు నడిపే పథకాలు

ప్రపంచబ్యాంకువద్ద రూ 30 కోట్లు అప్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: విద్యుచ్ఛక్తితో నడిచే రైళ్ళను కొత్త ప్రాంతాలకు విస్తరింపజేసే నిమిత్తం ప్రపంచ బ్యాంకు దగ్గర 30 కోట్ల రూపాయల అప్పు తీసుకునేందుకు భారత ప్రభుత్వం ఇప్పుడు సంప్రదింపులు జరుపుతున్నది. ఈ యిలక్ట్రిక్ రైళ్ళ విస్తరణ కార్యక్రమం ప్రస్తుతబడ్జెట్ లోనే చేరి ఉన్నది. (స్వ. వి)

ప్రాంతీయ భాషలలో తంతివార్తలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: దేవనాగరి లిపిలో వ్రాసినట్లయితే టెలిగ్రాఫ్ కులవారు అన్ని ప్రాంతీయ భాషలలోనూ తంతివార్తలను పుచ్చుకుంటున్నారని తెలాలు, తంతిశాఖ డిప్యుటీ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ ఈ వేళ లోక్ సభలో శ్రీ ధాబీ ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

దేశభాషా తంతివార్తలను పంపడానికి యిప్పుడు సౌకర్యాలు లేని ప్రాంతాలకు ఈ సౌకర్యమును విస్తరింపజేయ ప్రభుత్వం సంకల్పిస్తున్నదని ఆయన ప్రకటించారు.

యోగ నిద్రాముద్రితకు నాగరాజు రక్షణ

కటక్, ఏప్రిల్ 12. పదిరోజుల నుండి యోగనిద్రలోఉన్న ఒక పశోకు సంవత్సరాల చిన్నదానికి ఒక నాగరాజు పడగవిప్పి కొపలా నిలచిన అద్భుత ఉదంతం నేడక్కడ తెలియవచ్చింది.

ఇక్కడికి దగ్గరలో ఉన్న భింజనగర్ పట్టణ ఒక కొండమీద ఆలయ ప్రాంగణంలో అన్న పానాలు లేకుండా అమ్మాయిని ఎవరినీ దరిచేరనీయకుండా నాగరాజు పదిరోజుల నుండీ అలాగే ఉన్నదట. ఈ దృశ్యం చూడడానికి వందలాది జనం భింజనగర్ వెళుతున్నారు.

రాజ్యాంగ సవరణకు అత్యధిక సంఖ్యాకసభ్యుల ఆమోదం

చిన్నరైతులకు నష్టం లేకుండా పరిహారం నిర్ణయింపబడుతుందని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: లోక్ సభవారు నేడు 802-5 ఓట్లతో రాజ్యాంగం నాలుగవ సవరణబిల్లు ఆమోదించారు. ఈ బిల్లు, ఇతరమైన సంగతులతోపాటు ప్రజాప్రయోజనం నిమిత్తం తీసుకుంటున్న ఆస్తులకు ఇవ్వవలసిన పరిహారపు ప్రమాణాలనుగూర్చి తగినట్లు తేల్చే అధికారం కోర్టులకు లేకుండా చేస్తున్నది. ఈ బిల్లు నికరంగా ఆమోదింపబడుటకు పూర్వం ఆరుసార్లు ఓట్లు తీసుకున్నారు. ఇటు వంటి బిల్లులకు రాజ్యాంగం ఒక ఓటింగు పద్ధతిని నిర్ణయించింది. సభ్యులు అధికసంఖ్యాకంగానే కాకుండా, హాజరైనవారిలో 2/3 వంతులమంది గూడా ఆమోదించినప్పుడే దీన్ని సభవారు అంగీకరించినట్లు అవుతుంది. అట్లు అధికసంఖ్యాకమైన ఓట్లు, అట్లా 2/3 వంతు మెజారిటీ ఈ బిల్లుకు సవరణకు నేడు లభ్యమైనాయి.

బిల్లును లోక్ సభవారు తృతీయ పర్యాయం పరిశీలన చేసున్నప్పుడు, ఒక హిందూమహాసభ శ్రీ దేశ్ పాండే తప్ప మరెవ్వరూ వ్యతిరేకంగా మాట్లాడలేదు. ఆయన తన ప్రసంగంలో అధికారంలోవున్న కాంగ్రెసు వారిపోషణలం, కమ్యూనిజంలాగా వున్నదని, పోషణలం పేరుతో ఈవిధమార్గం వ్యాపారాన్ని తాను వ్యతిరేకిస్తున్నానని అన్నారు.

విదేశీయుల ఆస్తులు

ప్రధానమంత్రి పండిత జవహర్ లాల్ నెహ్రూ ఈ చర్చకు సమాధానం ఇచ్చారు. ఈ సమాధానంలో ఆయన విదేశీ వ్యాపారస్థుల ఆస్తులను పరిహారం లేకుండా వశం చేసుకోవాలన్న కమ్యూనిస్టుల వాదాలను ఖండించారు. ప్రపంచంలో ఏదేశంగాని, అది కమ్యూనిస్టు కానీయండి, కమ్యూనిస్టు కాకపోనీయండి, అది పోషణలిస్టు కానీయండి, కాకపోనీయండి, అటువంటిపని చెయ్యదన్నారు. దేశాలు నడిచేపద్ధతి అదికాదని ఆయన ఉద్ఘాటించారు.

అంతేకుండుండు జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ హోం మంత్రి పండిత గోవిందవల్లభ పంత్ ఈబిల్లు ఏ విధంగా రాజ్యాంగంలోని ప్రధాన స్వత్వాలను త్రోసివేయ్యడం లేదని, ఇందులో పరిహారం లేకుండా ఆస్తులను కైవశంచేసుకోవడం అనే పద్ధతి లేదని, పైగా ఇది ఆస్తులకు తగిన రక్షణను చేకూర్చడం నిమిత్తం ఉన్నదని వివరించారు. (పరిశీలనం చాలాభాగం నిన్న నే ఆంధ్రపత్రిక ప్రకటించింది).

ఈ బిలులో మొత్తం 8 క్లాజులు ఉన్నాయి. ఓటింగు తీసుకునేప్పుడు రాజ్యాంగంలో చెప్పివున్న విధంగా ప్రతిఒక్క క్లాజును వోటుకు పెట్టారు. అనంతరం బిల్లు అంతిను వోటుకు పెట్టారు. దీన్ని గూర్చి క్లాజువారీ సమీక్ష జరుగుతున్నప్పుడు సభ్యులు చాలా మంది "తగినట్టన్నీ, ధర్మమైనట్టన్నీ పరిహారం" అన్నమాటలను సవరణ బిల్లులో చేర్చవలసిందిగా కోరారు. కాని న్యాయమంత్రి అందుకు అంగీకరించలేదు.

2 వ క్లాజును వోటుకు పెట్టినప్పుడు దానికి అనుకూలంగా 297 వోట్లు వచ్చాయి. 8 వోటు వ్యతిరేకంగా వచ్చాయి. ఈ క్లాజు యేమి చెబుతున్నదంటే ప్రజోపయోగం కోసం ప్రభుత్వం ఏమన్నా ఆస్తులను గ్రహించినట్లయితే అందుకుగాను ఇచ్చే పరిహారం విషయాన్ని న్యాయస్థానాలలో సవాలు చేసేందుకు వీలు లేదు అని చెబుతున్నది. అంటే ఈ పరిహారం తగినట్లుగాలేదు, సరిపోవడం లేదు అని పేచీలు పెట్టకూడదని అర్థం.

మూడో క్లాజును వోటుకు పెటినప్పుడు దానికి అనుకూలంగా 301 ఓట్లున్నా, వ్యతిరేకంగా 9 ఓట్లున్నా పడాయి. దీనికి న్యాయమంత్రి సవరణలను గూడా ప్రతిపాదించారు. సభవారు ఆ సవరణలను ఆమోదించారు. ఒక సవరణను అనుసరించి మద్రాసు, తిరుకొచ్చి రాష్ట్రాలలో వుండుకున్న "జన్మ"హక్కులనుగూడా రాజ్యాంగం 31 (ఎ) లో చేర్చివేశారు.

నాలుగో క్లాజు రాజ్యాంగంలో 305 అధికరణాన్ని సవరిస్తున్నది. దీన్ని వోటుకు పెట్టినప్పుడు అనుకూలంగా 295 ఓట్లున్నా, వ్యతిరేకంగా 8 వోటున్నా వచ్చాయి. ఐదో క్లాజుకు 300 ఓట్లు అనుకూలంగాను, 7 వోట్లు ప్రతికూలంగాను పడ్డాయి.

బిల్లునుగూర్చి తృతీయ పరిశీలనం జరుగుతున్న సందర్భంలో కమ్యూనిస్టు సభ్యుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ ఈ బిల్లును మిమ్మిక్కిన్నారు. అయితే ఇది ఉండివలసినంత బాగాలేదన్నారు. పరిశ్రమ వాళ్ళ ఆస్తులను సంగ్రహించేందుకు రాజ్యాంగంలో విధిగా ఒకఅంశం వుండాలన్నారు. శ్రీ సిబ్బర్ లాల్ సాక్సేనా ఇది పార్లమెంటు చరిత్రలో ఉజ్వలమయిన దినం అని అభివర్ణించారు.

సర్వపక్షావాదం

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సవరణ సమాధానం ఇస్తూ ఎవరో కొంతమంది వ్యక్తులు తప్ప అన్నిపార్టీలవారు ఈ బిల్లును బలపరిచినందుకు సంతోషిస్తున్నారు. [illegible]

నెహ్రూ నసీర్లపై 'వసంతం'

బర్మాప్రధాని అభిలాష

రంగూన్, ఏప్రిల్ 12: బర్మీస్ జాతీయ జలక్రీడోత్సవము లవాడు, అనగా ఏప్రిల్ 15 న ఇండియా ప్రధాని పండిత నెహ్రూ పెషా, ఈజిప్టు ప్రధాని కర్నల్ నసీరు పెషా నీళ్లుబట్టి వారిని తడిపివేయ బర్మీస్ ప్రధాని యాను సంకల్పించారు. ఈ ఉత్సవమును యాసూగూడా జరిపి ఇండియా ఈజిప్టు ప్రధాను లపై, బర్మాదేశస్థులపై నీరుచల్లుతారు. ఇలా చేస్తానని, ఫిలిరంగూన్ రేడియో టెలిఫోను సర్వీసును ప్రారంభించిన వారు, మార్చి 24 న యాను నెహ్రూకు టెలిఫోనులో తెలిపారు.

ఇందువల్ల అపకారం జరుగుతుందని సభ్యులు కొంతమంది చెప్పడించిన భయాన్ని గూర్చి మాటాడుతూ ఆ భయం అవసరం అన్నారు. ఈ విషయాన్ని కేంద్రం జాగ్రత్తగా ఆలోచిస్తున్నది. జాగ్రత్తగా ఆలోచించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతుంది. అని హామీ యిచ్చారు.

పనిజరగటం ముఖ్యం

శ్రీ నెహ్రూ తమ సమాధానంలో ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ వాదాలను అన్నింటినీ పూర్వపక్షం చేశారు. అయితే ఆయన అన్నట్టుఅభివృద్ధిగతిని త్వరచేయవలసిన అవసరం వున్నదని అంగీకరించారు. ఈ పని ఊరికే జరగమంటే జరగదు. అదికాక ప్రారంభించిన పని అనుస్యూతమై కొనసాగేటట్లుగూడా చూసుకోవాలి. భూతకాలంలో జరుగుతున్నాన్ని, జరగవలసిన భవిష్యత్తును అనుసంధించుకుంటూ పోవలసివుంటుంది. ఇందులో కొన్ని లాభాలు వున్నాయి. కొన్ని నష్టాలువున్నాయి. కాని ప్రొఫెసరు హీరేన్ ముఖర్జీ చెబుతున్నట్లు ప్రపంచంలో ఏరాజ్యం గంతులు వెయ్యదు. సమగ్రమైన ఉహాపోహాలు తెలియని వాళ్లు మాత్రమే అట్లు చెప్తారు. చరిత్రను గూర్చి విస్తరం చరిత్రలను గూర్చి సమగ్రమైనదృష్టి ఏర్పడనివాళ్లు అట్లు చెప్తారు. ఇండియా తన స్వాతంత్ర్యాన్ని అనుస్యూతమైన ఒకవిధానాన్ని అనుసరించి సాధించింది. అందులో కొన్ని నష్టాలు, కొన్ని లాభాలు వున్నాయి. అయితే అనష్టాలకన్నా లాభాలు అధికంగా వున్నాయి. మన ఉద్యోగి బృందం వుంది. నిజానికి ఈ ఉద్యోగివర్గం అన్ని పనులు నాకు నచ్చవు. అయితే సమర్థమైన ఈ ఉద్యోగి బృందంవల్ల ఈ ఏడు సంవత్సరాల కాలంలోను మనం గడించిన లాభం అమితంగా ఉంది. మన చుట్టూ చాలా దేశాలు ఉన్నాయి. సమర్థమైన ఉద్యోగిబృందంలేని బాధలు వాటు ఎట్లా అనుభవిస్తున్నారో మనం దూరంగానే ఉన్నాం అన్నారు. ఇప్పుడు ఈ బిల్లు మనం యెదురొక్కంటు న్న కొన్ని కొన్ని కష్టాలను తొలగించడానికి పనికి వస్తుందని, ఇందువల్ల ఎవరు గాని బాధకు లోనుకావడం అంటూ వుండదని వివరించారు. అనంతరం సభివారు బిల్లును 802-5 ఓట్లతో ఆమోదించారు.

రాజ్యసభలో క్రిమినల్ లా సవరణపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: నేడు రాజ్యసభలో తిరిగి క్రిమినల్ చట్టం (సవరణ) బిల్లునుగూర్చి చర్చకొనసాగినప్పుడు మాట్లాడినవారిలో ఒక్క సభ్యుడుతప్ప తక్కిన వారంతా ఈ బిల్లును తెగనిందించివేశారు.

ఆ ఒక్క సభ్యుడు పి. ఎస్. పి. అయిన శ్రీ ఎస్. ఎస్. ద్వివేదీ. ఇప్పుడు డా॥ కట్జూ హోంమంత్రిగా కేరుగా పట్టి ఈ బిల్లును తిరిగి చర్చించడం బాగావుంటుందనీ ఆయన అన్నారు. ఆయన అభిప్రాయంలో డా॥ కట్జూ పోలీసురాజ్యాన్ని నిర్మించడానికి ఎత్తువేసేమనిషి. ఇప్పుడు కాంగ్రెసు వారుగూడా సోషలిస్టు పద్ధతిని సమాజ నిర్మాణం జరిపించడానికి ఆమోదిస్తున్నారు. కాబట్టి ఆ దృష్టితో సభ్యులు దీన్ని పరిశీలించాలి అని ఆయన కోరారు.

ఈ సభలో నేడు జి. ఎస్. కపూరు కాంగ్రెస్ సభ్యుడు లోక్ సభవారు ఇందులో చేసిన మార్పులను పురస్కరించుకొని, కమిటీ పద్ధతులను పునః ప్రభుత్వం విచారణచేయవలసివున్నదన్నారు.

ఇందులో పరుగుపుట్టడానికి సంబంధించివున్న అంశాలకు సుల్తేర్ అహ్మద్ (కాం) శ్రీ ఎస్. ఎన్. మజుందార్ (కాం) శ్రీ హెచ్. పి. సక్సేనా (యూనా) శ్రీ ద్వివేదీ (ప్రసో) వక్తృత్వాలు వినుర్చినారు. శ్రీ కపూరాలం బలపరచారు. దీన్ని గూర్చి ఇంకా చర్చ ఖాళీకొనలేదు. [illegible]

మధ్యభారతలో నాయకత్వం

గ్వాలియర్, ఏప్రిల్ 12: మధ్యభారత్ ముఖ్యమంత్రి మిశ్రాలాల్ గంగ్వాల్ తనపదవికి రాజీనామా ఇచ్చినట్లూ, కొత్తమంత్రి వర్గం ఏర్పడే వరకూ పనిచేస్తూ ఉండవలసిందని రాజప్రముఖ్ ఆయన్ని కోరినట్లూ తెలుస్తున్నది. అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీకి నాయకుడుగా ఏప్రిల్ 2 న రేడియో శాఖత్ సుల్ తైన్ ఎన్నిక అయినందువల్ల ఈయన రాజీనామా అవసరమవుతున్నది.

తైన్ గారికి ఇంకా రాజప్రముఖ్ దగ్గరినుంచి ఆహ్వానం రాలేదు.

ఇదివరలో శాఖత్ సుల్ తైన్ ముఖ్యమంత్రిగా ఉండగా మిశ్రాలాల్ గంగ్వాల్ పార్టీ నాయకుడుగా ఎన్నిక కావటం, దానిమీద తైన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వటం జరిగింది.

మైసూరు మంత్రికి బెదిరింపు

బెంగుళూరు, ఏప్రిల్ 12: కోడీలు ఇనాముల రద్దువంటి కొన్ని భూదాన స్కీములను గనక ప్రభుత్వపెట్టి పట్టాయితే ప్రాణాలు తీసేస్తామనితమను బెదిరిస్తూ ఊరూ పేరూలేని ఒక ఉత్తరం తమకు వచ్చినట్లు మైసూరు రెవిన్యూమంత్రి కడిదల్ మంజప్పగారు ఒకసభలో మాటాడుతూ చెప్పడం జరిగింది. ఇటువంటి బెదిరింపులకు రాష్ట్రప్రభుత్వం జడియదనీ, చేపట్టిన కార్యాన్ని చేయించి తీరుతుందనీ చెప్పారు. భూమి సంస్కరణలను సాధ్యమైనంత త్వరలో అమలుపరచబడలసిందిగా ప్రధాని నెహ్రూగారున్నూ, ప్లానింగు కమిషనున్నూ రాష్ట్ర ప్రభుత్వానికి జ్ఞాపిసినట్లుకూడా ఆయన తెలియజేశారు.

నగరి, ఏప్రిల్ 11: నగరి, వారాయణవనం జిల్లాకు డెవలప్మెంటు కమిటీ సమావేశం నిన్న మధ్యాహ్నం ఎలకొటూరు గ్రామంలో కె. ఆర్. కరూర స్వామిశెట్టిగారి అధ్యక్షతనను జరిగింది.

రైలురవాణా కాందిశీకవలసలపై ఖన్నా మీర్జాల ఏకీభావం

అల్పసంఖ్యాకులకు ధైర్యం కల్గించ ప్రయత్నించాలని నిర్ణయం

కరాచీ, ఏప్రిల్ 12: భారత పునరావాసశాఖ మంత్రి మెహర్ చంద్ ఖన్నా, పాకిస్తాన్ దేశీయాంగ మంత్రి జనరల్ ఇస్కందర్ మీర్జాలు చర్చించిన అన్ని విషయాలలోనూ సంపూర్ణ ఏకీభావం కుదిరినట్లు నేడు ప్రకటించారు.

వీరు చర్చించిన అంశాలు: (1) ఒక దేశంనుంచి ఇంకో దేశానికి వలస వెళ్ళటం (2) రెండు దేశాల మధ్యా రైళ్ళ రాకపోకలు, ప్రయాణ సౌకర్యాలు అభివృద్ధిచేయటం. (8) తూర్పు పాకిస్తాన్ నుంచి అల్పసంఖ్యాక వర్గాల వారి నిష్క్రమణ.

రెండు దేశాల మధ్యా ప్రయాణాలు ఆటోచిక్కులులేని విధానాలు పద్ధతి అదనంగా తనిఖీస్థలాలు యేర్పరచటం మార్గాలు నిర్దేశించటం ద్వారా సులువుచేయటానికి ఉభయ సంత్రులూ అంగీకరించారు పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దున రెండు నిర్దిష్ట మార్గాలు ఏర్పరచటానికి ఒప్పుదల కుదిరింది. ప. పాకిస్తాన్ నుంచి భారత దేశానికి రైళ్ల రాకపోకలు తిరిగి యేర్పరచే విషయమూ, పశ్చిమ బెంగాలు నుంచి అసాముకు తూర్పు పాకిస్తాన్ ద్వారా రైళ్ళు నడపడము గురించి కూడా చర్చించారు.

తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక ప్రజలు అక్కడినుంచి వెళ్లిపోకుండా వీలైనంత త్వరలో వారికి 'ధైర్యం' కలిగించాలని ఒప్పుకోవటమైంది. వారియోగక్షేమాలూ, భద్రతకూ పూర్తి సంరక్షణ వుంటుందనీ, తిరిగివచ్చేవారిని వారిఇళ్ళకు చేర్చి, వారి ఆస్తిపాస్తులు వారికి తిరిగి అప్పగించబడతవని పాకిస్తాన్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. అని ఆప్రకటనలోవుంది.

రైళ్లరాకపోకలు పునః ప్రారంభం

భారత పాకిస్తాన్ మధ్య జాతీయ రైలుమార్గాలలో రాకపోకలు తిరిగి ప్రారంభించటానికి ఈ ఉదయం జరిగిన మంత్రివర్గాలు సమావేశంలో నిర్ణయించారు. దేశవిభజన జాతీయం ఈ మార్గాలు బంధమైపోయాయి. ఈ మార్గాలలో తూర్పు మార్గాలలో రేపు జూన్ 1 నుంచీ ప్రయాణాలు ప్రారంభమవుతాయి. వాటిలోపల పశ్చిమ మార్గం విషయం దరిమిలా నిర్ణయిస్తారు.

తూర్పు పాకిస్తాన్ ద్వారా కల్కత్తా నుంచి అసాము పడమర రవాణా మే 10 నుంచీ ప్రారంభం కాగలదు.

రాజస్థాన్ నుంచి సింధుకూ, ఖోరాజ్ పూర్ నుంచి గండసింగ్వాలా మధ్యగల రెండుమార్గాలూ జూన్ 10 న తెరుస్తారు. కలకత్తా నుంచి పశ్చిమ లాహోర్‌కు రైలును నడపటం ఎప్పుడు ప్రారంభించాల్సిందీ తర్వాత నిర్ణయిస్తారు. అమృత్సర

ప్రకటన

ఏప్రిల్ 14-వ తేది సౌర సంవత్సరాది యగుటచే మా కార్యాలయమునకు సెలవు. కాన 15-వ తేదీగల పత్రిక వెలువడదు మేనేజరు.

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్ సం॥ చైత్ర బ॥ సప్తమి 1955 సం॥ ఏప్రిల్ 14 గురువారం సూ॥ సప్తమి రా 8-40 పూటా పూర్తి నక్షత్రం 15-4 ల 16-51 కు. బు॥ అష్టమి ఏప్రిల్ 15 శుక్రవారం సూ॥ అష్టమి రా 8-18పూటా 7-26 నక్షత్రం 15-48 ల 17-27 వ.

ఆంధ్రపత్రిక
ఒక చేతుని యుపరింపక
[illegible]
[illegible]
(మహారాష్ట్రము)
శ్రీ శుభకృత్ సం॥ చైత్ర బ॥ సప్తమి
గురువారం

ఆంధ్రమంత్రివర్గ కార్యవిధానం

ఆంధ్ర మంత్రులు వారి కార్యాలయాలను తెలుసుకొని, కర్తవ్యాన్ని గుర్తించి రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలపై మనస్సు అగ్నంచేసి పనికి పూనుకొన్నారు. ముఖ్యమంత్రి [illegible]రెడ్డిగారు ఇంత వరకు [illegible] కార్యక్షేత్రం నుంచి [illegible]రు. ఇతర మంత్రులు [illegible] ప్రాంతాలు మారి రేపు [illegible] మంత్రివర్గమంతా వేళంలో [illegible] రాజధాని [illegible] మంత్రులు చేసిన [illegible] రాష్ట్ర [illegible] మంత్రుల [illegible] కొన్ని [illegible] మంత్రివర్గాన్ని ఏమ[illegible] అభినందింప వలయును. [illegible] మంత్రి కళా వెంక[illegible]గారు, సహకార శాఖా మంత్రి కంజీవయ్యగారు, [illegible] మంత్రి చంద్రమౌళి [illegible] చేసిన విజ్ఞప్తులను రాష్ట్ర [illegible] అందరూ పాటించాలి. [illegible] వారికై వారే తమ ప్రాంత అభివృద్ధికి పూనుకుంటే ప్రభుత్వం కూడా సహాయపడి పని త్వరగా పూర్తి కావడానికి సకల విధాల [illegible] చేస్తుందని వీరు [illegible] ఇచ్చారు. ద్వితీయ ప్రణాళికలో చేర్చవున్న పథకాలను అమలు చేయడానికి [illegible] కూడుపందల కోట్ల [illegible] అవసరమౌతుం[illegible]. ఇతర మంత్రులు [illegible] ప్రాంతాలు మారి రేపు [illegible] మంత్రివర్గమంతా వేళంలో [illegible] రాజధాని [illegible] మంత్రులు చేసిన [illegible] రాష్ట్ర [illegible] మంత్రుల [illegible] విషయంలో

వివిధ ఉత్పత్తి రంగాలలో ఉత్సాహకరమైన పెరుగుదల

ప్రథమ ప్రణాళిక వలుగోవర్షిక నివేదికలోని వివరాలు

న్యూఢిల్లీ, ఏప్రిలు 12: 1954 సెప్టెంబరులో ప్రణాళికను అనుసరించి అభివృద్ధి పథకాలను అమలుపరచడానికి అయిన ఖర్చును, సాధించిన ఉత్పత్తి ప్రమాణాలను పరిశీలించే ఈ కాలంలో 1953-54 లో వార్షిక వ్యయం ఎక్కువగా అభివృద్ధి కార్యక్రమాలపై ఖర్చు పెట్టబడినట్లు. ఉత్పత్తి వ్యయభారం గూడా మెరుగుగా వున్నట్లూ ప్రణాళికను కమిషనువారు నేడు పార్లమెంటు వారి చేసిన ఒక నివేదికలో పేర్కొన్నారు. ఈనివేదికను ఈ కమిషను ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారిగారు రచించారు.

పంచవర్షప్రణాళిక అమలు జరుగుతున్న ఈ రెండవ సంవత్సరంలో జరిగిన మూడు సంవత్సరాలకన్నా బాగా జరిగినదని ఆయన ఇందు పేర్కొన్నారు. మొదటి రెండుమూడు సంవత్సరాలలోను రాష్ట్ర ప్రభుత్వాలు కొంతిమందికొడిగా వ్యవహరించే పాయి. కాని ఇప్పుడు ఈరెండవ సంవత్సరంలో గట్టిగా పనిచేస్తున్నాయి. అదికాక ప్రజలు గూడా పూర్వం కన్నా ఇప్పుడు ఈ పంచవర్షపు పథకాలలో ఎక్కువ శ్రద్ధను చూపిస్తున్నారు. ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇట్లు ప్రజలకు వారికి కలలో విశ్వాసం కుదిరినట్లు గూడా వ్యక్తం అవుతున్నదని శ్రీ కృష్ణమాచారి ఈ నివేదికలో పేర్కొన్నారు.

రాష్ట్రాల్లో మందగతి

పూర్వాంకన్నా యిప్పుడు అంటే 1954 ఏప్రిల్ సెప్టెంబరులమధ్య పాధించిన విశేషాన్ని గురించి ఉపపత్రికలను జాపడానికి ఆయన అభివృద్ధివ్యయంలోను, ఉత్పత్తి పాధనలలోను కల్పించిన హెచ్చు ప్రమాణాలను ఇందులో ఉట్టంకించారు. రాష్ట్రాలలోమాత్రం సేద్యపునీటి సప్లయి, రోడ్లు మొదలైన పథకాల విషయమై తీసికంటిగా ఖర్చు పెటలేదని మాత్రం అంగీకరించారు. ఇక అభివృద్ధి ఖర్చుల క్రింద 1952-53 వార్షికాన్ని 1953-54 లో 70 కోట్ల రూపాయలు ఎక్కువ ఖర్చు అయినాయి. 1954 55 లో [illegible] పంచవర్షంకన్నా 200 కోట్ల ఎక్కువగావుంది. [illegible] 1953-54 లో [illegible] పంచవర్షంకన్నా 5 లక్షల ఎక్కువగావుంది. 1954-55 [illegible] 1953-54 వార్షికానికి తేడా [illegible] వుండకపోవచ్చునని [illegible] ప్రతి, జనుము, [illegible] మొదలైన పంటలవిషయంలో వ్యవసాయాధికంగా ఏర్పడ పెరుగుదల కన్పిస్తుంది. ఇక పరిశ్రమలలో [illegible] పారిశ్రామికోత్పత్తి సూచ్యంకం క్రిందటి సంవత్సరంకన్నా 11.8 ఎక్కువగా వుందని 1954-55 సెప్టెంబరు ఈ సూచ్యంకం పరిమాణాన్ని చేరుకుంది. 152.4 వరకు పెరిగింది. అంటే ప్రభుత్వ యాజమాన్యంలో వున్నట్టి నిప్పై పేటు రంగంవాళ్లి చేతుల్లో వున్నట్టి పరిశ్రమలు గట్టి పనిచేస్తున్నాయని తేలుతోంది. ఈ కాలంలో సెంట్రల్ ఫ్యాక్టరీలో ఒక లక్ష 88 వేలటన్నుల అమ్మోనియం పల్చేటు ఉత్పత్తి అయింది. హిందూస్థాన్ షిప్ యార్డు రెండు పెద్ద ఓడలను నిర్మించారు. ఇంకో ఓడను నిర్మించబోతున్నారు. చిత్తరంజన్ కర్మాగారంలో 68 రైలు ఇంజను తయారైనాయి. ప్రభుత్వ యాజమాన్యంలో తీసికున్న పరిశ్రమల్లోగూడా పని జోరుగా సాగుతోంది.

వ్యవసాయపు నీటిసప్లయ్

వ్యవసాయానికి నీటిసప్లయి విషయంలో గూడా పని బాగానే జరిగింది. విద్యుదుత్పత్తి గూడా బాగానే వుంది. 1954 మార్చిలో పెద్ద, చిన్న ప్రాజెక్టులక్రింద మొత్తం 28 లక్షల ఎకరాలు పారులోకి వచ్చాయి. 1954 సెప్టెంబరు వాటికి 89 లక్షల ఎకరాలకు నీటివసతి సమకూర్చబడింది. ఇక విద్యుత్తు విషయంలో 1954 మార్చి వాటికి మొత్తం సప్లయి 4 లక్షల 50 వేల కిలోవాట్లుగా వుంది. ఇక ఈ పంచవర్షం అది 6 లక్షల 29 వేల కిలోవాట్లకు పెరగవచ్చునని అంచనా వున్నారు. ఇది కాక ఈ మార్చి నెలాఖరుకు ఇంకో 75 వేల కిలోవాట్లు విద్యుత్తును సప్లయి చేసి ప్రాజెక్టులు పని ప్రారంభిస్తాయి. అట్లాగే మరో 10 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.

ఈ కాలంలో రోడ్లనిర్మాణంగూడ చురుకుగానే సాగింది. 80 కోట్ల రోడ్లు వేశారు. ఇప్పుడున్న రోడ్లలో 884 మైళ్లు బాగుచేశారు. 5 పెద్దవంతెనలు కట్టారు. ఇప్పుడు రోడ్లను బాగుచేయడానికి, దానికి 10 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక కార్యక్రమాన్ని విడుదల చేశారు.

నిరుద్యోగ సమస్య

విద్యారంగంలో చేసిన కృషి సమస్య ప్రభావం పెట్టడానికి గట్టి కృషి జరుగుతోంది. దరువుపన్నవారిలో నిరుద్యోగాన్ని తొలగించడానికి గాను ఏకోపాధ్యాయ పాఠశాలను పెట్టడానికి కేంద్రం రాష్ట్రాలకు 8 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ మొత్తంతో రాష్ట్ర ప్రభుత్వాలు 61 వేల మందిని ఉపాధ్యాయులనుగా, 2 వేల మందిని పాఠశాల విద్యాసేవకులనుగాను నియమించవచ్చు. సాంకేతిక, వృత్తి విద్యారంగాలలో మంచిఅభివృద్ధికన్పిస్తున్నది. 1954 సెప్టెంబరులో 14 ఇంజనీరింగు సంస్థలను అభివృద్ధిచేసి, పెద్దవి చేశారు. విశ్వవిద్యాలయాలలో వే శాస్త్ర పరిశోధనలు అవ్వడటానికి బాగా తోడ్పడేందుకు గాను కేంద్రం వాటికి సహాయం చేస్తున్నది.

ఈ సమీక్ష ఏ కొలతన్ని బట్టి జరుగుతున్నదో, ఆ కొలతలో మత రేయాగ్యాధి విషయం కొన్ని క్రమాలు. ఇతర ప్రధానమైన సంబంధ కార్యక్రమాలుగూడా బాగా జరిగాయి.

తండియార్పేట వద్ద దోపిడి యత్నం

కాల్పులవల్ల ఒకని మృతి

మద్రాస్, ఏప్రిల్ 13: తండియార్ పేట రైల్వే సేపుక్ ఆవరణలో ఒక సంపు గుడ్సుబండి పిట్టెలోని చేసుకొనగ కొయ్యముక్కలను ఎత్తుకు పోవటానికి ప్రయత్నించగా కాపలా వున్నవారు కాల్పులు జరుపవలసి వచ్చింది. సంపులో ఒకడు కాల్పులకు గురిఅయి చనిపోయాడు.

ఈ గుడ్సు పెట్టె మరమ్మతు నిమిత్తం ఈ ఆవరణలో వుంచబడింది. ఇవ్వాళ్ల ప్రొద్దున సుమారు 20 మంది వచ్చి అందులోని మూటలు ఎత్తుకుపోవ ప్రయత్నించారు. కాపలా వున్నవళ్ళు అటకాయించగా సంపులోని ఒకడు కత్తి మాపి పారుపోవాలని బెదిరించాడు. మరికొందరు రాళ్ళు రువ్వారు. ఆ మీదట ఆత్మ సంరక్షణార్థం కాపలావాడు కాల్పులు జరిపాడు సంపులో ఒకడు చనిపోగా మిగతా వారు పరారీయారు. పెద్ద పెద్ద పోలీసు అధికారులు-దర్యాప్తు సాగిస్తున్నారు

'మేం దిష్టిబొమ్మలుకామని ఋజువు చేసుకున్నాం'

గత మంత్రివర్గ విజయాలపై శ్రీ సంజీవరెడ్డి సమీక్ష

కృష్ణాజిల్లాకు మంత్రిమండలిలో స్థానం ఇచ్చేది ముఖ్యమంత్రేనని సలహా

(ఆంధ్రపత్రిక విలేకరి)

బందరు, ఏప్రిల్ 11: నేను ప్రాంతీయ దురభిమానంతో పనిచేస్తానని కొందరంటారు. కాని నేనక నేనుపుప ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కృష్ణా జిల్లాకు తెలంగాణాంధ్రాలు అంతే గాదు. యీ కృష్ణా జిల్లావాసులు రెండవసంట యిచ్చినవరకు ఎరగరు. కాని తుంగభద్ర రిజర్వాయరునుంచి అదనంగావున్న నీటిద్వారా యీ ఏడాది 5 లక్షల ఎకరాలకు యీ జిల్లాలో నీరు రెండవపంటకు అందించ గలిగాము. ఇది నా ప్రాంతీయ దురభిమానాన్ని ఋజువు చేయగలదా? కర్నూలులో రాజధాని నేను కాదు ఏర్పరించినది కాని అందరు ఆమోదించిన విధంగా యాన్ని కొందరు మార్పించ ప్రయత్నించినపుడు మేము దిష్టిబొమ్మలం కాదని ఋజువు చేసుకున్నాం. ఏదో ఒక సమస్యపై అగ్ని పర్వతంకుండా రగులుతుంటే పత్రికలను కొందరు ప్రజలను పరిచేయాల్సిన బాధ్యతిప్రజా నీకంపై వున్నది." అని ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు నిన్న హాయింత్రం మున్సిపల్ పార్కులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు, శ్రీ తుమ్మల వెంకట కృష్ణారావు, నిన్నంటే పమిడే శ్వరరావు గారు తిదితిరులు విజయవాడ నుంచి నిన్న సాయింత్రం కారులో ఇక్కడికి వచ్చారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాళ్ళపల్లి అచ్యుతరామయ్య, మునిసిపల్ చైర్మన్ శ్రీ కళ్ళపల్లి సుబ్రహ్మణ్యం గార్లు తిదితిరులు స్వాగతమిచ్చారు. మంత్రిని మున్సిపల్ పార్కు వద్దకు తీసుకొని వెళ్లారు. శ్రీ అచ్యుత రామయ్యగారు స్వాగతమిచ్చారు. సభకు శ్రీ తుమ్మల వెంకట కృష్ణారావు అధ్యక్షతవహించారు. శ్రీ గుర్రజాడ రాఘవశర్మగారు సభ్యులు చదివారు. వివిధ సంఘాల వారు మంత్రిని పూలమాలలు లంకృతులగావించారు. జిల్లా యువజన సంఘం తరపున శ్రీ తిమ్మాబత్తుల లక్ష్మీనరసయ్యగారు సమ్మానపత్రం చదివారు. శ్రీ చదలవాడ పిచ్చయ్యగారు మాట్లాడుతూ కాంగ్రెసును గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞత తెల్లడించారు.

శ్రీమళ్లిపూడి రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ మనుకటి మంత్రివర్గంతో చాలా సార్లు తాము ఏకీభవించ లేకపోయామనీ, అప్పుడు ప్రాంతీయాభిమానాలు ప్రముఖంగా పనిచేశాయనీ, నేటి ప్రభుత్వంలో అలాంటి వాటికి అవకాశం ఉండదని తాము శిస్తు వాగ్దానమనీ అన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ ఎన్నికలైనవి గనుక యీ ప్రజల తమ దృష్టిని నిర్మాణాత్మక కార్యక్రమాలజైపు మళ్లించాలని కాంగ్రెసు సంస్థను శక్తివంతం చేయాలని పుర్బోధించారు. లాగడ తప్పులు చేసి, ఫలితాలు అనుభవించామనీ, కాని ఈసారి వ్యక్తుల భేదాలు లేకుండా కాంగ్రెసు నే గలిపించాలనీ, గత మంత్రివర్గం 18 మూలాలలోను చేసిన మంచి పనులవల్ల ప్రజలకు కొంత నమ్మకం చిక్కడమే దీనికి కారణమనీ అన్నారు. కృష్ణా రోడ్డు వంతెన మనుకటి మంత్రివర్గం చేసిన గొప్ప పనులలో ఒకటన్నారు. తిరాత్రి తుంగభద్ర రిజర్వాయరునుంచి కక్షలు ఎకరాలకు రెండవ పంటకు నీరుయివ్వడం మరొకటన్నారు. యిదే మాన్నే తిమకు ప్రాంతీయ దురభిమానం వున్నట్లు ఎలా ఋజువు కాగలదో అర్థం కావడం లేదన్నారు. కర్నూలు రాజధాని నిర్ణయం తాము చేసిందికాదనీ దానిని మార్చించాలని మాన్నేమాత్రం తాము దిష్టిబొమ్మలుగ కాదని ఋజువు చేశామనీ చెప్పారు. ఏదొక సమస్యపై అగ్ని పర్వతంకుండా రగులుతుంటే పత్రికలను, కొందరు వ్యక్తులను పరిచేయాల్సిన బాధ్యత ప్రజా నీకంపై వున్నదన్నారు. "మంత్రివర్గంలో కృష్ణాజిల్లాకు ప్రాతినిధ్యం కావాలని అకరు పద్యం చదివారు. మీరంతా చప్పట్లు కొట్టారు. ఇప్పే వాకు సంతోషమే. కాని ఇచ్చేవాడని చెను కొదు గదా!" అన్నారు.

తోట ఎకరాలకు నీటి వసరులు సమకూర్చడానికి చిన్న, పెద ప్రాజెక్టులు సిద్ధంగా వున్నవనీ, కాని నిర్ణీత పథకాల ప్రకారం వీటిని అమలుపరచాల్సి వున్నదనీ చెప్పారు. దీని పునర్నిర్మాణ కార్యక్రమాలు వివరించుచూ యిని మధ్యకాలి వ్యయాన్ని మార్చివేస్తున్నవన్నారు.

వచ్చే ఐదేళ్లలో మంత్రివర్గం ఏయే పనులు చేయగలదో చెప్పే అర్హత ఒక్క ముఖ్యమంత్రికే వున్నదన్నారు. గడచిన దానిని గూర్చి మాత్రం తాము చెప్పగలమన్నారు, అయినా అది పాతచరిత్ర కాబట్టి, ప్రస్తుతం ప్రజలు కాపవసభ్యులకు తిమ అవసరాలు నివేదిస్తూవుండాలని సూచించారు.

శ్రీ కొల్లిపర వెంకటరమణయ్య పాయుడుగారు మాట్లాడుతూ బందరు అవసరాలను, రేవుఅభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు కొన్నిటిని యిక్కడకు తరలించడం, నున్నగు వాటిగురించి చెప్పారు.

శ్రీ గుండేలి వెంకట కృష్ణారావు గారు బందరును అభివృద్ధి చేయవలసిన పద్ధతుల గురించి మంగినపూడి పట్టణాభివృద్ధి పథకాలు అమలు పరిచారని మంగళగిరిలో జిల్లా కాంగ్రెసు సంస్థలు సమావేశమైన సందర్భంలో శ్రీ సంజీవరెడ్డిగారు, తదితరులు పాల్గొన్నారు.

పాక్ మంత్రిమండలి అవసర సమావేశం

ఫెడరల్ కోర్టు తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితిపై చర్చ

కరాచీ, ఏప్రిల్ 12: గవర్నర్ జనరల్ మార్చి 27 న చేసిన అశాంతిధి కారాల స్వీకారంప్రకటనలోని రెండవ భాగం రాజ్యాంగ పరిషత్తు చేసిన 95 చట్టాలను పంచర్చించి అంతరాయం నెల్లదని ఫెడరల్ కోర్టు ఇవ్వాళ్ల చేసిన నిర్ణయంవల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించేందుకు ఈసాయంత్రం గవర్నరు జనరలు ఇంట్లో మంత్రిమండలి అత్యవసరపరి సమావేశం జరిగింది.

లాహోర్, రావల్పిండీలు వల్లివున్న ఆర్థికమంత్రి చౌధరీ మహమ్మద్ అలీ, [illegible] మంత్రి జనరల్ మహమ్మద్ అయూబ్ ఖాన్‌లను పంపదింపులకు గాను అత్యవసరంగా రమ్మని కరాచీ వాలు వెళ్లారు. పాక్ పంజాబు గవర్నర్ ఎం. ఎ. గుర్మానీకూడా వెంటనే రావలసిందని కబురు చేశారు.

ఫెడరల్ కోర్టు ఉత్తరువు దృష్ట్యా ప్రభుత్వం ఏమి చెయబోయేదీ కిలో యెలుండో ప్రకటిస్తానని తెలిపింది.

నేటి మంత్రిమండలి సమావేశంలో రాజ్యాంగాన్ని ఆమోదించే విషయంలో తప్పించడం గురించి చర్చించినట్లుగాకి పనేమీ లేదు వారిద్వారా తెలిసింది. ఉపాధ్యక్షునకు కొందరు మంత్రులు వ్యతిరేకత చూపారట.

ఇటలావుండగా కొత్త రాజ్యాంగ పరిషత్తును ఏర్పరచేందుకు ప్రయత్నాలు త్వరితగతిగా జరుగుతాయని అధికారవర్గాలవారన్నారు. పరిషత్తుకు పార్లమెంటుతత్వరలో ఎన్నికలు జరుగుతాయని గవర్నరు జనరలు గత అక్టోబరు 24 న చేసిన ప్రకటనలోనే వెల్లడించి వున్నారు.

ఫెడరల్ కోర్టు రాష్ట్రాలలో గవర్నరు పరిపాలనకు సంబంధించిన 92 ఎ సెక్షన్ కూడా చెల్లదనీ దని నిర్ణయించినందున సింధు తూర్పుపాకిస్తాన్‌లలో ఎర్పడనున్న పరిస్థితిని గురించి కూడా అలోచిస్తున్నట్లు తెలిసింది.

సింధు ప్రదేశపు నీటిపై డిటెన్షన్ ఉత్తరువుల ఉపసంహారం

కరాచీ, ఏప్రిలు 12: సింధు ప్రభుత్వము నేడు మాజీ ముఖ్యమంత్రులు పీర్జాదా అబ్దుస్ సత్తార్, పీర్ ఇలాహీ బక్స్, కాజీ ఫజలుల్లాలపైగల డిటెన్షన్ ఉత్తరువులను ఉపసంహరించింది. అయితే ఒకరూపం రోజులపాటు వారిని సింధురాష్ట్రంనుంచి బహిష్కరించింది.

తొంది. దరువుపన్నవారిలో నిరుద్యోగాన్ని తొలగించడానికిగాను ఏకోపాధ్యాయ పాఠశాలను పెటడానికి కేంద్రం రాష్ట్రాలకు 8 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ మొత్తంతో రాష్ట్ర ప్రభుత్వాలు 61 వేల మందిని ఉపాధ్యాయులనుగాను, 2 వేల మందిని పాఠశాల విద్యాసేవకులనుగాను నియమించవచ్చు. సాంకేతిక, వృత్తి విద్యారంగాలలో మంచిఅభివృద్ధికన్పిస్తున్నది. 1954 సెప్టెంబరులో 14 ఇంజనీరింగు సంస్థలను అభివృద్ధిచేసి, పెద్దవి చేశారు. విశ్వవిద్యాలయాలలో వే శాస్త్ర పరిశోధనలు అవ్వడటానికి బాగా తోడ్పడేందుకు గాను కేంద్రం వాటికి సహాయం చేస్తున్నది.

ఈ సమీక్ష ఏ కొలతన్ని బట్టి జరుగుతున్నదో, ఆ కొలతలో మత రేయాగ్యాధి విషయం కొన్ని క్రమాలు. ఇతర ప్రధానమైన సంబంధ కార్యక్రమాలుగూడా బాగా జరిగాయి.

పెసిఫిక్‌లో రేడియో కిరణ కాలుష్యం

అమెరికన్ అణుశక్తి ప్రవీణుల ధృవీకరణ

టోకియో, ఏప్రిల్ 12: గత వసంతకాలంలో బికినీద్వీప హైడ్రోజన్‌బాంబు పరీక్షలు జరపడంవల్ల రేడియో కిరణాలు ప్రసరించి ఫెసిఫిక్ మహాసముద్ర జలాలు కలుషితమైనవని జపాన్ శాస్త్రజ్ఞులు చేసిన నిర్ణయాలను అమెరికన్ ప్రవీణులు ఈ వేళ ధృవపరిచారు.

విసృతి అగాధ సముద్రప్రాంతాలలో నీటిలోను మొక్కలలోనూ, జంతుజాలంలోనూ రేడియో ప్రసార కాలుష్యం ఇంకా మిగిలి వున్నదనీ, అమెరికన్ ప్రవీణులు కనుగొనిన విషయజాలం జపాను శాస్త్రజ్ఞుల నిర్ణయాలకు అనుగుణంగా ఉన్నదనీ అమెరికన్ రాయబారవర్గ ప్రకటన తెలుపుతున్నది.

ఐనప్పటికీ కాలం గడవడంవలనూ సముద్ర జలం శిలో కలవడంవల్లనూ ఉపద్రవ మేమీ లేదనీ, రేడియో కిరణ శక్తి క్షీణించిందనీ ప్రకటన తెలుపుతున్నది.

అణుశక్తి కమిషను ప్రవీణులు ఆర్గురు ఈ పరిశీలన కొనసాగించారు.

ఆంధ్ర ప్రభుత్వపు శిల్పి

కర్నూలు, ఏప్రిల్ 12: హైదరాబాదు ప్రభుత్వ ఉపవాస్తు శిల్పకారుడుగా ఉన్న విన్నస్ జాకోబ్ గారిని ఆంధ్ర ప్రభుత్వ వాస్తు శిల్పకారులుగా (సలహా) రెండు సంవత్సరాలపాటు నియమించారు.

గుంతకల్లు సూలు మిల్లు

మిల్లు కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ బి. వి. ఆర్. రెడ్డిగారి నాయకత్వాన ఒక రాయబారవర్గంవారు సహకారశాఖా మంత్రి శ్రీ సంజీవయ్యగారిని కలసికొని, గుంతకల్లు సహకార వస్త్రపరిశ్రమలు జనరల్ మేనేజరుగారిని మరికొంత కాలంపాటు అదే పదవిలో వుంచాలని కోరారు.

శ్రీ రాఘవరెడ్డి

మదరాసు, ఏప్రిల్ 18: ఆంధ్ర సాంకేతిక సంస్థల ఇన్‌స్పెక్టరు శ్రీ ఏ. రాఘవరెడ్డిగారు ఏప్రిల్ 15 వ తేదీ రాత్రి కొంత మెయిలులో అవంతిపురంవెళ్లి, 16 వ తేదీ అక్కడ ఉండి 18 వ తేదీని మదరాసుకు తిరిగి వస్తారు.

మదరాసు, ఏప్రిల్ 18: యస్. కే. పి. డి. ధర్మసూ యాజమాన్యమున కొత్తవారు ఒకరు ఏప్రిల్ 15 వ తేదీ పా॥ 5 గం. శ్రీ దాన ఆదిలక్ష్మి వారాయణ భాగవతులు, ద్రౌపది స్వయంవరం కాలక్షేపం జరుపుతారు.

సభలు-సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర ప్రజాసోష్య శాఖ మేస్త్రీల సంఘ కార్యవర్గ సమావేశం తేనాలిలోని వుప్పు బజారులో వున్న శ్రీ వంకర వెంకటప్పయ్యగారి పత్రం లో యీనెల 17 వ బదుగుతుందని ప్రభాత కార్యదర్శి కర్రి అప్పారావు గారు [illegible]

గూడ్సుబండికి 4 ప్రాణాల బలి

ఎటుమంచిలి, ఏప్రిల్ 12: బొగ్గు వాగన్ను, కర్రకన్నయ్య అనే ఇద్దరు కూలీలు మొన్నరాత్రి బోతులబండి వెనకటికొప్పాక పంచదార ఫ్యాక్టరీకి చెరుకుతోలి అర్ధరాత్రి సుమారు 12 గంటలప్పుడు తిరిగి రాయవరం వస్తుండగా ఏటికొప్పాక రైల్వేగేటువద్ద పట్టాలుదాటు సమయంలో బండిపై ఉన్న ఇద్దరూ గాఢనిద్రలో ఉండిన కారణంగా సరిగా ఆ సమయానికి కర్రీపట్నం స్టేషనునుంచి వస్తున్న ఒక గూడ్సుబండి దిభీ మని మీదడంతో బండి తునియలైపోయింది ఒక కుర్రవాడూ, ఒక బోతూ అల్లంతదూరాన ఎగిరి పడిపోయారు. ఇంకొక కుర్రవాడూ, రెండవ బోతూ ఆ దగ్గరనే చిందర వందరగా పడిపోవడం జరిగింది. వాలురు ప్రాణాలూ కూడా వెంటనే పోయాయి. వెంటనే గూడ్సుబండి ఆపి రైల్వే కొనివేలిలు కొప్పాక గ్రామ యజమానులకు తెలియపరచగా సక్కపల్లి పోలీసు స్టేషనుకు రిపోర్టు గా పంపబడింది. సక్కపల్లి డాక్టరుగారు శవాలు రెంటినీ పరీక్ష చేసినపిమ్మట యధారీతిగా పంచాయతీ జరిపిన తదుపరి అంత్య సంస్కారాలకై శవాలను బంధువులకు ఇచ్చి వేశారు.

రొంపేరు బంజర్ల పంపిణీ

మంత్రి చంద్రమౌళిగారి వివరణ

కర్నూలు, ఏప్రిల్ 13: రొంపేరు బంజరు భూముల పంపిణీ గురించి ప్రజాభిప్రాయం జాగ్రత్తగా పరిశీలించాననీ ఈ భూముల పంపిణీ గురించి ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి వస్తుందనీ రెవిన్యూమంత్రి కట్టూరి చంద్రమౌళిగారు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో నేడు అన్నారు.

రొంపేరు కింద మన్నూ మొత్తం దాదాపు ఎనిమిదివేల ఎకరాల భూమికి గాను ఇప్పటికి తొమ్మిది వందల ఎకరాలను మాత్రమే పంచడం జరిగిందని రెవిన్యూమంత్రి చెప్పారు.

ఈ భూముల పంపిణీ సందర్భంలో రాజకీయ బాధితులూ, భూములులేని పేదవారి సంగతి పానుభూతితో పరిశీలించడం జరుగుతుందని మంత్రి చంద్రమౌళిగారు హామీ యిచ్చారు.

(స్వ. వి.)

ఖమ్మం న్యాయవాదుల సంఘం

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 11: స్థానిక బార్ అసోసియేషనుకు జరిగిన ఎన్నికలలో పదవుల వెంకటరాజారామారావు గారు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షులుగా ఆర్. శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా వి. సూర్యనారాయణ, సహాయ కార్యదర్శిగా వెంకటేశ్వరరావు గారు ఎన్నుకోబడినారు. మరికొందరు సభ్యులుగా ఎన్నుకోబడినారు.

ప్రాణమిత్రునికి ప్రముఖ గ్రంథ ప్రకాశకులుచేసిన అపచారం

అప్పారావుగారి గేయసంపుటిలో గొపతంవారి రచనలు ఎలా చేరినవి?

అయ్యా,

కార్యం శీఘ్రంచదగ్గ నేరం. గతిలేని వాడు విధిలేక కడుపుకోసం దొంగతనం చేసినా, శిక్షించకతప్పదు. గ్రంథచౌర్యం చేసినవాడిని ఎవరూ క్షమించరు. క్షమించకూడదు. కలకోలం నలుపదగ్గ కావ్యాన్ని కైంకర్యం చేసేసిన కవిని కవికరించకూడదు. తంతిరాలుగా చరిత్ర చేటలకొద్దీ దుమ్మెత్తి వాడిమీదపోస్తుంది.

కీరి జుర్రకొందామని ఎవడేనా గ్రంథచౌర్యం చేసే దాన్ని క్షమించక పోయినా, అర్థం చేసుకోగలం. గానీ ఇద్దరు రచయితలు స్వర్గస్తులయ్యాక ఒకరి రచనలు ఇంకొకరివిగా అచ్చువేసే ప్రకాశకుల బుద్ధిని అర్థం చేసుకోలేం. అటువంటి అన్యాయాన్ని, అత్యాచారాన్ని వారుకావాలని తెలిసి తెలిసిచేస్తే మనం వారిని ఏమనాలి?

వయోవృద్ధులు బహుళ్ళిగంధ్రప్రకాశకులు బ్రహ్మశ్రీ వావిళ్ళ వంకటేశ్వర శాస్త్రులవారు గోమఠం శ్రీనివాసాచార్యులుగారి రచనలను గురజాడ అప్పారావుగారి రచనలుగా అచ్చువేసి ప్రకటించారా? ఎవరి రచనలు ఎవరో శ్రీశాస్త్రులవారికి తెలియకపోవడానికి వీల్లేదుగదా!

"సంపుటము, మహాకవి శ్రీ గురజాడ అప్పారావుగారి గేయములు' అనే పుస్తకాన్ని "చెన్నపురి వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారు" 1950 వ సంవత్సరంలో ప్రకటించారు. ఇది సర్వస్వామ్య సంకలితమట! ఈ పుస్తకంలోనిఅప్పారావుగారి రచనలను తిదితర ప్రచురణ కర్తలు కూడా అంతకుముందే ప్రచురించారు. "హాస్కులుయూని" అని శాస్త్రుల వారు ఎలా అనగలరు? అప్పారావుగారి అముద్రిత రచనలు మర్వెర్రిదగ్గరా దొరకనివి వీటితో కలిపి (అచ్చు) కొడితే పరిపోతుం దనుకొన్నారు కాబోలు.

ఈ పుస్తకానికి సాహిత్య పరిశోధకులు విశ్వార్థాన్ని సడిదనోలు వెంకటరావుగారు వీకిరించంటిది వ్రాశారు. అందులో ఇలా ఉంది "శ్రీ అప్పారాయ కవి రచనలున్నియు ఆంగ్లేయ భావయం దమవదింపబడి పాశ్చాత్య ఖండముల ప్రచారముగాంచిన, అని నోబుల్ బహుమతికి అర్హము కావా? ఆంధ్రదేశమున జన్మించుటవలన ఖండాంతర ప్రతిష్ఠబడియని శ్రీ అప్పారాయ కవి ప్రతిభను లోకమునకుప్రతిపరచి, గ్రంథముల నన్నింటిని ప్రకటించిన శ్రీ అప్పారాయ కవి ప్రాణమిత్రులు, శ్రీ వావిళ్ళ వెంకటేశ్వర శాస్త్రులవారికి అంధ్రలోక మెంతయేని కృతజ్ఞత చూపదగియున్నది."

వావిళ్ళవారికి ఎంతయేని కృతజ్ఞత చూపడానికి ముందు ఆంధ్రదేశం విద్యారత్నగారి మాటలను అవలు 'ఎంతయేని' సమ్మకలిగిఉండాలి వావిళ్ళవారు అప్పారావుగారి ప్రాణమిత్రులట. ఈ 'ప్రాణమిత్రుల'గురించి అప్పారావుగారు తమ డైరీలలో ఎక్కడా రాసుకున్నట్లు కనబడదు. సంగోలు సుబ్రహ్మణ్యంగారికి వ్రాసిన లేఖలో ఒక్కచోటమటుకూ "వెంకటేశ్వరశాస్త్రి వెంకటరాయశాస్త్రిగారి "ఉపా" పంపేడు" అని రాశారు. ఇప్పుడు ప్రచారంలోఉన్న కన్యాశుల్కం 1909 లో తొలిసారి ప్రచురణ అయినప్పుడు అప్పారావుగారు తమ ధన్యవాదాలను, అచ్చువేసిన ప్రస్తువాళ్ళికి తెలియబరిచారు గాని "అంతా వావిల్లనే జరిగింది" అని ఇవాళ్ల చెప్పకోనే "ప్రాణమిత్రులు" వావిళ్ళవారి ప్రపక్తిగాని వారికెందవలసిఉంటే ధన్యవాదాలను గాని చెప్పలేదం?

"తెలుగుదేశంలో సాధారణంగా గ్రంథకర్త తన పుస్తకాలు తానే అచ్చువేసుకోవాలి. అమ్ముకోవాలి. గ్రంథవిక్రయ వ్యాపారంలేదు" అని అప్పారావుగారు తొలిపలుకు వ్రాసిన కన్యాశుల్కం రెండవ కూర్పు ప్రతులు చెన్నపురి ఎస్ప్లనేడ్‌లోని వావిళ్ళ-రామస్వామి శాస్త్రులు అండ్ సన్సు వారి డిపోలో దొరుకును" అన్న ప్రకటనతప్ప ఈ ముద్రణకి వావిళ్ళవారికి మరేసంబంధంఉన్నట్లు బహిరంగంగా దాఖలాలేదు. ఆ కూర్పు కూడా పర్యవేక్షణ సంకలితమే. అయితే "గ్రంథకర్త యనుజ్ఞ లేనిదే యీ పాటకము చెప్పరును అడకూడదు" అని ఉంది. అప్పటికి వాళ్ళు లన్నీ అప్పారావుగారివే.

అప్పారావుగారి "ప్రాణమిత్రు" లైన వావిళ్ళవారు అప్పారావుగారి రచనలు ఆంగ్లంలోకి అనువదింపబడితే "నోబుల్" బహుమానం వస్తుందని 1920 లో 'ప్రకటించారే' అప్పటికి తిమ అన్నిరచనలూ అప్పారావుగారు ఆంగ్లంలోనే చేసేసిన్నవాడం వావిళ్ళవారికి గుర్తులేదు కాబోలు. అప్పారావుగారే ఆంగ్లంలో రచనలుచేస్తే వాటిని మళ్లా ఆ భాషలోకి అనువదించడం ఏమిటి?

ఒకరు ప్రయోగశాలగా రెండవవారు పరిశోధనశాలగా అచ్చువేసిన "శ్రీ [illegible] శ్రీ [illegible] అప్పారావుగారి కవితలు" అనే పుస్తకంలో (1) పంచతిరాజ సంవాదము, (2) [illegible] (3) నీలులు పుష్పిని భరించుటకై చేయు కక్కుర్తి పనులు, (4) [illegible] జన్మములలోనుండు లోపములు అనే నాలుగు రచనలు గురజాడ అప్పారావుగారి రచనలు కావు. ఈ నాలుగింటి లోనూ "శ్రీనివాస" ముద్ర ఉంది. వీటిని శ్రీ గోమఠం శ్రీనివాసా చార్యులుగారు వ్రాశారు.

శ్రీనివాసా చార్యులుగారు వ్రాసిన కమలాపహరణం అనే నాటకంలోని పాటల్లోనూ కొన్నింటికి శ్రీనివాస ముద్ర ఉంది.

ఎంతిరమ్యము, వ

పంతిబుతు సౌగ్రూజ్య మెంలి

అనే పాట కమలాపహరణం ప్రస్తావనలో నేడుంది. దీని అభిరదిరణంఇది.

ఎటుచూచిన సురువాసన
నెటుతిరిగిన ఫల పరిమళ
మెటువెడలిన సుత్పిలంబు
లింపు కులుకగా
పటుతిరవాదితిరవము
పంచబాణ కీరినంబు
మటుమీటిన శ్రీనివాస
మై నలయుచు నున్నదిగో ఎంతి॥

ఇలాగ శ్రీనివా

ఉపాధ్యాయులకు పెన్షన్

కడపసభ విజ్ఞప్తి

కడప, ఏప్రిలు 11: మద్రాసు రాష్ట్రంలోవలెనే ఆంధ్రలో కూడా ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు (పెన్షన్) ఉద్యోగానంతరం ఉపకారవేతనం ఇచ్చేపద్ధతిని అమలు జరపవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఇటీవల ఇక్కడ జరిగిన మహాసభలో కడపజిల్లా ప్రాథమికోపాధ్యాయులసంఘ కార్యవర్గం తీర్మానించింది. మహాసభానికి జి. వెంకటపతి పయ్యావారు అధ్యక్షత వహించారు.

ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు పెన్షన్ ఇచ్చేపద్ధతిని అమలు జరపాలనీ, ఏడాదికి 1,200 రూపాయలకంటె తక్కువ ఆదాయం చెల్లించేవారి పిల్లలకు నూరుశాతం రాయితీ ప్రభుత్వాన్ని ప్రకటించమని ఒక తీర్మానం చేశారు. ఈపద్ధతులను ఆంధ్రలోకూడా అమలు జరిపించవలసిందిగా ఆంధ్రప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈసంఘం వార్షిక మహాసభలు ఆగస్టులోగా కడపలో జరిపించాలనీ, ఆపనా చేశానికి ఆంధ్ర విద్యాశాఖమంత్రినీ స్థానిక శాసనసభ్యులనూ ఆహ్వానించాలనీ తీర్మానించారు.

మాతాశిశుసంరక్షణకేంద్రం

కడప, ఏప్రిలు 11: కేంద్రప్రభుత్వ పంచేయనుండలికి చెందిన కడపజిల్లా ప్రాథమికోపాధ్యాయులసంఘం ఆధ్వర్యాన కాయపోటి తాలూకా లక్కిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మాతాశిశు సంరక్షణ కేంద్రమొకటి నెలకొల్పబడింది. జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీమతి ఉషా, పరశారెడ్డి, సేవాసమాజం కార్యదర్శిని శ్రీమతి రాజంకృష్ణస్వామి, జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టరు పరమేశ్వరస్వామి మొదలయిన వారు ఆనందర్శంలో జరిగిన సభకు హాజరయినారు.

జిల్లా వైద్యశాఖాధికారి డాక్టరు యు. ఎస్. రావుగారు కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ఉపాధ్యాయసంఘ కార్యదర్శి డాక్టరు ఆర్. ఎస్. ఇస్రీగారు సభకు అధ్యక్షతవహించారు.

స్థానిక సేవాసమాజంవారు పిల్లలకు పుస్తకాలూ బట్టలూ పంచిపెట్టారు.

తూర్పుతట్టు గ్రామోద్యోగియ కార్యవర్గ సమావేశం

[illegible], ఏప్రిల్ 9: కడపజిల్లా గ్రామోద్యోగియ సంఘపు [illegible] మునుగూరి శేషరాజాగారి [illegible] సంఘభవనంలో నిన్న [illegible], కార్యదర్శి ఎన్నికైనది [illegible] సరిగా పనిని నిర్వహించడ[illegible] అనుమతి తెలుపుతూ, [illegible] అభిప్రాయాలు తెలుసుకోటానికి 17 వ తేదీన జరుగనున్న కార్యవర్గ సమావేశానికి రికార్డులతో రావాలనుకూడా తీర్మానించారు. సంఘపు కార్యదర్శి బి. శ్రీరామమూర్తి [illegible] ఆమోదించారు.

అమలాపురానికి మంచినీళ్ల సప్లయి

ప్లానింగు మంత్రికి విజ్ఞప్తి

అమలాపురం, ఏప్రిలు 9: అమలాపురం పట్టణానికి మంచినీటి సప్లయి స్కీమును మంజూరు చేయవలసిందిగానూ, బహుళార్థసాధకమైన బ్రహ్మపట్టణం స్కీమును ఆమోదించవలసిందిగానూ అభ్యర్థిస్తూ కోనసీమ డెవలప్‌మెంటు బోర్డు తరపున ప్లానింగుమంత్రి కళా వెంకట్రావుగారికి విజ్ఞప్తి పంపబడింది. కోనసీమ అభివృద్ధికి కావలసిన కొన్ని పనులను ఈవిజ్ఞప్తిలో సూచించారు.

ఈప్రాంతంలోని సముద్రతీర ప్రదేశాలకు జాతీయరహదారి కార్యక్రమ కేంద్ర మొకటి నెలకొల్పించవలసిందిగానూ కొలంబో ప్రణాళిక ననుసరించి జాలరుల కొరకుపట్టణం నిర్మించవలసిందిగానూ, పశువు, గొర్రెమేనాదులకు వంతెనల నిర్మాణం మంజూరు చేయించవలసిందిగానూ బొబ్బర్లంక,-అమలాపురం రోడ్డును సిమెంటురోడ్డుగా చేయించమనీ, స్థానిక ఎస్. కె. వి. ఆర్. కాలేజికి గ్రాంటులు ఇప్పించవలసిందిగానూ, అమలాపురంలో ప్రసూతి చికిత్సా కేంద్రం ఏర్పాటు చేయించవలసిందిగానూ ఆవిజ్ఞప్తిలో మంత్రిని అభ్యర్థించారు.

మంత్రివర్గ విస్తరణ

మే మొదటివారంవరకూ తేలదట

కర్నూలు, ఏప్రిల్ 19: రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, కాంగ్రెసు అధిష్ఠాన వర్గంతో చర్చలకు ఢిల్లీ వెళ్ళడం లేదు.

మంత్రివర్గ విస్తరణ విషయం మే నెల మొదటివారం వరకూ తేలదని యిప్పుడు తెలియవచ్చింది.

శాసనసభ మొదటి సమావేశం

గవర్నరు ఉత్తరువు

కర్నూలు, ఏప్రిల్ 11: నూతన ఆంధ్ర శాసనసభ మొట్టమొదటి సమావేశం ఏప్రిల్ 22 వ తేదీ శుక్రవారం ఉదయం పదిగంటలకు జరగాలని ఆంధ్ర గవర్నరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేదీగారు నేటి రాత్రి ఉత్తరువులు ఇచ్చారు.

విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజినీర్ రాక

కర్నూలు, ఏప్రిల్ 12: విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజినీరు బి. ఆర్. పోమయాజులుగారు, అకౌంట్సుకంట్రోలరు బి. యస్. మూర్తిగారు యివాళ యిక్కడకు వచ్చారు.

ఆల్ ఇండియా రేడియో అధికారులు

కర్నూలు, ఏప్రిల్ 12: ఆంధ్ర ప్రభుత్వంతో సమాలోచనలు జరపడానికి గాను భారతప్రభుత్వ బ్రాడ్‌కాస్టింగ్ సమాచారశాఖల మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ రాజగోపాలన్, విజయవాడ రేడియో కేంద్రం డైరెక్టరు శ్రీ ఎ. ఆఘాగారలు ఈ నెల 16 వ తేదీన కర్నూలు కు వస్తారు.

కృష్ణాబరాజ్ నిర్మాణంలో కార్మికుల యోగక్షేమాలను విచారిస్తున్న పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి నీలం సంజీవరెడ్డిగారు.

విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి గౌతు లచ్చన్నగారు కాకినాడనుంచి కర్నూలు వెడుతున్న సందర్భంలో గుంటూరు రైల్వే స్టేషన్‌లో స్థానిక ప్రముఖులు స్వాగతమిచ్చారు.



భీమునిపట్టణం తాలూకాలో బి. సి. జి. టీకాల ప్రచారం చేసిన ఆరోగ్యశాఖ ఉద్యోగులు.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

భారతదేశపు అన్నిటికంటె పెద్ద జాయంట్ స్టాక్ బ్యాంకు

(స్థాపితము : డిశంబర్ 1911)

హెడ్ ఆఫీసు : మహాత్మా గాంధి రోడ్డు, ఫోర్ట్, బొంబాయి-1.

అనుమతిపొందిన మూలధనము	...	...	రు. 6,30,00,000
జారీచేసిన మూలధనము	...	...	రు. 5,77,50,000
చందాచేసిన మూలధనము	...	...	రు. 5,76,66,125
చెల్లించిన మూలధనము	...	...	రు. 3,14,54,250
రిజర్వు తదితర నిలువలు	...	...	రు. 4,00,55,696
31-12-54 తేదీన డిపాజిట్లు	...	...	రు. 1,24,21,26,680

డైరెక్టర్లు: సర్. హోమి మోడి, కే. బి. ఇ. (చేర్మేన్).
శ్రీ దిన్‌షా డి. రోమర్. శ్రీ ధరమ్‌సే మూల్‌రాజ్ ఖటావ్.
శ్రీ మహర్షి హరగ్వన్‌జీ భాభా. శ్రీ మనక్ మోహన్ దాస్ మధవదాస్ అమెర్సే. శ్రీ సి. పి. వాడియా. శ్రీ చిమన్‌లాల్ బి. పరేఖ్.
శ్రీ ఫ్రాంక్‌జీ జె. గజ్‌దార్,
శ్రీ హెచ్. సి. కాపెల్, (మేనేజింగ్ డైరెక్టర్)

ఇండియా, పాకిస్థాన్, బర్మాలలోని ముఖ్యనగరములలోను పట్టణములలోను, లండన్‌లోను బ్రాంచీలు, సే-ఆఫీసులు గలవు.

లండన్ బ్రాంచి : 159, ఫెంచర్చి వీధి, లండన్. ఇ. సి. 3.

న్యూ యార్కు ఏజెంట్లు :
డి గ్యారంటీ ట్రస్ట్ కంపెనీ ఆఫ్ న్యూయార్కు.
డి చేస్ నేషనల్ బ్యాంక్ ఆఫ్ డి సిటీ ఆఫ్ న్యూయార్కు.

ప్రతి బ్యాంకింగు వ్యాపారము జరుపబడును. దరఖాస్తు చేసి మరతులు తెలిసికొనవచ్చును.

హెచ్. సి. కాపెల్,
మేనేజింగ్ డైరెక్టర్.

CB. 1 sistas



మీ కడుపులోని ఆమ్లాధిక్యతను నివారించును.
బి. సి. పి. డబ్ల్యు. బ్రాండ్
మిల్క్ ఆఫ్
మెగ్నీషియా
ఆమ్లమును శమనపరచును.
కడుపుబ్బరం తగ్గించును. తేలికైన బేదిగా పనిచేయును. జీర్ణశక్తికి దోడ్పడును.
బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్.
మద్రాసు స్టేటు డిస్ట్రిబ్యూటర్లు :- మెసర్సు. ఆర్. ఎల్. గొండర్ & కంపెనీ,
59, ఐందరు వీధి, మదరాసు.
ఆంధ్ర స్టేటు డిస్ట్రిబ్యూటర్లు :- మెసర్సు. సత్యనారాయణ ఫార్మసీ, విజయనగరం మరియు కుమ్మరివీధి, విజయవాడ - 1.

నెల్లూరు జిల్లా అభివృద్ధి కేంద్రాలు

కవిపాషనరు తనిఖీ

నెల్లూరు, ఏప్రిల్ 10: ఆంధ్ర అభివృద్ధిశాఖ కమిషనరు, శ్రీ చక్రవర్తిగారు నెల్లూరు జిల్లాలోని జాతీయ విస్తరణ బ్లాకులను గత 2 రోజుల్లో తనిఖీ చేశారు. మొన్న వెంకటాచలం బ్లాకు తనిఖీ చేసి నిన్న పొదలకూరు బ్లాకును చూడటానికి వెళ్ళారు. అక్కడి పిల్లల ఆటల పోటీలు తిలకించారు. బ్లాకుల అభివృద్ధికి అనుసరించాల్సిన మార్గాల గురించి అధికార అనధికార ప్రముఖులతో సంప్రతించారు. సహకార సంఘాలు విరివిగా స్థాపించాలని గ్రామస్తులు కోరారు. వెంకటాచలం బ్లాకుకు కేటాయించిన రు. 42 వేలలోను రు. 6 వేలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపట్లు తెలుపబడింది.

సమావేశానంతరం ప్లానింగు డిప్యూటీ తహశీలుదారు శ్రీ టి. వి. కామేశ్వరరావుగారి పర్యవేక్షణక్రింద వినోద ప్రదర్శనాలు జరిగినాయి. శ్రీ చక్రవర్తిగారు బహుమతులు పంచారు.

జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వి. రాజారావు, ప్లానింగు అధికారి శ్రీ కృష్ణమాచారి గార్లతో కలసి వెళ్లి చిత్తిలూరు, గొల్లపల్లపాయుడు పల్లెలలో గ్రంథాలయములకు ప్రారంభోత్సవం గావించారు. కనుపర్తిలో పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు.

మంగళగిరిదగ్గర ఎరువుల ఉత్పత్తి కేంద్రం

మంగళగిరి, ఏప్రిల్ 10: మంగళగిరి ప్రాంతంలో ఎరువులు తయారుచేసే కర్మాగారం నెలకొల్పాలని ప్యారీ కంపెనీవారు నిర్ణయించుకొన్నారు. ఫాక్టరీ నిర్మాణానికి కృష్ణా కెనాల్ రైలు స్టేషన్ సమీపమున స్థలం నిర్ణయించుకొన్నారని తెలిసింది.

పాఠ్యం పాఠశాల వార్షికోత్సవం

పాణ్యం, ఏప్రిల్ 8: స్థానిక బోర్డు ఉన్నత పాఠశాల తృతీయ వార్షికోత్సవం కర్నూలు జిల్లాబోర్డు వర్సనల్ అసిస్టెంటు కె. నరసింహరాజుగారి అధ్యక్షతన మొన్న జరుపబడింది. హెడ్మాస్టరు పి. సత్యనారాయణగారు వార్షిక నివేదికను చదివారు. వార్షిక నివేదికలో పాఠశాలావసరములు పేర్కొంటూ, ముఖ్యంగా శాశ్వత భవన నిర్మాణావసరాన్ని గుర్తించి, జిల్లా బోర్డు వారికి, పురప్రముఖులకు విజ్ఞప్తి చేశారు. ఆటలు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు, అధ్యక్షులు బహుమతులు ఇచ్చారు. అధ్యక్షులు ఉపాధ్యాయులతోడ గ్రామస్థుల సానుభూతితో మెలగాలని, ఉపాధ్యాయులకు తగు వసతులు కల్పించవలసిన బాధ్యత గ్రామవాసులపై గలదని అన్నారు. పాఠశాలకు అవసరమైన మరమ్మతులు చేయించుతానని, సైన్సు పరికరములు ఫర్నిచర్, త్వరలో సంతరా చేస్తానని, బోర్డు తరపున హామీఇచ్చారు. పిమ్మట విచిత్ర వేషధారణ ఏకాంక నాటికలు బాలికచే ప్రదర్శింపబడ్డవి.

కైకలూరు హైస్కూలు వార్షికోత్సవం

కైకలూరు, ఏప్రిల్ 11: కైకలూరు బోర్డు హైస్కూలు వార్షికోత్సవం గుడివాడ ఆర్. డి. ఓ. సి. రామలింగేశ్వరరావుగారి అధ్యక్షతన మొన్న సాయంత్రం జరిగింది. తాసిల్దార్ బి. బాలకృష్ణసింగ్ గారు పతకాన్ని ప్రతిష్ఠించారు. డి. భాస్కరరావుగారి పర్యవేక్షణ క్రింద "మాక్ పార్లమెంటు" సమావేశమై స్త్రీలకు ఆస్తి పాస్తులపై సమాన హక్కు అను విషయాన్ని చర్చించింది.

ఆల్మూరోరావంతరం, ప్రధానోపాధ్యాయుడు [illegible] వారికి వేదికను చదివారు. శ్రీమతి గుడిపూడి ఇందుమతీదేవి, డి. భాస్కరరావు, బి. బాలకృష్ణసింగ్, జోస్యుల పురుషోత్తంగారలు విద్యార్థులకు సలహాలు యిస్తూ మాట్లాడారు. పాఠశాల పత్రిక "తొలకరి" ద్వితీయ సంచికను కె. నరసింహమూర్తిగారు బహిర్గతం చేశారు. వై. నరసయ్యగారి ధన్యవాదాలతో ఉత్సవం ముగిసింది. రాత్రి ఉపాధ్యాయులచే "ముక్తధూల" బాలికలచే "ఆడబ్రతుకు" బాలురతో అనార్కలీ, ఎప్పుడూ ఇంతే, రిక్షావాడు, అంతర్వాణి నాటికలు ప్రదర్శించబడ్డాయి. రిక్షావాడుగా నటించిన బి. శ్రీశైలంకు కైకలూరు డా॥ డి. భాస్కరరావుగారు, అనార్కలీ పాత్రధరించిన పి. రామారావుకు తాసిల్దార్ బాలకృష్ణ సింగ్ గారలు పండిత్ పుల్లు బహూకరించారు.

నౌపడా పాఠశాల వార్షికోత్సవం

నౌపడా, ఏప్రిలు 9. నౌపడాబోర్డు సెకండరీ స్కూలు 4 వ వార్షికోత్సవం పెద్దలి బోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు వై. కృష్ణయ్యగారి అధ్యక్షతన జరిగింది. ఉన్నత సంప్రదాయాలను అలవరచుకోటానికి కషించి కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. జగన్నాథరావుగారు అన్నారు. పల్లా నాగభూషణరావు చక్రవర్తుల చక్రవర్తులుగారు పాతవధక్తి తత్వంను గురించి వివరించారు. అధ్యక్షులు విద్యార్థులు, అధ్యాపకుల మధ్య సామరస్యత పెంపొందవలసిన ఆవశ్యకతను పేర్కొన్నారు. తర్వాత ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంచిపెట్టారు. ఛాంపియన్‌షిప్ పతకాలు ఎస్. నాయుడమ్మ, మనోహరరావు, గణేశ్వరమ్మలకు యిచ్చారు. విచిత్ర వేష ప్రదర్శనం, "కళ్యాణుల్లం" నుంచి కొన్ని ఘట్టాలు ప్రదర్శనం జరిగింది.

స్థానిక సంస్థలలో ప్రత్యేక స్థానాలు

క్రైస్తవుల విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 11: రాజమండ్రి ఆంధ్ర క్రైస్తవ సంఘంవారు స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రి డాక్టరు ఏ. బి. నాగేశ్వరరావుగారికి నిన్న పెంటుపాల్ దర్శి బంగాళాలో ఒక విజ్ఞప్తిని సమర్పించారు. సంఘ అధ్యక్షులు కె. విజయరత్నం, కె. కృపాదానం, ఎఫ్. ఎల్. కొలమన్, యన్. యం. ఫిలిప్ గారలు, తదితరులు మంత్రికి స్వాగతమిచ్చారు. విజయరత్నంగారు గోదావరి జిల్లాలో నాగేశ్వరరావుగారి కృషిని ప్రశంసిస్తూ, వారు మంత్రి అయినందుకు తమ హర్షాన్ని వెలిబుచ్చారు. బి. ఆనందరావుగారుకూడా మాటలాడారు. ఈ సందర్భంలో సమర్పించిన విజ్ఞప్తిలో ఆంధ్ర క్రైస్తవులందరికీ, హరిజనులతో పాటు సమాన సౌకర్యాలు కలిగించాలని కోరారు. స్థానిక సంస్థలలో క్రైస్తవులకు రిజర్వు స్థానాలను కేటాయించాలనికూడా కోరారు. మంత్రి డా॥ నాగేశ్వరరావుగారు గత ఎన్నికలలో తనకు చేసిన సహాయానికి కృతజ్ఞత తెలిపి, సానుభూతితో వారి కోరికలను పరిశీలిస్తామన్నారు. కె. విజయరత్నంగారు ధన్యవాదాలు అర్పించారు. (స్వ. వి.)

ఆంధ్రలో సంపత్తి దానసభలు

విజయవాడ, ఏప్రిల్ 10: శ్రీ కృష్ణదాస్‌జాజూ, ప్రభాకర్‌జీ, సాధు సుబ్రహ్మణ్యం, గిడ్డంగి సన్యాసిరావు, మాతే వారాయణరావుగారలు సంపత్తి దాన ఉద్యమం సందర్భంలో సభలు జరిపారు. మార్చి 31 వ తేదీన చిలకలపల్లిలోను, ఏప్రిల్ 1 వ తేదీన విజయనగరం, 2 వ తేదీన విశాఖపట్నం, 3 వ తేదీన అనకాపల్లి 4 వ తేదీన రాజమండ్రిలోను బహిరంగ సభలు, కార్యకర్తల సమావేశాలు జరిపారు. యాత్రలో దాదాపు 2000/-రూ.లు సంపత్తిదానం లభించింది.

అనకాపల్లిలో స్థానిక శాసనసభా సభ్యులు శ్రీ బీశెట్టి అప్పారావుగారు తమ సభ్యత్వ వేతనంలో అరవభాగం సంపత్తిదానం క్రింద యిస్తానని ప్రకటించారు.

హిందీ వ్యాప్తికి ఆంధ్ర ప్రభుత్వ ప్రోత్సాహము

విజయవాడ, ఏప్రిల్ 8: ఆంధ్ర రాష్ట్ర హిందీప్రచార సంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, కర్నూలు నగర హిందీ ప్రచారక సంఘ అధ్యక్షులు శ్రీ మద్దిరెడి కార్యదర్శి పాగా వెంకోబారావు బాలచంద్ర ఆప్టేగారలు, గురువారం, కర్నూలులో ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారిని విద్యాశాఖా కార్యదర్శి సి. నరసింహగారిని కలుసుకొని, ప్రస్తుతం స్కూళ్ళలో హిందీ పరిస్థితి ఎలా ఉన్నది, అభివృద్ధికి ఏ దర్యలు తీసుకోవలసిందీ, వివరించారు. హిందీ పరీక్ష భాషగా ఉండాలని, హిందీలో మార్కులు పరిగణింపబడవలెనని హిందీ విద్యార్థులు కోరినందుకు 3 మార్కులైనా పెంచవలెనని కోరారు.

ముఖ్యమంత్రి, విద్యాశాఖ కార్యదర్శి, ఆంధ్ర ప్రభుత్వం, హిందీ వ్యాప్తికి తగు కృషి చేయగలమని హామీ యిచ్చారట.

ఇన్నీసుపేటలో గాంధీజీ శిలా ప్రతిమ

రాజమండ్రి, ఏప్రిల్ 11: ఆంధ్ర ప్రభుత్వ అభివృద్ధి ఆరోగ్యశాఖామాత్యులు శ్రీ కళా వెంకటరావు గారు నిన్న సాయంత్రము 7.30 గంటలకు, రాజమండ్రి ఇన్నీసుపేట పాల్ చౌకు పార్కులో గాంధీజీ శిలా ప్రతిమా ప్రతిష్ఠాపన జరిపారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ ఇన్నమూరి వెంకయ్య క్షేష్ఠి, మంత్రి నాహ్వానించి పూలమాలవేసి గాంధీజీ చిత్రావిష్కరణ మహోత్సవం జరుపమని కోరారు. ఆవిష్కరణానంతరం వెంకటరావుగారు ప్రసంగిస్తూ ఈ యుగంలో గాంధీజీ భారతజాతి పునరుద్ధరణ, పునర్నిర్మాణానికి చేసిన అపూర్వ సేవను కొనియాడుతూ, శాంతిదూతగా అహింసాతత్వ ప్రవక్తగా ప్రపంచానికి ఆ మహాపురుషుడిచ్చిన మహోత్కృష్ట సందేశము ఎట్టు యీనాడు ప్రపంచ రాజకీయాల ప్రాభవంలో ఒకవిధిలాగ పని చేయుచున్నదో చెప్పారు. (స్వ. వి.)

నగరి అభివృద్ధి సంఘ అభ్యర్థన

నగరి, ఏప్రిల్ 11:

నగరి-నాగలాపురం రోడ్డును హైవేస్ శాఖకు చేర్చవలసిందిగా ఈకమిటీ తీర్మానించింది. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం విధించిన విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానంకూడ చేశారు.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు యం. వెంకటరామయ్యగారు, ఇంకా ఇతర అధికార అనధికారులు, రైతులు పెక్కుమంది ఈసమావేశంలో పాల్గొన్నారు.

రాజధానికి మంత్రుల చేరిక

కర్నూలు, ఏప్రిల్ 12: స్థానింగు పరిశ్రమల మంత్రి కళా వెంకటరావుగారు పర్యటనను ముగించుకొని ఇవాళ ఇక్కడకు తిరిగివచ్చారు.

సహకార మంత్రి డి. సంజీవయ్యగారు కోడుమూరు నుంచి నిన్న రాత్రి [illegible] తిరిగి వచ్చారు.

ముగ్గురి ఆత్మహత్యాప్రయత్నం

ఒక స్త్రీ మరణం: ఇద్దరికి ప్రమాదపరిస్థితి

పామర్రు, ఏప్రిల్ 9. ఒకే సమయంలో ముగ్గురువ్యక్తులు విషంపుచ్చుకొని ఆత్మహత్య చేసుకొనడానికి ప్రయత్నించిన సంఘటన ఒకటి పఖ్ఖ చేటిపల్లిలో జరిగింది. 25 సంవత్సరాల వయస్సుగల కొలాగట్ల శ్యామలాంబ అనే యువతి, 30 సంవత్సరాల వయస్కులైన మరి ఇద్దరు యువకులు ఈ నెల 5 వ తేదీ రాత్రి ఒకేసమయంలో విషము పుచ్చుకున్నారు. ఆ గ్రామస్థులు వారిని 6 వ తేదీ సాయంకాలం స్థానికఆస్పత్రికి తీసుకువచ్చారు. మగవారిద్దరూ కోలుకొంటున్నారు గాని శ్యామలాంబ ఈనెల 7 వ తేదీ ఉదయం మరణించింది. తరితంపై విరక్తిపుట్టి ఆత్మహత్యకు పూనుకున్నానని తన మరణానికి మరెవరూ కారణం కారనీ 6 వ తేదీరాత్రి స్థానిక సబ్ మేజస్ట్రేట్ వద్ద మరణవాంగ్మూలం ఇచ్చింది. దివిపోవునాటికి ఆమెకు నవ్వుడి. కేసునుగురించి మార్కాపురం పోలీసువారు దర్యాప్తుజరుపుతున్నారు.

శ్యామలాంబది చింతలపూడి తాలూకా తిరుగపాలెంగ్రామమట. భర్త పేరు హింసలు భరించలేక భీమవరంలోని ఆమె పోదరివద్దకు వెళ్ళిపోయిందట. ఇప్పుడు విషం పుచ్చుకున్న యువకులలో ఒకరితో ఆక్కడి శ్యామలాంబకు పరిచయం ఏర్పడిందంట. ఆ తరువాత ఈ యిద్దరు యువకులూ, శ్యామలాంబలతో కొంతకాలం దేశంతిరిగి ఏ తేదీ రాత్రికి సభ నేటిపల్లిగ్రామం చేరుకున్నారట. అదేరోజు రాత్రి ఈ ముగ్గురూ ఒకే సమయంలో విషం పుచ్చుకొన్నారని తెలుస్తున్నది. (స్వ. వి.)

అధికారులతో మంత్రి శ్రీ లచ్చన్న సమాలోచన

కర్నూలు, ఏప్రిల్ 12: విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి గౌతు లచ్చన్నగారు విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజినీరు శ్రీ బి. ఆర్. పోయయాజులు, అకౌంట్స్ కంట్రోలరు శ్రీ బి. యస్. మూర్తి పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్ గారలతో నేడు చర్చలు జరుపుతున్నారు. వ్యాపారధరలు (టారిఫ్ రేట్సు), అమలు జరుపవలసిన కొత్త స్కీములను గురించి వారు మాటలాడుతున్నట్లు తెలిసింది.

దొంగలకు శిక్షలు

బందరు, ఏప్రిల్ [illegible] చెందిన బ్రహ్మపురంలో 25-8-54 తేదీ రాత్రి తిప్పరాజు గోపాలకృష్ణయ్యగారి యింట దొంగతనము చేసిన దు. 2400 విలువగల ఆభరణములు. దుస్తులు కాజేసిన వక్కా వెంకటేశ్వరుయానాదికి ఐ. పి. సి. 457, 380 సెక్షన్ క్రింద 5 మాసములు కఠినశిక్ష, జొజ్జంగి చెల్లెమ్మకు ఐ. పి. సి. 411 సెక్షన్ క్రింద 2 మాసములు కఠినశిక్షయును న్యాయమూర్తి సబ్ మేజస్ట్రేటు శ్రీ పి. రామకోటయ్యగారు విధించారు. పోయిన ఆ సిలంతా పోలీసువారు పట్టుకొన్నారు. స్వ. వి.

భూదాన వారం

విజయవాడ, ఏప్రిల్ 10: 1957 సంవత్సరాంతానికి భూక్రాంతి సమస్యం కావాలని అఖిల భారత సర్వసేవా సంఘం పూరీలో మార్చి 24, 25, 26, 27 తేదీలలో జరిగిన సర్వోదయ సమ్మేళనములో తీర్మానించినది.

ఏప్రిల్ 18 లగాయతు 18 వరకు దేశమంతటా భూదానవారం జరుపవలయునని తీర్మానించింది. గాంధీ సర్వోదయ సిద్ధాంతములో నమ్మకము కలవారు, శాంతి అహింసలద్వారా సమాజ నిర్మాణము చేయుటలో నిమగ్నమున్నవారు యీ క్రింది కార్యక్రమమును భూదానవారంలో అమలుజరుపవలసిందిగా కోరుచున్నామని ఆంధ్రభూదాన యజ్ఞసమితి పంచాలక్ సాధు సుబ్రహ్మణ్యం గారు విజ్ఞప్తి చేస్తున్నారు. 1. కొలిపడకను పల్లెపల్లెలలో పంచాయతీలు చేయుచూ, భూక్రాంతి తీర్మానం గురించి ప్రజలకు తెలియజేయుట. (2) భూమిదానం సేకరించుట. (3) సంపత్తిదానం సేకరించుట. (4) భూదాన సాహిత్యము విక్రయించుట.

భూదాన యజ్ఞ సమితి ఆంధ్ర శాఖ విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 9: 19[illegible] లోగా రకోట్ల ఎకరాలను భూదాన యజ్ఞానికి సేకరించాల్సి వున్నదనీ, సర్వోదయ సిద్ధాంతమందు నమ్మకమున్న, పుత్సాహము కలవారందరూ, తమ యావచ్ఛక్తినీ ఈ మహాకార్యపరిధి యీ పుణ్యమహాకార్యపు సాఫల్యానికి తోడ్పడాలని ఆంధ్ర భూదాన యజ్ఞ సమితి పంచాలక్ శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

గూటాల పంపింగ్ శాస సభ్యుల హామీ

కొవ్వూరు, ఏప్రిల్ 9: ఈ నెల 6వ తేదీన శాసన సభ్యులు శ్రీ అల్లూరి బాపినీడు, పుసులూరి కోదండరామయ్యగార్లు గజరం, ఫీడర్ లు, గ్రామములలో జరిగిన బహిరంగ సభలలో మాట్లాడుతూ గూటాల పంపింగ్ స్కీము మరి కొవ్వాడ కెనాల్ విస్తరణయార్ స్కీములు త్వరలో అమలు జరిగేట్లు చూచెదమని చెప్పారు. ఈ విషయంలో గ్రామ ప్రజలు వారి వారి గ్రామాభివృద్ధి ప్రణాళికలను ప్రభుత్వ ప్లానింగు కమిటీలకి పంపించిన వారు రెండవ పంచవర్ష ప్రణాళికలో తీర్చవలదని తెలిపారు.

ప్రజలు గ్రామాభివృద్ధి విషయంలో ప్రభుత్వమువకు సహాయం చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర పౌరవ్యాప్తి పరీక్షలు

[illegible], ఏప్రిల్ [illegible] ఆంధ్ర పౌరవ్యాప్తి పరిషత్ శాఖా కార్యదర్శి శ్రీ లంకా వెంకట్రామయ్యగారిలా వాస్తున్నారు: ఆంధ్ర పౌరవ్యాప్తి పరిషత్తువారి తెలుగు ప్రాథమికమండి విశారద పరీక్ష నేల మొదటి వారములో జరుగుతుంది. బాపట్ల కేంద్రములో పాల్గొనుటకు విద్యార్థులు పరీక్షపుల్కము ఏప్రిల్ [illegible] వ తేదీలోగా బాపట్ల కేంద్ర కార్యదర్శి శ్రీ లంకా వెంకట్రామయ్యగారి పేరు పంపుకోవలెనని ఆంధ్ర పరిషత్ శాఖా కార్యదర్శి తెలుపుతున్నారు.

ఉన్నతపదవికి ఉత్తీర్ణత పొందినవాడు

సవన్ ఒక్లాక్ బ్లేడ్ మీకు ఏలాట అనుకులాలనిచ్చును
డబ్బును మిగిలించును - ముఖతేజస్సు - హాయిగనుండు
ముఖక్షౌరం మరియు పరిశుభ్రత-విజయమునకు మార్గం.
ప్రతిరోజు సవన్ ఒక్లాక్ బ్లేడ్‌తో క్షౌరం చేసుకోండి
7 o'clock BLADES


తుని వైద్యుని రాక!

* సుబ్రహ్మణ్యం * హైదరాబాదు

(హైదరాబాదు కీర్తిలో ఖ్యాతుల కాగ్రస్థానగా గమనింపగోరదగినవైనది)

నగరవాసుల సౌలభ్యం నిమిత్తం,

కరీంనగర్ మండల తిరిగి, హైదరాబాదు నివాసులకు ప్రముఖ వైద్యులు గోపాలకృష్ణ కల్పక గారి పేరిట ఇచ్చిన ప్రత్యేక ఆహ్వానమందుకొని ప్రజల సౌకర్యార్థం ఇండియా లోని ముఖ్యపట్టణాలకు ప్రతినెల విచ్చేసెడు పిల్ల. విజాపట్నం, కాకినాడ, రాజమండ్రి విజయవాడ, బంగుబూరు, మైసూరు, కోయంబాతూరు, మదురు, తిరుచినాపల్లి, సేలం, కాంచీపురం, కాలికట్టు, ఎర్నాకులం, కొచ్చాయం, తిరువేంద్రం, తిరునల్వేలి.

* సుద్రా_రు *

ప్రతిశనివారం 14, 15. అంబాసిడర్ హోటల్, 141, మౌంట్ రోడ్డు. ఫోన్: 88028.

* హైదరాబాదు *

ప్రతిశనివారం 29 తేదీ, బాత్ మహల్ హోటల్ కింగ్ కోఠీ రోడ్. ఫోన్. 5591.

ఉ॥ 7-30 నుండి మ॥ 12.30 వరకు, సా॥ 4-6 నుండి రా॥ 7-30 వరకు. వారిని కలుసుకొని సలహా పొందుడు.

కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

"నవరత్న కల్ప" వాడుండి

కనుక, రత్నము, ముత్యము, పగడము, నత్తు, గోమేధికము, నీలము, నీలమణి, వైఢూర్యము మొదలగు అన్ని రకములైన స్వల్ప వ్యాధులకు, దీర్ఘ వ్యాధులకు శాశ్వతముగా పోవుటకు వాడండి.

శ్రేయోభిలాషి అద్రమణకు. వ్యాధివిరోధము కలుగు, తిరిగేవరకు ప్రయాణము. ఉచితంగా సలహాలు.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City, (India)
Grams "Navratna" Phone 401.



ప్రతిపాలు రు. 1000/- అవసరము మీ స్వంత అభిరుచిపరముడు, యిష్టపడి అకట్టు, హామీలు మరియు అప్పులు యివ్వబడును. అనేక రకాల తుపాకీ తుపాకులు వి. వివరం కొరకు ఇంగ్లీషులో వ్రాయండి Bombay Mercantile Co., Bombay 23.

విద్యార్థుల భాగవత పఠనం

ఒంటిమిట్టలో పోతన వర్ధంతి

ఒంటిమిట్ట, ఏప్రిల్ 8: శ్రీ కోదండ రామస్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంలో పోతన వర్ధంతి సందర్భాన్ని మందిరంలో జరుపబడింది. వేదపారాయణం, అభిషేకం శాస్త్రీయంగా జరిగినవి. తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. భాగవతి (గ్రంథ పఠనం) లో ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోటీ పరీక్ష జరిగింది. ఈ పోటీలో గాజులపేట, జి. ఇ. ఎ. రు, కడప, కనుమలపురం, సిద్ధవటం, ఉప్పరపల్లె, మెరుపాళ్ళ విద్యార్థులు వచ్చారు. సేవూరి లక్ష్మీనరసయ్యగారి అధ్యక్షతన పాయింత్రం సభ జరిగింది. కొడూరు వాసుదేవశాస్త్రిగారు ప్రముఖులను పరిచయం చేశారు. ఆహ్వాన సంఘం తరుపున రామవిరుల వంకటేశ్వరులుగారు మాట్లాడారు. ఎర్రగుంట సుబ్బరాయకవి, పడ్డిరాజుపల్లి సుబ్బరామశర్మ, కోడూరు వాసుదేవశాస్త్రి, శ్రీరంగము జెళికాచార్యులు, ఎల్లారెడ్డి, సిద్ధవటం సుబ్బశర్మ, సుబ్బన్న, నాదమునిల, ఉన్నలి దంగయ్యగారలు భాగవతంను గూర్చి, పోతన కవితా రీతులను గూర్చి ఉపన్యసించారు.

కాసవ సభ్యులు రత్నసభాపతిగారు విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. టి. ఎస్. శేషాద్రిగారు పండితులను ఖద్దరు శాలువాలతో సత్కరించారు. కొందరికి భాగవతి (గ్రంథాలను ఇచ్చారు. జక్కా సుబ్బరాయల శేషిగారు తెలుగు ప్రచురించిన భాగవతి గ్రంథాన్ని సదస్యులకు సమర్పించారు.

పురాణ కాలక్షేపం

నరసరావుపేట, ఏప్రిల్ 7: శ్రీ పట్టాభిరామ కల్యాణ మహోత్సవ సందర్భమున శ్రీ రామనామతారక తత్త్వము గురించి శ్రీ మద్దులపల్లి సత్యనారాయణ శాస్త్రిగారు, శ్రీరామ పట్టాభిషేకం గురించి కిలారి వీరభద్రశాస్త్రిగారు. సభికుల కోరికపై శ్రీ తోమాలూరి శివరామకృష్ణ శాస్త్రిగారు వ్యాఖ్యానించారు. శ్రీమతి అన్నంభొట్ల సత్యవతి దేవిగారి వీణాకచేరి జరుపబడెను.

శ్రీ బుల్లారి రాఘవ నాటకోత్సవములు

విజయనగరం, ఏప్రిల్ 9: నాట్యకళాప్రపూర్ణ శ్రీ బల్లారి రాఘవ నాటకోత్సవములు ఈ నెల 16 నుంచి 20 వరకు విజయనగరం హనుమాన్ కళ్యాణ మండపంలో జరుపబడును. శ్రీ కళాకొండి కృష్ణమాచార్యులగారు అధ్యక్షత వహించారు. [illegible] శ్రీ వి. రమణారావుగారు ప్రారంభ[illegible] స్వాగత [illegible]

బా[illegible] పై

బాపట్ల, ఏప్రిల్ 8: పట్టణ పురవాసుల సంఘంవారు నిన్న అత్యవసర సమావేశంలో గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను యిచ్చి వరలో బలేపే యిందట అప్పజేయిస్తూ ఉండవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఒక లాయు బారవర్గం కూడా యేర్పాటు చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలకు విద్యార్థుల తోడ్పాటు

కేమూరు, ఏప్రిల్ 8. ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సమ్మేళన అధ్యక్షులు కె. లోకయ్యగారు యిలా తెలుపుతున్నారు: "ప్రస్తుత ఆంధ్రదేశ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వంవారు హెచ్చు మొత్తాలను వినియోగించి కార్యక్రమము కొనసాగించబలసినదగును. రవాణా సౌకర్యములు, పారుగు అభివృద్ధి పరికరములను సమకూర్చుతో స్వచ్ఛందసేవకులలాగా విద్యార్థులు కృషిజేయుటకు తయారుగా యున్నారు. ప్రస్తుతం నందికొండ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించారు. నందికొండ దేశ సౌభాగ్యమును తీర్చి దిద్దగల ఒక పెద్ద ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో కూలీల పేరగల హెచ్చుగా కావలసియుంటుంది. అలా పేరింబడానికి విద్యార్థులు గ్రామగ్రామం తిరిగి కార్మికులను సమీకరించగలరు. ఇంకా ఏవైనా పనులు కల్పిస్తే ఈ వేసవి సెలవులలో కృషిజేయగలరు. గనుక ప్రభుత్వంవారు ఈ విషయాన్ని పరిశీలించవలసినదిగా కోరుచున్నాను.

నెల్లూరులో 'మాక్‌బెత్' నాటక ప్రదర్శన

నెల్లూరు, ఏప్రిల్ 7 (ప్రఖ్యాత ఆంగ్ల నాటకకర్త షేక్స్‌పియర్ రచించిన "మాక్ బెత్" నాటకమును అనుసరించి తెలుగులో "రజ్జకొంత" అను పేరుతో శ్రీ గుంటూరు రామమూర్తిగారు రచించిన నాటకమును నెల్లూరులో అమెచ్యూర్స్ వారు పురమందిరంలో గత రాత్రి ప్రదర్శించారు.

శ్రీ తోమాలూరి వెంకట శివరామయ్య పంతులుగారు ప్రధాన కథ్యతతి వహించారు. ముఖ్య మంత్రి శ్రీ కోవాల రెడ్డి, తదితర ప్రముఖులు పాల్గొనారు. పంపారు. [illegible] రామయ్య, శ్రీమతి [illegible] నటన కౌశల్యం నాటకం జయప్రదం గావడానికి తోడ్పడింది. శ్రీ చతుర్వేదుల సత్యనారాయణ గారు సంధానము లర్పించారు.

అలయ్యామినియం పరిశ్రమకు రక్షణ

పరిశ్రమల మంత్రి సలహా

రాజమండ్రి, ఏప్రిల్ 11: అలయ్యామినియం పరిశ్రమకు సంబంధించిన విషయాలు తెలుసుకుందామని పరిశ్రమల మంత్రి శ్రీ కె. వి. రావుగారు నిన్న రాత్రి వారి గౌరవార్థం అలయ్యామినియం పారిశ్రామికుల విన్నపాలు చేసిన పిదప సంస్థలో తమ పరిశ్రమలకు రక్షణ కలిగించవలసినదిగా కోరారు. పరిశ్రమ పురోగతికి ఆటంకాలు కలిగించకుండా చేయాలని అభ్యర్థించారు. పలువురు పోతిరాజుగారు వందనాలు సమర్పించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు మేడిపల్లి తిగుల రావుగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం శ్రీ సుబ్రహ్మణ్య మైదానంలో జరిగిన సభలో వంకట్రావుగారు పేదలకోత్సవాలలో పాల్గొనే పరదాతో, అయా అభ్యుదయ కార్యక్రమాలు పాలలో ప్రజలు పాల్గొని, ప్రణాళికను విజయవంతం చేయాలని కోరారు. యువకులు ముందంజ వేయాలని, ఆంధ్రా గితిమిల్లులో తియ్యగైన కాగితాన్ని తయారిగా ప్రజలు వాడాలని సలహా యిచ్చారు.

మధ్యనిషేధ మంత్రి వి. వి. నాగేశ్వర రావుగారు మద్యనిషేధ చట్టాన్ని అమలు జరుపడంలో ప్రజలు ప్రభుత్వోద్యోగులకు తోడ్పడాలన్నారు.

శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంలో (పదార్థపు ఏర్పాటు చేసి, పరిశ్రమలకు ప్రోత్సహమిచ్చిన జిల్లా పారిశ్రామిక వాణిజ్య ప్రదర్శనాధికారులను ప్రస్తుతించారు. పట్టణ కాంగ్రెసు వారు ఈ సభను ఏర్పాటు చేశారు. బి. లు సూరి పోతిరాజుగారి సమ్మాన వాదాలతో సభ ముగిసింది.

నిన్నరాత్రి తిమ్మకొండలో రామచంద్రపురం తాలూకా కోరుమిల్లి రైతులు చౌరువు మరమ్మతులను గురించి చెప్పుకున్న విషయాన్ని, కమ్యూనిటి ప్రాజెక్టు శాఖ వారితో యోచించి చేయుదామన్నారు. కాసవ సభ్యులు బత్తిన సుబ్బారావుగారు జాతీయ వికాస కార్యక్రమాలలో బాల్యవివాహ నిరోధంతో పే హరిజనుల పనులు జరిపించాలని విజ్ఞప్తిని సమర్పించారు. మంత్రి ఈ విషయంలో ప్రయత్నిస్తామన్నారు. (స్వ. వి.)

సంగం-జాగర్లమూడి మహిళా సంఘం

తెనాలి, ఏప్రిల్ 9: భారత సేవా సమాజం వారి మహిళాశాఖ ఆధ్వర్యాన ఇక్కడికి అయిదు మైళ్ళ దూరంలో వున్న సంగం జాగర్లమూడి గ్రామంలో నిన్న జరిగిన సభలో గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ పి. భగవాన్ దాసుగారి పతి, పేదవారికి వస్త్రాలు పంచిపెట్టారు. సభకు కాసవ సభ్యురాలు జి. సరంధామయ్యగారు అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టరు భగవాన్ దాసుగారు భారత సేవా సమాజం పతాకను ఎగురవేశారు.

గుంటూరుజిల్లా భారత సేవా సమాజం అధ్యక్షుడు డాక్టరు పి. వీరయ్య చౌదరిగారు సభికులకు స్వాగతం చెప్పారు.

మహిళా సంఘంవారు ఆ గ్రామంలో జిల్లాబోర్డు బాలికల ప్రాథమిక పాఠశాలా భవనానికి స్థలం యిప్పించినందుకు ప్రభుత్వానికి, గ్రామ పంచాయతీ బోర్డు వారికి కృతజ్ఞత ప్రకటించారు. ఆ పాఠశాలా భవన నిర్మాణానికి పదివేల రూపాయల విరాళి మిచ్చినందుకుగాను శ్రీ మతి కొత్తి లక్ష్మీదేవమ్మగారికి కూడా కృతజ్ఞత తెల్పారు.

జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఉత్తరాంధ్రవారలనూ, ఆయా పనులను పూర్తి చెయ్యడానికి ఆయా గ్రామాలలో ఉత్సాహంగల విరాళాలూ మొదలయిన వాటిని దృష్టిలో పెటుకొని గ్రామస్థులే ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు.

ఆ తరువాత ఆ గ్రామ బాలికోపాధ్యాయులకు పనిచేసే వేర్పు విభాగానికి జిల్లా కలెక్టరు ప్రారంభోత్సవం జరిపారు. పుట్ట యంత్రాన్ని కె. వి. ప్రసాదరావుగారు పాఠశాలకు బహూకరించారు.

అనంతరం [illegible] అధికారి, [illegible] శ్రీ వాకేశ్వరరావుగారు సంప్రతింపారు. శ్రీ పాలుబాడి సత్యనారాయణ, మరో 12 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, కలసి ఒక విజ్ఞప్తిని మంత్రికి సమర్పించారు. అందులో మున్సిపల్ కౌన్సిల్ వ్యవహారాలు సంతృప్తికరంగా లేవని, ప్రభుత్వం జోక్యం కల్పించుకోవాలనీ కోరారు.

కల్లుగీత నేరానికి జరిమానా

బాపట్ల, ఏప్రిల్ 8: కర్లపాలెం వాసవ్యుడగు బాలకోటిరెడ్డి, ఈపూరి నాగయ్య అను వారలు కల్లుగీసిన నేరానికి మొదటి వానికి 75 రూ.లు, రెండవ వానికి 25 రూ.లు సబ్ మేజిస్ట్రేటు జరిమానా విధించారు.

బాపట్ల సర్కిల్ వి. యూనాదిగాయుడుగారి అధ్యక్షతన సబ్ ఇన్‌స్పెక్టరు పి. హెచ్. ఎల్. కాంతారావుగారు సాగిరాల తాడితో పునుతనికీ లేక, పై యిరువురిపైన కేసు పెట్టారు.

కావుసారా తెస్తున్న 8 మంది అరెస్టు

విజయవాడ, ఏప్రిలు 10: గతివారం గుంటూరుజిల్లా నుండి కావుసారా తెస్తున్న 8 మందిని విజయవాడ ప్రొహిబిషను సబ్ఇన్‌స్పెక్టరు శ్రీ భర్మరాజుగారు అరెస్టు చేశారు. (స్వ. వి.)

తెనాలి రేటుపేయర్ల సంఘం

తెనాలి, ఏప్రిల్ 11: పట్టణ రేటుపేయర్ల సంఘం ఏర్పరచే నిమిత్తం నిన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సత్రంలో ఒక సమావేశం జరిగింది. శ్రీ కోటంరాజు కృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు. మున్సిపాలిటీ అరకపట్టి, పన్నుల హెచ్చింపు మున్నగు అంశాలు చర్చించారు. శ్రీ ఎల్. వి. పి. జార్. వి. కె. శేషాచార్య, ఎల్. హిమాచంద్రరావు, అదంకి సుబ్బారావు, అబ్దుల్ అజీం ఖాన్ గార్లు వచ్చారు. వాళ్లు మాట్లాడారు.

రేటుపేయర్ల సంఘ కీలక నియమావళిని రూపొందించి ఈ నెల 17 వ జరిగే సమావేశంలో సమర్పించవలసినదిగా కోరుతూ ఒక కమిటీని ఏర్పరచారు.

కోత్వాల్ ఒజార్లో హారికథ

ముదివేడు, ఏప్రిల్ 12 శ్రీ నాగనాంబ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణ 14 వ తేదీ నుండి 7 రోజులు ఒజార్లలో (ప్రదేశ అడిలక్ష్మీనారాయణ భాగవతులు "బ్రహ్మ కుంభ విధి" హరికథా కాలక్షేపం జరుపుతారు.

మద్యనిషేధ చట్టం

మార్పులపై మంత్రి హామీ

కాకినాడ, ఏప్రిల్ 10: మద్యనిషేధ చట్టంలో మార్పులు చేసే విషయం, యీ చట్టంద్వారా జీవనోపాధి కోల్పోయినవారికి జరిగే నష్టపరిహారం గురించి ఆలోచించనున్నట్లు స్థానిక స్వపరిపాలనా శాఖామాత్యులు శ్రీ ఎ. బి. నాగేశ్వరరావుగారు నిన్న పురపాలక సంఘంవారి స్వాగతసభలో ప్రకటించినట్లు తెలిపారు.

శ్రీ నాగేశ్వరరావుగారు నిన్న సాయంత్రం రాజమండ్రినుంచి వచ్చారు. వేణుగోపాల స్వామివారి ఆలయంలో పతాతిథి ధర్మకర్తృత్వ సభ అధ్యక్షతన సమావేశం జరుపబడింది. శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు. వందనసమర్పణ సభ ప్రారంభమైంది. శ్రీ శానపల్లి రామమోహనరావులుగారు మంత్రిని ప్రవేశపెడుతూ మాట్లాడారు.

శ్రీ నాగేశ్వరరావుగారు తమ కృతజ్ఞత వెల్లడించారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

తర్వాత మున్సిపల్ కౌన్సిల్ అవరణలో సమావేశం జరిగింది. శ్రీ వి. కె. రావుగారు స్వాగతపత్రం సమర్పించారు. పురపాలక సంఘాలకు ఎక్కువ అధికారాలివ్వాలనీ, స్థానిక సంస్థల అభివృద్ధికి ప్రభుత్వం సహాయం చేయాలనీ, మురుగు పారుదలస్కీము అమలుపరచాలనీ, ఖాన్సు స్టాండు, నూర్యారావుపేట మార్కెటు, గాంధీ నగరం మున్సిపల్ హైస్కూలు భవన నిర్మాణం, బగైరా పనులకు ప్రభుత్వం గ్రాంటులివ్వాలనీ అందులో కోరారు.

మంత్రి సమాధానమిస్తూ అరిక విషయములు చిన్నటనీ మంత్రివర్గం చర్చించగలదనీ, మద్యనిషేధ చట్టంలో మార్పులు, వృత్తులు గోల్పోయినవారికి జీవనోపాధి చూపించేవిషయం అలోచించగలమనీ, ప్రభుత్వంతో పురపాలక సంఘాలు ఎక్కువగా సహకరించాలనీ చెప్పారు.

అనంతరం జిల్లా హరిజన సేవక సంఘంవారు ఏడు పుతున్న హరిజన హాస్టలులో సభజరిగింది. శ్రీ కొమందూరి శేషగిరిరావుగారు స్వాగతమిచ్చారు. శ్రీ పల్లిరాజుగారు అధ్యక్షత వహించారు. శ్రీ తిరుపతి రేడియోకు మంత్రి ప్రారంభోత్సవం గావించారు.

పురమందిరంలో జరిగిన కోటరీక్లబ్ సమావేశంలో శ్రీ టి. డి. ప్రసాదరావు బత్తు సత్యశ్రీరావు, ఐ. జోగారావు గార్లు మంత్రిని సమ్మానిస్తూ వారి సేవలను కొనియాడారు.

[illegible] పట్టణ [illegible]

అనంతరం [illegible] అధికారి, [illegible] శ్రీ వాకేశ్వరరావుగారు సంప్రతింపారు. శ్రీ పాలుబాడి సత్యనారాయణ, మరో 12 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, కలసి ఒక విజ్ఞప్తిని మంత్రికి సమర్పించారు. అందులో మున్సిపల్ కౌన్సిల్ వ్యవహారాలు సంతృప్తికరంగా లేవని, ప్రభుత్వం జోక్యం కల్పించుకోవాలనీ కోరారు.

కల్లుగీత నేరానికి జరిమానా

బాపట్ల, ఏప్రిల్ 8: కర్లపాలెం వాసవ్యుడగు బాలకోటిరెడ్డి, ఈపూరి నాగయ్య అను వారలు కల్లుగీసిన నేరానికి మొదటి వానికి 75 రూ.లు, రెండవ వానికి 25 రూ.లు సబ్ మేజిస్ట్రేటు జరిమానా విధించారు.

బాపట్ల సర్కిల్ వి. యూనాదిగాయుడుగారి అధ్యక్షతన సబ్ ఇన్‌స్పెక్టరు పి. హెచ్. ఎల్. కాంతారావుగారు సాగిరాల తాడితో పునుతనికీ లేక, పై యిరువురిపైన కేసు పెట్టారు.

కావుసారా తెస్తున్న 8 మంది అరెస్టు

విజయవాడ, ఏప్రిలు 10: గతివారం గుంటూరుజిల్లా నుండి కావుసారా తెస్తున్న 8 మందిని విజయవాడ ప్రొహిబిషను సబ్ఇన్‌స్పెక్టరు శ్రీ భర్మరాజుగారు అరెస్టు చేశారు. (స్వ. వి.)

తెనాలి రేటుపేయర్ల సంఘం

తెనాలి, ఏప్రిల్ 11: పట్టణ రేటుపేయర్ల సంఘం ఏర్పరచే నిమిత్తం నిన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సత్రంలో ఒక సమావేశం జరిగింది. శ్రీ కోటంరాజు కృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు. మున్సిపాలిటీ అరకపట్టి, పన్నుల హెచ్చింపు మున్నగు అంశాలు చర్చించారు. శ్రీ ఎల్. వి. పి. జార్. వి. కె. శేషాచార్య, ఎల్. హిమాచంద్రరావు, అదంకి సుబ్బారావు, అబ్దుల్ అజీం ఖాన్ గార్లు వచ్చారు. వాళ్లు మాట్లాడారు.

రేటుపేయర్ల సంఘ కీలక నియమావళిని రూపొందించి ఈ నెల 17 వ జరిగే సమావేశంలో సమర్పించవలసినదిగా కోరుతూ ఒక కమిటీని ఏర్పరచారు.

కోత్వాల్ ఒజార్లో హారికథ

ముదివేడు, ఏప్రిల్ 12 శ్రీ నాగనాంబ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణ 14 వ తేదీ నుండి 7 రోజులు ఒజార్లలో (ప్రదేశ అడిలక్ష్మీనారాయణ భాగవతులు "బ్రహ్మ కుంభ విధి" హరికథా కాలక్షేపం జరుపుతారు.

అలయ్యామినియం పరిశ్రమకు రక్షణ

పరిశ్రమల మంత్రి సలహా

రాజమండ్రి, ఏప్రిల్ 11: అలయ్యామినియం పరిశ్రమకు సంబంధించిన విషయాలు తెలుసుకుందామని పరిశ్రమల మంత్రి శ్రీ కె. వి. రావుగారు నిన్న రాత్రి వారి గౌరవార్థం అలయ్యామినియం పారిశ్రామికుల విన్నపాలు చేసిన పిదప సంస్థలో తమ పరిశ్రమలకు రక్షణ కలిగించవలసినదిగా కోరారు. పరిశ్రమ పురోగతికి ఆటంకాలు కలిగించకుండా చేయాలని అభ్యర్థించారు. పలువురు పోతిరాజుగారు వందనాలు సమర్పించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు మేడిపల్లి తిగుల రావుగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం శ్రీ సుబ్రహ్మణ్య మైదానంలో జరిగిన సభలో వంకట్రావుగారు పేదలకోత్సవాలలో పాల్గొనే పరదాతో, అయా అభ్యుదయ కార్యక్రమాలు పాలలో ప్రజలు పాల్గొని, ప్రణాళికను విజయవంతం చేయాలని కోరారు. యువకులు ముందంజ వేయాలని, ఆంధ్రా గితిమిల్లులో తియ్యగైన కాగితాన్ని తయారిగా ప్రజలు వాడాలని సలహా యిచ్చారు.

మద్యనిషేధ మంత్రి వి. వి. నాగేశ్వర రావుగారు మద్యనిషేధ చట్టాన్ని అమలు జరుపడంలో ప్రజలు ప్రభుత్వోద్యోగులకు తోడ్పడాలన్నారు.

శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంలో (పదార్థపు ఏర్పాటు చేసి, పరిశ్రమలకు ప్రోత్సహమిచ్చిన జిల్లా పారిశ్రామిక వాణిజ్య ప్రదర్శనాధికారులను ప్రస్తుతించారు. పట్టణ కాంగ్రెసు వారు ఈ సభను ఏర్పాటు చేశారు. బి. లు సూరి పోతిరాజుగారి సమ్మాన వాదాలతో సభ ముగిసింది.

నిన్నరాత్రి తిమ్మకొండలో రామచంద్రపురం తాలూకా కోరుమిల్లి రైతులు చౌరువు మరమ్మతులను గురించి చెప్పుకున్న విషయాన్ని, కమ్యూనిటి ప్రాజెక్టు శాఖ వారితో యోచించి చేయుదామన్నారు. కాసవ సభ్యులు బత్తిన సుబ్బారావుగారు జాతీయ వికాస కార్యక్రమాలలో బాల్యవివాహ నిరోధంతో పే హరిజనుల పనులు జరిపించాలని విజ్ఞప్తిని సమర్పించారు. మంత్రి ఈ విషయంలో ప్రయత్నిస్తామన్నారు. (స్వ. వి.)

సంగం-జాగర్లమూడి మహిళా సంఘం

తెనాలి, ఏప్రిల్ 9: భారత సేవా సమాజం వారి మహిళాశాఖ ఆధ్వర్యాన ఇక్కడికి అయిదు మైళ్ళ దూరంలో వున్న సంగం జాగర్లమూడి గ్రామంలో నిన్న జరిగిన సభలో గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ పి. భగవాన్ దాసుగారి పతి, పేదవారికి వస్త్రాలు పంచిపెట్టారు. సభకు కాసవ సభ్యురాలు జి. సరంధామయ్యగారు అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టరు భగవాన్ దాసుగారు భారత సేవా సమాజం పతాకను ఎగురవేశారు.

గుంటూరుజిల్లా భారత సేవా సమాజం అధ్యక్షుడు డాక్టరు పి. వీరయ్య చౌదరిగారు సభికులకు స్వాగతం చెప్పారు.

మహిళా సంఘంవారు ఆ గ్రామంలో జిల్లాబోర్డు బాలికల ప్రాథమిక పాఠశాలా భవనానికి స్థలం యిప్పించినందుకు ప్రభుత్వానికీ, గ్రామ పంచాయతీ బోర్డు వారికీ కృతజ్ఞత ప్రకటించారు. ఆ పాఠశాలా భవన నిర్మాణానికి పదివేల రూపాయల విరాళి మిచ్చినందుకుగాను శ్రీ మతి కొత్తి లక్ష్మీదేవమ్మగారికి కూడా కృతజ్ఞత తెల్పారు.

జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఉత్తరాంధ్రవారలనూ, ఆయా పనులను పూర్తి చెయ్యడానికి ఆయా గ్రామాలలో ఉత్సాహంగల విరాళాలూ మొదలయిన వాటిని దృష్టిలో పెటుకొని గ్రామస్థులే ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు.

ఆ తరువాత ఆ గ్రామ బాలికోపాధ్యాయులకు పనిచేసే వేర్పు విభాగానికి జిల్లా కలెక్టరు ప్రారంభోత్సవం జరిపారు. పుట్ట యంత్రాన్ని కె. వి. ప్రసాదరావుగారు పాఠశాలకు బహూకరించారు.

గుంటూరు అమ్మకం పన్ను ప్రజ్ఞులు అధ్యక్షుడు శేషాంకశేష అయ్యంగార్. కె. భాస్కయ్యచౌదరిగారలు కూడా ప్రసంగించిన తరువాత డాక్టరు వీరయ్యచౌదరిగారి కృతజ్ఞతా భివందనలతో సభ ముగిసింది.

మండపేట విజ్ఞాన సమితి ఉత్సవాలు

మండపేట, ఏప్రిల్ 8 మండపేట విజ్ఞాన సమితి వారి జోత్సవాలు మండపేట మున్సిపల్ హైస్కూలు ప్రాంగణంలో నిన్న ఇవ్వబడినవి. ప్రధానోపాధ్యాయులు శ్రీ మల్లాప్రగడ వంకటప్పయ్యగారు. వ్యాసమితి అధ్యక్షులు వంకిపాటి అధ్యక్షతన జరిగిన సభలో విద్యార్థులు చిత్రకళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవము గావించారు.

పోర్చుగీసు నిరంకుశత్వం

లిస్బన్‌కు ఢిల్లీ అక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: గోవాలో జాతీయోద్యమానికి తెలతెలిపోతున్న పోర్చుగీసుల నిరంకుశ ధోరణిపట్ల భారతప్రభుత్వం పోర్చుగల్‌కు అభిక్షేపణ తెలియచేసింది.

దీనిని బాంబుపరచిన ఒక లేఖను నిన్నటి న్యూఢిల్లీ రాయబారాల కార్యదర్శి ఆగ్. కె. మేనన్ ఇండియాలో పోర్చుగల్ మంత్రిగా వున్న 'గారిక్'కు ఇవ్వాళ అందచేసినట్లు అధికారిత్వ ప్రకటించబడింది.

గోవాలో అధికారుల దారుణమైన దోరణికి ఢిల్లీ అధికార వర్గాలవారంతా తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. అక్కడ పోర్చుగీసులు జవాన్లని ఉన్నుడిగా అరెస్టు చేస్తున్నారు. ఏదారిన జరుపకుండా కేదేలలో పడవేస్తున్నారు. అహింసాయుత సత్యాగ్రహం లందరినీ చిత్తం వచ్చినట్లు హింసిస్తున్నారు.

పోర్చుగీసులు ప్రదర్శించే ఈ వైఖరి అటు గోవాలోనూ ఇటు ఇండియాలోనూ కూడా ఆందోళనకలిగిస్తున్నది. ఈ ధోరణిదుష్ప్రభావం ఇండియాపై చాలా తీవ్రంగా పని చేయగలదని అధికార వర్గాలవారు భయపడుతున్నారు.

సుధా జోషి ప్రభృతుల నిరశన వ్రతం

మొన్న ఏప్రిల్ 6 న అరెస్టయిన తప్పక మండి శ్రీమతి సుధాభాయ్ జోషి మొదలైన సత్యాగ్రహులంతా గోవా జైలులో ఉపవాస దీక్ష పూనారని వెల్లంకుం చేరిన వార్తలు తెలియచేస్తున్నవి.

పోర్చుగీసు పోలీసులు తమపై సాగించిన దారుణ హింసాకాండ పట్ల నిరసనగా వారు నిరశన దీక్ష వహించారట.

ఆ పోలీసు వారు సత్యాగ్రహులను అరెస్టుచేసి, జైలుకు తీసుకు పోతున్న సమయం దారిలో నే కొట్టి హింసించారట. అభిరికి 65 సం॥ వృద్ధురాలు శ్రీమతి అంబికాబాయ్ దండేకర్ పై కూడా ఈ పోలీసులు తమకు ఉన్న పశుబలం ప్రదర్శించి, అమానుషంగా ప్రవర్తించి ఆమెను హింసకు గురిచేశారట. గోవా కాంగ్రెసు సమన్వయ సభ్యత్వానికి ఆమె అధ్యక్షురాలు.

కైదులో వేసి పోలీసులు మరింత గా దారుణంగా కొట్టడం హింసించడమను శ్రీమతి సుధాజోషి అక్కడి పోలీసు దళాధిపతికి ఈవని సబబు కాదని చెప్పారట. కానీ రాంబా పోలీసులను వారించడానికి బదులు మరింత హింసించమని పురికొల్పాడని ఇక్కడికి వచ్చిన వార్తలు తెలిపాయి.

గోదుమల క్రయానికై రాష్ట్రాలకు మందు

న్యూఢిల్లీ, ఏప్రిలు 11: గోధుమలను పండించే రాష్ట్రాలలో బాటి ధరమరీ గిట బాటు కాని స్థాయికి పడిపోకుండా నిరోధించే నిమిత్తం ఆ రాష్ట్రప్రభుత్వాలే పరుకొనటానికి కేంద్రం వాటికి 12 కోటి రూపాయల మందు పెట్టటానికి సమ్మతించిందని తెలిసింది.

ఈ తీర ప్రదేశ్, పంజాబు, పెప్సూ రాజస్థాన్, మధ్యభారత్, మధ్య ప్రదేశ్, భోపాల్, బొంబాయి, బీహారు రాష్ట్రాల ఆహార కార్యదర్శులు కిందటివారం ఇక్కడ సమావేశమైన దరిమిలాను ఈ నిర్ణయం జరిగింది.

అసియా యువజన నాయకుల సభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: అఖిలభారత యువజన కాంగ్రెసు ప్రతినిధులూ జపాన్ యువజనమండలి ప్రతినిధులూ నే డిక్కడ సమావేశమై 1956 లో ఢిల్లీలో జరుపనలచిన ఆసియాయువజన మహాసభకు ఉపక్రమణికగా బచ్చే స్థితిలంపరులో ఆసియా యువజన నాయకుల సమావేశం జరుపాలని నిశ్చయించారు.

చిత్తూరు పురపాలక సంఘం

సారవాక్ విమాన ప్రమాదంలో 6 గురు సజీవులని వార్త

ఇది విచిత్ర సంఘటన అని శ్రీ నెహ్రూ: అమెరికాపై చైనా ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: మొన్న జరిగిన విమాన ప్రమాదంపట్ల విచారాన్ని వ్యక్తంచేస్తూ చైనాప్రభుత్వానికి విన్నపంపిన ఒక సందేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ ఈ ప్రమాదం జరిగడం చిత్రంగా కన్పిస్తున్నదన్నారు.

చైనా విదేశాంగశాఖవారు ఒక ప్రకటనలో ఈ ప్రమాదం అమెరికావారు హాంగ్కాంగ్ కలిసి పన్నిన కుట్రవల్ల జరిగిందని ఆరోపిస్తున్నారు. హాంకాంగ్ ప్రభుత్వం ఉద్యోగులు అటువంటి విధ్వంసకార్యం తమ సమాచారాధీనంలో జరిగే అవకాశం ఏమీ లేదంటూ ఒక ప్రకటన చేశారు. ముత్తంమీద యీ ప్రమాదానికి కలిగిన కారణం ఇంతవరకు తెలియరావడం లేదు. ప్రభుత్వం ఈవిషయమై విచారణ చేసేనిమిత్తం పెద్ద ఉద్యోగులను యిద్దరిని సింగపూరుకు పంపించారు. భారత ప్రభుత్వంవారు ఒకప్రకటనలో యీ విషయమై సంపూర్ణమైన విచారణను, పరిశీలనను జరిపించగలమని విశదం చేస్తున్నారు.

పోతే ఇప్పుడు యీ ప్రమాదానికి గురైన విమానంలోవున్న వైమానికులు ఎవరెవరైనదీ తెలియవలసివుంది. ఆరుగురు వ్యక్తులు, ఆరుమంది సిబ్బందిలోను ముగ్గురు వ్యక్తులు, ముగ్గురు వ్యక్తులుగూడ కన్పించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈముగ్గురూ వైమానికులో లేక ప్రయాణీకులో అన్నది తెలియరాలేదు. వీరిని దక్షిణ చైనా సముద్రంలో ఒకనౌక రక్షించింది. వీరికి బలమైనగాయాలు తగిలినట్లు తెలుస్తున్నది. విన్నకన్పించిన వైమానికులను ముగ్గురిని రాయల్ విమానాల వారు సింగపూరు చేర్చారు. వేరు మళ్ళీ తక్కినవారికోసం గాలింపు ప్రారంభమైంది. సముద్రంలో ఇంకా ఎవరన్నా వున్నారేమోనన్న భయంతో వారిని పైకితీసేందుకు మునిగే తమ నౌకాశ్రయను నియమించారు. సింగపూరు నుంచి కెప్టన్ విశ్వనాథ్ తాను ప్రమాదంజరిగినప్రదేశానికిపోతున్నట్లు వి. వి. వి. వారికి తంతి ఇచ్చారు. అక్కడ ఆ వ్యవస్థ ఇంతో ఉద్యోగి శ్రీ గజార్, భారత విమానశాఖ ఉద్యోగులు శ్రీ టి. ఎం. రావు, శ్రీ మాథ్ మోత్రాలు సింగపూరుకు బయలుదేరి పోతున్నారు.

ఈ ప్రమాదం జరిగినందుకు విచారిస్తూ భారత ప్రభుత్వం [illegible] మంత్రి [illegible] సంతాపపత్రం [illegible], కార్యదర్శి [illegible]

[illegible] ప్రమాదం జరిగి [illegible] అమెరికా సభకు వస్తున్న [illegible] ప్రతినిధులను తీసుకు వస్తున్న [illegible] విమానం కూలి, ప్రమాదం సంభవించినప్పుడు మహాబాధగా వుంటుంది. ఇక నిన్న రోజంతా రాత్రి అల్లా నిద్ర పట్టలేదు. ఈ ప్రమాదం ఉదంతం అంతా విచిత్రంగా వుంది. దీన్ని గూర్చి సమగ్రమైన విచారణ జరిపించి, కారణం ఏమిటో తేల్చడానికి గట్టిగా ప్రయత్నం చేస్తాను అన్నారు.

భారత రవాణాశాఖవారు ఒక ప్రకటన చేస్తూ ఈ ప్రమాదంలో చిక్కుకొన్న అందరి కుటుంబాలకు తమ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదం సంగతి తెలిసి, రక్షణ కలాపాన్ని నడిపించడానికి వచ్చిన అన్నిశాఖల వారికి కృతజ్ఞతను తెలియజేశారు.

చైనావారుమాత్రం ఈ ప్రమాదం అమెరికా గూఢచారుల యొక్కయు, హాంగ్కాంగ్ బంటుల యొక్కయు కుట్రలవల్ల, విధ్వంసక చర్యలవల్ల జరిగిందని ఖండిస్తున్నారు. వారి సమాచార సంస్థ, చైనాప్రభుత్వం విదేశాంగశాఖ నేడు ఈ విషయమై ప్రకటనలు చేశాయి. అందులో ఈ ఆరోపణలు ఉన్నాయి. అదీ కాక చైనాలో మొన్న ఆదివారంనాడే షాంగులోని బ్రిటిష్ రాయబారితనకు ఇట్టి అనుమానం ఉన్నదని, కొబట్టి హాంకాంగ్ అధికారులను హెచ్చరించవలసిందని కోరారు. ఆ రాయబారి తమ్ము అట్లు హెచ్చరించినట్లు హాంకాంగ్ అధికారులుఅంగీకరిస్తున్నారు. ఈ ప్రమాదం పోయినవారంనాడు జరిగింది. చైనావారు ఈ ప్రమాదాన్ని మామూలు విమాన ప్రమాదంగా భావించడంలేదు. ఈ విషయమై బ్రిటిష్ ప్రభుత్వం హాంగ్ కాంగ్ పరిశోధనలు జరిపి, నేరస్థులను పట్టుకొని తగిన విధంగా వారిని శిక్షించవలసి ఉన్నదని కూడా హెచ్చరిస్తున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం కాలూకుఉద్యోగులు నేడు లండనులో ఈ ఆరోపణలను గురించి కూటలాడుతూ హాంకాంగునుంచి పూర్తి వివరాలు వచ్చేదాకా ప్రభుత్వం ఈ విషయమై ఎట్టి వ్యాఖ్యానమూ చేయదని చెబుతున్నారు. లండన్ రాజకీయవర్గాలవారు ఈ ఆరోపణలను ఆక్షేపిస్తున్నారు. అమెరికావారు వాషింగ్టనులో మాటలాడుతూ ఇవి అభూతమైన ఆరోపణలంటూ వ్యాఖ్యానాలు చేశారు.

చైనావారు ఈ [illegible] ఈ విమానాన్ని యిట్లు అమెరికన్ గూఢచారులు, హాంగ్ బంటులు ప్రమాదానికి గురిఅయ్యేట్లు చెయ్యడంలోవున్న ఈ వేళాన్ని గూడా వివరించారు. అమెరికావారికిగాని, వారి బంటుహాంగ్కు గాని ఆసియా ఆఫ్రికా సమావేశం జరగడం ఇష్టంలేదు. దీనికి వచ్చేవున్న చైనా ప్రతినిధులను అందువల్ల వీరు దంపులమధ్యని చంపివెయ్యడానికి ఈ విధ్వంసక చర్యకు పన్నారు. అయితే ఆసియా ఆఫ్రికా మహాసభ ఈ విజయంగా ఇట్టి పనులవల్ల ఆగిపోదు. చైనా ఆసియా ఆఫ్రికా ప్రజలను ఏకం చేస్తుంది అని విశదం చేశారు.

ఈ ప్రమాదానికి గురియైన విమానంలో ప్రయాణం చేస్తున్న చైనా ప్రతినిధుల పేర్లనుగూడా నవచైనా వారా సంస్థ నేడు ప్రకటించింది. వారు (1) షిచి అంగ్; (2) ఛుంగ్ పుయాన్ (3) షెన్ బీన్‌షు (4) వాంగ్ సాయ్యి (5) తుహాంగ్ (6) ఉపింగ్ (7) హాంగ్ ఫెంగ్ కె. ఇందులో మొదటి ఇద్దరు ఆసియా ఆఫ్రికా మహాసభకు చైనా ప్రతినిధివర్గం సభ్యులు. తక్కినవారంతా విలేఖరులు. ఈ విమానంలో నే ప్రయాణం చేస్తున్న వియత్‌మిన్ దేశీయుడైన పుఆంగ్ మిన్ పుఆంగ్ ఆ దేశం ప్రతినిధివర్గం సభ్యుడు.

ఇంతవరకు రక్షింపబడిన అర్గురిలోను మరి వైమానికులు ముగ్గురు గట్టిగా క్షతగాత్రులయినట్లు కెప్టన్ విశ్వనాథ్ సింగపూర్ నుంచి ఎఐఐ కేబుల్ పంపించారు. వీరు సింగపూర్ చేరినట్లు ముందు వార్తలో వుంది. అది నిజం కాదని, వీరు ఇంకా డాంపియర్ నౌకలోనే వున్నారని, అగాన్ నౌక ఇంకా సింగపూరు చేరలేదనిగూడా ఈ కేబుల్ వల్లనే తెలుస్తున్నది. యీ ముగ్గురు వైమానికులలో కెప్టన్ దీక్షిత్‌కు మెడబొమికి విరిగింది. శ్రీ ఫార్‌కు ఎడంచెవి బొమికలు విరిగాయి. శ్రీ కార్నిక్‌కు తల అక్కడ అక్కడ చితికింది.

ఆంధ్ర వాణిజ్యమండలి తరపున ప్రాచ్యదేశాలకు రాయబారం వెళుతున్న శ్రీ మద్దిసుందర్రావు, జస్టిస్ భోజ్కా గారల గౌరవార్థం ఈనెల 7 వ తేదీన విజయవాడ వర్తక ప్రముఖులు విందు చేశారు.



పూరీ జగన్నాథంలో ఇటీవల జరిగిన పరోపకారి సమ్మేళనానికి ఆంధ్ర ప్రతినిధులుగా శ్రీ ప్రభాకర్ జీ, ఎర్నేని సుబ్రహ్మణ్యం, సుందరగారలు వెళ్ళారు. వారందరికీ ప్రత్యేకంగా ఒక బస ఏర్పాటు చేయబడింది.

నూజివీడు మేలా ఉత్సవాల సందర్భంలో జరిగిన పశు ప్రదర్శనానికి జిల్లా పశు చికిత్సాశాఖ అధికారి మహమ్మద్ యూసఫ్ గారు ప్రారంభోత్సవం జరిపారు.

నూజివీడు ఉన్నతి పాఠశాల విద్యార్థులు గతినెల 29 వ తేదీనుంచి 31 వ తేదీవరకూ ముసునూరుగ్రామంలో జాతీయవికాస కార్యక్రమాలు అమలు జరిపారు. ఆ గ్రామంలో వీధులను విద్యార్థులు ఊడ్చి శుభ్రంచేశారు.

నూజివీడు బ్లాకు జాతీయ వికాస కార్యక్రమాల ఉద్యోగుల ఆధ్వర్యాన మూర్తిసెల ఆఖరువారంలో మేలా ఉత్సవాలు జరిగినవి. ఆ సందర్భంలో మానం వెంకట్రామయ్యగారు జాతీయ పతాకను ఎగురవేశారు.

పూరీలో జరిగిన పరోపకారి సమ్మేళనానికి వినోబాజీ అభిమాన మనుమడియిన ఒక పాఠకుడు రోజరయినాడు. దీక్షావిరమణకు ఈపాప ప్రభాకర్ జీ విడ్డ నుంచి తిప్పించుకొని వినోబాజీపై దాడి చేస్తున్నాడు!

అభివృద్ధిశాఖ కార్యదర్శి

కర్నూలు, ఏప్రిల్ 13: ఢిల్లీలో ఈనెల 14, 15 తేదీలలో జరుగనున్న కార్యదర్శుల, రిజిస్ట్రార్ సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఆంధ్రప్రభుత్వ అభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ప్రస్వామిన్ ఇక్కడినుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఆంధ్ర సహకార పరీక్షా ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 18: గత డిసెంబరులో జరిగిన ఆంధ్ర కేంద్ర సహకార విద్యాసంస్థ పరీక్షలలో యీ దిగువ అభ్యర్థులు కృతార్థులైనారు.

సహకారము

1 వ తరగతి

4, 62 మరియు 161.

2 వ తరగతి

5 18 22 38 43 46 49 61 67 71 78 80 85 92 94 95 105 106 108 111 115 124 125 130 187 140 152 153 169 173 174 175 176 181 మరియు 209.

ఆడిటింగ్

1 వ తరగతి

12 161.

2 వ తరగతి

1 2 3 4 6 10 11 14 15 19 20 22 23 25 28 36 42 43 45 50 57 58 60 62 63 64 65 67 68 70 71 72 73 77 79 111 124 130 151 152 153 164 169 172 173 174 175 176 179 182 192 195 200 202 203 219 224 227.

బ్యాంకింగ్

1 వ తరగతి

161.

2 వ తరగతి

22 32 57 59 61 65 66 69 70 71 75 80 81 82 108 113 153 158 160 167 168 191 203 216 217.

బుక్ కీపింగ్

1 వ తరగతి

62 152 183 మరియు 195.

2 వ తరగతి

2 3 4 11 12 14 15 16 17 18 20 25 27 28 36 42 48 57 66 68 72 73 77 79 95 96 150 151 156 157 168 171 221 225.

పెరంబూరు ఆంధ్రసంఘం

మద్రాసు, ఏప్రిల్ 13: పైసంఘపు యా జమా వ్యయము వ 43 హెచ్. పెరంబూరు హైరోడ్డులందలి పరప్పతి విద్యాలయమందు, రేపు గురువారము 14 వ తేదీ అరవ సంవత్సరాది పండుగవాడు సా. 5 గంటలకు శ్రీ పి. విశ్వనాథరావుగారు వేణుగానము, శ్రీ టి. ఎస్. జాయుడుగారు ఫిడేలు వాయిస్తారు.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St. Madras.